సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఆదివారం | 16 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్
సంపుటి 18 | సంచిక 116
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.చవితి రా.12.27, హస్త రా.2.59, వర్జ్యం ఉ.9.49 నుంచి 11.35 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.25 నుంచి 5.13 వరకు

# బీసీలు అంటే ప్రేమ ఎవరికీ?

## అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్నా చిత్తశుద్ధి మాత్రం కరువు



● కాంగ్రెస్ బీసీలను ఉద్ధరిస్తుందా? ● ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటే జిల్లాకో అధునాతన రెసిడెన్షియల్ స్కూల్ ఎందుకు ఏర్పాటు చేయరు? ● కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తే తప్పేమిటి? ● విద్యతోనే రాజకీయాలకు వస్తే సామాజిక న్యాయం సాధ్యం ● మంత్రి పదవుల్లో మాత్రం ప్రాధాన్యత అంతంతే! ● కాంగ్రెస్ పార్టీ పదవులైనా ఇస్తుందా? ● బిఆర్ఎస్ బీసీలకు చేసిందేమిటి? ● గత ప్రభుత్వం బీసీలను అసలు గుర్తించిందా? ● బీసీ వాదం తెరపైకి తెచ్చిన బిజెపి ● ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించింది ● అధ్యక్ష పదవి బీసీ నేతకు ఇస్తుందా? ● బీసీలపై రాజకీయ పక్షాల ప్రేమపై

సూర్య ప్రత్యేక కథనం

*తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ ప్రస్థానం ప్రారంభమైంది. అధికార ప్రతిపక్ష పార్టీలు బీసీల అభివృద్ధికి కృషిచేస్తామని చెబుతూనే ఆచరణలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీ జన గణన జరిపి ఏం చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాటకు కట్టుబడి జన గణనలో భాగంగా బీసీ గణన చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేశారు.*

3లో

## సీఎం రేవంత్ రెడ్డిని చూసి సమాజం తలదించుకుంటోంది
7లో

## పేరుకే ముగ్గురు మంత్రులు
7లో

## మంత్రి లోకేష్‌ను కలిసిన పశు వైద్య విద్యార్థులు
వివరాలు-7లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నేడు ఢిల్లీకి మంత్రి సవిత



2లో

● భారత్ టెక్స్-2025లో పాల్గొననున్న మంత్రి ● రాష్ట్రంలో పెట్టుబడులకు పలు పారిశ్రామికవేత్తలతో భేటీ ● చేనేత వస్త్రాల మార్కెటింగ్ విస్తరణకు చర్చలు

## ప్రధానిని కించపర్చలేదు

● కులగణనలో తప్పుల్లేవు ● ఒక్క తప్పు ఉన్నా చూపించాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్

*కులగణనలో ఒక్క తప్పు ఉన్నా చూపించాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. జనం స్వయంగా చెప్పిన వివరాలే రికార్డుల్లో నమోదయ్యాయని స్పష్టం చేశారు. కులగణనలో ఒక్క తప్పు ఉన్నా చూపించాలన్నారు. ఒక్కొక్క ఎన్యుమరేటర్ కి 150 ఇళ్లు కేటాయించామని తప్పులు లేకుండా సర్వే జరిగిందన్నారు.*



3లో

## సేవాలాల్ సేవలు భావితరాలకు అందించాలి

● ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు ● ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి ● మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్‌లు హాజరు



3లో

## రాష్ట్రంలో బిల్డర్స్‌కు సంపూర్ణ సహకారం

● హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకున్నాం ● ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం ● ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ ● మూసీ పునర్జీవనానికి ముందుకు పోతాం ● హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్లు ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

*బిల్డర్స్, డెవలపర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన పౌరులుగా చూస్తుంది, వారు సంపద సృష్టికర్తలు, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు వారికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.*



3లో

## అంతా ఇంతే!



ఈసారి మిమ్మల్ని ట్రంప్‌కు పోటీగా నిలబడమంటారేమో సార్

## ముగింపు దశకు కుంభమేళా



● ఏమాత్రం తగ్గని భక్తులు తాకిడి ● కిక్కిరిసిపోతున్న రోడ్లు, కిటకిటలాడుతున్న రైళ్లు ● ఇప్పటికే ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేత ● ఇప్పటివరకు కుంభమేళాకు, 50 కోట్ల మంది భక్తులు వచ్చినట్టు అంచనా

## ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలన్నది మా సంకల్పం

● కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం ● పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది ● చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం ● ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం ● స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి

*నెల్లూరు జిల్లా కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది.*



నీటిపారుదల రంగం
## పారదర్శకంగా ఉండాలి

● ప్రాజెక్ట్‌ల పురోగతిపై పర్యవేక్షణ పెంచాలి ● ప్రాజెక్ట్‌ల పూడిక తీతపై ఇతర రాష్ట్రాలకు దిశా-నిర్దేశం ● ఎస్.ఎల్.బి.సి,డిండి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌ల పురోగతిపై సమీక్ష ● పనులను ఆలస్యం చేస్తే సహించేది లేదు ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



3లో

*తెలంగాణ నీటిపారుదల శాఖ పారదర్శకంగా పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌ల పురోగతిపై పర్యవేక్షణ పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.*

## వైసీపీకి ఓటు అడిగే హక్కు లేదు



2లో

● ఐదేళ్లలో జగన్‌మోహన్ రెడ్డి ఒక్క మంచి పనీ చేయలేదు ● ఉపాధ్యాయులకు బార్‌లు, బాత్రూముల దగ్గర విధులు సిగ్గు చేటు ● 64 లక్షల మందికి, రూ.33 వేల కోట్లు పెన్షన్ పంపిణీ ● ఏడు నెలల్లో జరిగిన అభివృద్ధి చెప్పండి : మంత్రి గొట్టిపాటి



# కూటమి నేతల మధ్య దూరం అనేది దుష్ప్రచారం మాత్రమే

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమిలో విబేధాల ప్రచారంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి నేతల మధ్య దూరం అనేది దుష్ప్రచారం మాత్రమే అని స్పష్టం చేశారు. ధర్మవరంలో కూటమి మధ్య విబేధాలు అసలే లేవని తామంతా కలిసే పని చేస్తున్నామని వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వం లోనే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. పవన్ కళ్యాణ్ కోసం సీఎం చంద్రబాబు ఫోన్‌లో సంప్రదించాలని చూశారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ముందస్తు ప్రణాళిక ప్రకారం యాత్రకు వెళ్లారన్నారు. ఒక్కోసారి కేబినెట్ మీటింగ్‌లకు తాము కూడా వెళ్లలేకపోవచ్చని.. అంత మాత్రన విబేధాలు ఉన్నాయనడం సరికాదన్నారు.

**ఆందోళన వద్దు :** జీబీఎస్ వైరస్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెల్లడించారు. కేవలం 17 కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. మరణాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉన్నామని.. వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. బర్డ్ ఫ్లూ ఎక్కడా మనుషులకు సంక్రమించలేదని.. చికెన్ విషయంలో ఇప్పటికే మంత్రి అచ్చెన్నాయుడు క్లారిటీ ఇచ్చారని తెలిపారు.

**వైద్యం కోసం లక్ష కోట్లు :** కేంద్ర బడ్జెట్ వికసిత్ భారత్ సాధన దిశగా ఉందన్నారు. వైద్య, ఆయుష్ మీద 12 శాతం నిధులు పెంచామన్నారు. వైద్యం కోసమే లక్ష కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని అన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన 30 రకాల మందులపై జీఎస్టీ, ఇతర ట్యాక్సులు తగ్గించామన్నారు. 75 వేల మెడికల్ సీట్లు పెంచే దిశగా వెళ్తున్నామన్నారు. ఏపీకి పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతోందని.. అన్ని వర్గాల అభ్యున్నతి కోసం బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.

## ముగింపు దశకు
# కుంభమేళా



ప్రయాగ్ రాజ్: ప్రయాగ్రాజ్లో జరుగుతోన్న మహాకుంభమేళా ( కు భక్తులు పోటెత్తుతున్నారు. ఇప్పటికే 50 కోట్లమందికి పైగా గంగానదిలో పుణ్య స్నానమాచరించినట్లు ఉత్తర్ప దేశ్ ప్రభుత్వం వెల్లడించింది. ఇంకో పదకొండు రోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడిలో మాత్రం ఏ మార్పూ లేదు. ఇందులో పాల్గొనేందుకు వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసిపోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలి అని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్రాజ్కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్రాజ్కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

**జనాభాపరంగా టాప్-10 దేశాల కంటే!**

జనాభాపరంగా ప్రపంచంలోని టాప్-10 దేశాల్లో భారత్ (141 కోట్లు), చైనా(140 కోట్లు), అమెరికా (34 కోట్లు), ఇండోనేషియా (28 కోట్లు), పాకిస్థాన్ (25 కోట్లు), నైజీరియా (24 కోట్లు), బ్రెజిల్ (22 కోట్లు), బంగ్లాదేశ్ (17 కోట్లు), రష్యా (14 కోట్లు), మెక్సికో (13 కోట్లు) ఉన్నాయి అని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గుర్తుచేసింది. ఫిబ్రవరి 26 వరకు మహాకుంభ మేళా కొనసాగనుంది. అప్పటివరకు మరిన్ని కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. ఇందుకోసం యూపీ సర్కారు అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. జనవరి 29న త్రివేణీ సంగమంలో తొక్కిసలాట ఘటన జరగగా, పలువురు భక్తులు చనిపోయారు. అయినా పుణ్యస్నానాల కోసం తరలివచ్చే భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు.

**సతీసమేతంగా సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ పుణ్యస్నానాలు**

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, తన సతీమణి అమృతా ఫడణవీస్, కుమార్తె దివిజలతో కలిసి శుక్రవారం రోజు ప్రయాగ్రాజ్లోని త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేశారు.

## ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలన్నది
# మా సంకల్పం

- కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం
- పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది
- చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి

కందుకూరు: ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నెల్లూరు జిల్లా కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం అని చంద్రబాబు హెచ్చరించారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు పర్యటించారు. కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ను ప్రారంభించిన సీఎం, దూబగుంటలో గ్రామస్థులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.

**మన ఆరోగ్యం మన చేతుల్లోనే:** కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని ముఖ్యమంత్రి అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్రిమిసంహారక మందులు వాడిన ఆహారం తినాల్సి వస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు.

**నెలలో ఒక్కరోజు కేటాయించండి:** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ



అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదని స్పష్టం చేశారు.

**చెత్తను పునర్వినియోగం చేసేందుకు:** నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టమని హెచ్చరించారు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్శాఖకు అప్పగించామని పేర్కొన్నారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు.

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్:** ప్రతినెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

# వైసీపీకి ఓటు అడిగే హక్కు లేదు

- ఐదేళ్లలో జగన్‌మోహన్ రెడ్డి ఒక్క మంచి పనీ చేయలేదు
- ఉపాధ్యాయులకు బార్‌లు, బాత్రూముల దగ్గర విధులు సిగ్గు చేటు
- 64 లక్షల మందికి, రూ.33 వేల కోట్లు పెన్షన్ పంపిణీ
- ఏడు నెలల్లో జరిగిన అభివృద్ధి చెప్పండి
- కూటమి అభ్యర్థికి ఓటేయమని ధైర్యంగా అడగండి
- ఐదేళ్లుగా పట్టభద్రులకు ఉద్యోగాలు లేవు
- జగన్ ట్రాప్‌లో ఎవరూ పడొద్దు
- ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి

అమరావతి : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయమని పట్టభద్రులను, ఉపాధ్యాయులను అడిగే హక్కు వైఎస్సార్ సీపీకి లేదని పశ్చిమ గోదావరి జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తాడేపల్లిగూడెం, తణుకుల్లో పశ్చిమ గోదావరి జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు పలు అంశాలపై కూటమి నేతలకు మంత్రి అవగాహన కల్పించారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పని ఒక్కటి కూడా లేదన్నారు. అన్ని వ్యవస్థల్ని సర్వ నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని దుయ్యబట్టారు. ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారితో బార్ లు, బాత్రూముల దగ్గర విధులు చేయించి పవిత్రమైన వృత్తికి కళంకం తెచ్చారని, గురువులను మానసిక క్షోభకు గురి చేశారని మంత్రి మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. చెప్పినవన్నీ చేస్తామని... చేయలేని పనులను ఎప్పుడూ కూటమి చెప్పదని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. పెన్షన్ వెయ్యి పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేసిన ఆయన., కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క సంతకంతో వెయ్యి పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అన్నారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి రోడ్ల నిర్వహణకు ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడంతో.. రోడ్ల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో... పక్క రాష్ట్రాల రాజకీయ నాయకులు కూడా చర్చించుకున్న విషయాన్ని గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రూ.వెయ్యి కోట్లతో రాష్ట్రంలో రహదారులకు మరమత్తులు చేశామని తెలిపారు. అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తవ్వగానే డిఎస్సీతో 17,500పైగా టీచర్ పోస్టుల భర్తీతో పాటు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవను కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో ఆర్థిక వ్యవస్థ ప్రతికూలంగా ఉన్నా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు.

**ఏడు నెలల అభివృద్ధి చెప్పి... విద్యావంతులను ఓటు అడగండి.**

ఐదేళ్లు జగన్ విధ్వంసంతో నాశనమైన వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో..



ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వాటిని వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. కూటమి అభ్యర్థి రాజశేఖర్ అన్ని ప్రాంతాలకూ వెళ్లలేడని.. కూటమి నేతల్లో విద్యావంతులైన పట్టభద్రుల ఓటర్లను ఒక్కొక్కరినీ కనీసం మూడు నాలుగు సార్లు కలిసి ఓటు వేయమని ధైర్యంగా అడగాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో నిరుద్యోగులకు.. ఒక్క ఉద్యోగాన్నీ ఇవ్వకపోగా... పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చిన అనేక పెద్ద పెద్ద సంస్థలను వేధింపులతో బయటకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు అడిగే హక్కు కేవలం కూటమి అభ్యర్థికే ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే.. ప్రతిపక్ష వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, విద్యావంతులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు జగన్ ట్రాప్ లో పడొద్దని మంత్రి గొట్టపాటి హితవు పలికారు.

**దైవ సమానులైన గురువులను అవమానించిన జగన్**

వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి దైవ సమానులైన ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గురువులను బోధన నుంచి దూరం చేసి... బార్లు, మరుగుదొడ్ల వద్ద విధులు చేయించిన దుర్మార్గుడు జగన్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు.

## సోలమలై మురుగన్ ఆలయంలో
# పవన్ సేవలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తమిళనాడులోని షష్టి తీర్థ ఆలయాల సందర్శన పర్యటనలో ఉన్న ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేటి ఉదయం తమిళనాడులోని పాలముదిరచోలైలోని సోలమలై మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నారు . ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ సాంప్రదాయాల ప్రకారం అర్చకులు ఆయనకు స్వామి వారి ఫోటో, తీర్థ ప్రసాదాలు, వేదాశీర్వచనం, వస్త్రాలు అందించి సత్కరించారు.. ఆయన వెంటన కుమారుడు అకిరా నందన్, టిటిడి పాలకమండలి సభ్యుడు అనంద్ సాయి ఉన్నారు.. కాగా, ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా నిన్న పళని అరుల్మిగు దండాయుధపాణి స్వామి వారి క్షేత్రంలో, ఉచ్చికాల పూజలో పాల్గొన్నారు. కీలకమైన పండుగ పౌర్ణమి రోజుల్లోనే శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీ మురుగన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.. పూజల అనంతరం పవన్ కళ్యాణ్ కి ఆలయ పండితులు దైవిక మిశ్రమంగా పిలిచే తేనె, ఖర్జూరం, అరటిపండు, ఎండుద్రాక్ష, బెల్లం కలిపిన పంచమిర్దం అందించారు. దానిని మహా ప్రసాదంగా ఉప ముఖ్యమంత్రివర్యులు స్వీకరించారు. అనంతరం ఆలయ ఆవరణలోనే ఉన్న శివాలయంలో పూజలు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం వెలుపల పవన్ మీడియాతో మాట్లాడుతూ.. "శ్రీ పళని సుబ్రమణ్య స్వామి క్షేత్రం నుంచి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సులభంగా వచ్చేలా రవాణా సౌకర్యాలు కల్పించడం పై దృష్టి పెడతాం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకి తెలియచేస్తాను. అలాగే క్యాబినెట్ దృష్టికి తీసుకు వెళ్తాను. ఇటీవల మహారాష్ట్రలో పర్యటించినప్పుడు కూడా అక్కడి నుంచి తిరుపతి రావడానికి ప్రత్యేక రైలు వేయాలని అక్కడి ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరారు. దీనిపై ఇప్పటికే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లాను. అలాగే పళని నుంచి కూడా తిరుమలకు తగిన రవాణా సౌకర్యం కల్పించడం పైన దృష్టి పెడతాం. తమిళనాడులో ఉన్న ఆరు ప్రసిద్ధి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలను దర్శించాలనే తలంపుతో ఇక్కడికి వచ్చాను. ఇతర రాజకీయాల అంశాల మీద స్పందించేందుకు ఇది సమయం కాదు" అన్నారు.

**నేడు విజయవాడకు పయనం**

కాగా ఈ పర్యటనకు కాస్త బ్రేక్ ఇచ్చి నేడు విజయవాడకు పవన్ కళ్యాణ్ రానున్నారు. తమిళనాడు తంజావూర్ నుంచి విమానంలో బయలుదేరి మధ్యాహ్నం 2 గంటలకు గన్నవరం రానున్నారు. ఇవాళ సాయంత్రం ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగే ఎన్టీఆర్ ట్రస్ట్ మ్యూజికల్ నైట్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొననున్నారు.. అనంతరం మళ్లీ దేవాలయాల బాట పట్టనున్నారు.

## కూరగాయలు, మిర్చి ధరల
# స్థిరీకరణకు పటిష్ట చర్యలు : ఏపీ సీఎస్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పచ్చిమిరప,ఎండు మిరప పంటలు సహా వంగ,టమాటా తదితర కూరగాయలు ధరల స్థిరీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు.కూరగాయలు,ఇతర పంటల ధరల మానిటరింగ్ పై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి వ్యవసాయ,మార్కెటింగ్, పౌర సరఫ రాలు, మార్క్ ఫెడ్ శాఖల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి ప్రస్తుతం ఆయా పంటలకు మార్కెట్లో రైతులకు అందు తున్న ధరల వివరాలను సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పంటలు పండించిన రైతులకు కనీస ధర వచ్చేలా చూడడంతో పాటు వినియోగ దారులకు కూడా కనీస ధరలకు అందు బాటులో ఉంచాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఆరు గాలం శ్రమించి పండించిన రైతుకు ఎట్టి పరిస్థితుల్లోను పంటకు కనీస మద్దత్తు లభించాలని ఆదిశగా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు, వ్యవసాయ,మార్కెటింగ్, పౌర సరఫరాలు, మార్క్ ఫెడ్ అధికారులు సమన్వయంతో పనిచేసి టమాటా, పచ్చిమిరప,ఎండు మిరప పండించే రైతులకు తగిన కనీస ధర లభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరల హెచ్చు తగ్గులను ఎప్పటికప్పుడు పర్య వేక్షిస్తూ అటు రైతులకు ఇటు వినియోగ దారులకు ఇబ్బందులు లేని రీతిలో ధరలు ఉం డే విధంగా చూడాలని సిఎస్ ఆదేశిం చారు.మార్కెట్ ఇంటర్వెన్సన్ కింద అధిక ఉత్పత్తులు గల ప్రాంతాల్లో ధరలు పడిపోవడం సరఫరా లేని చోట్ల అధిక ధరలు అధికంగా ఉండే పరిస్థితులు ఉంటాయని కావున అలాంటి సంద ర్భాల్లో నుండి ఉత్పత్తి తక్కువ ఉన్న ప్రాం తాలకు ముఖ్యంగా రైతు బజారులకు తరలిం చడం ద్వారా కొంత వరకూ ధరల స్థిరీకరణకు



అవకాశం ఉంటుందని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. అగ్రివాచ్ తో పాటు రియల్ టైమ్ గవర్నెన్స్ అనుసంధా నంతో ఎప్పటికప్పుడు కూరగాయలు ధరలను పర్యవేక్షించాలని ఆదేశించారు. కనీస మద్దత్తు ధర రాని పరిస్థితులు నెలకొన్నప్పుడు మార్కెట్ ఇంటర్వెన్సన్ కింది ప్రభుత్వ పరంగా ధరల స్థిరీకరణ కింద రైతులను ఆదుకోవడం తోపాటు వినియోగ దారులకు కూడా కనీస ధరలకు అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని సిఎస్ స్పష్టం చేశారు.

# శాసన మండలిలో యువత సమస్యలను వినిపించే గొంతుక రాజశేఖరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ని గెలిపించుకునేలా యువతలో చైతన్యం కల్పించాలని కూటమి శ్రేణులకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. శనివారం నిడదవోలు నియోజకవర్గం నిడద వోలు రూరల్ మండలంలోని సమిశ్రగూడెం గ్రామంలో విజ్ఞాన వికాస్ కళాశాలలో ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు బోరుగడ్డ వేదవ్యాస్ ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సమాయత్త సమావేశంలో మంత్రి దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత తమ తొలి ప్రాధాన్యత ఓటును పేరాబత్తుల రాజశేఖరంకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అవగాహన కల్పించారు. పేరాబత్తుల రాజశేఖరంను గెలిపిస్తే యువత గొంతుకై వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మండలిలో కృషి చేస్తారన్నారు. యువత సమస్యలపైనే కాదు అన్ని వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజశేఖరంకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం, పేద ప్రజల కోసం చేసిన సంక్షేమాన్ని కూలంకషంగా వివరించిన మంత్రి దుర్గేష్ సంబంధిత విషయాలను యువతకు చేరేందుకు కృషి చేసి పేరాబత్తుల విజయంకు కృషి చేయాలని తెలిపారు.

# నేడు ఢిల్లీకి మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొననున్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఆమె ఢిల్లీ బయలుదేరి వెళుతున్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసింది. ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన భారత్ టెక్స్ ఎగ్జిబిషన్ ఈ నెల 17వ తేదీ వరకూ నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన చేనేత సంస్థలతో పాటు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా స్టాళ్లు ఏర్పాటు చేశాయి. ఈ ఎగ్జిబిషన్ నిర్వహణతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరగడంతో పాటు డిజైన్లు, దుస్తుల తయారీలో మెళకువులపై అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉంది. భారత్ టెక్స్ ఎగ్జిబిషన్ లో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఏపీ పెవిలియన్ ను ఏర్పాటు చేశారు. ఈ పెవిలియన్ లో ఆప్కో, లేపాక్షి సహా పలు ప్రైవేటు కంపెనీలు స్టాళ్లు ఏర్పాటు చేశాయి. ప్రధాని నరేంద్రమోడి ఆదివారం భారత్ టెక్స్ ను సందర్శించి, టెక్స్ టైల్స్ సంస్థ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హాజరుకానున్నారు. ఆది, సోమవారాల్లో ఢిల్లీలోని ఉండి, రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడుల కోసం ఎకానమిక్ డవలప్ మెంట్ బోర్డు ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో మంత్రి భేటీ కానున్నారు. రాష్ట్రంలో తయారవుతున్న చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ పెంచేలా కూడా భేటీలను వినియోగించుకునేలా మంత్రి సవిత ప్రణాళికలు రూపొందించుకున్నారు. మంత్రి వెంట పలువురు చేనేత, జౌళి శాఖాధికారులు ఢిల్లీకి వెళ్లనున్నారు.

# దళిత యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వంశీ జైలుకెళ్లారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దళితుడైన గన్నవరం టీడీపీ ఆఫీసు కంప్యూటర్ ఆపరేటర్ సత్యవర్దన్ ను కిడ్నాప్ చేసి ఫిర్యాదు మార్పించిన వ్యవహారంలో అరెస్టు అయిన వల్లభనేని వంశీ మోహన్ పై ప్రభుత్వం సీరియస్ గా ఉంది. ఈ నేపథ్యంలో వంశీ అరెస్టుపై ఏపీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. వంశీ ఎందుకు జైలుకు వెళ్లారో చెప్పేసిన లోకేష్.. తర్వాత ఏం జరగబోతోందో కూడా వెల్లడించారు. దళిత యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వంశీ జైలుకెళ్లారని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు త్వరలో తెలుస్తాయన్నారు. వల్లభనేని వంశీపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే తప్పు చేసిన వైసీపీ నేతలను చట్టపరంగా శిక్షిస్తామని లోకేష్ వెల్లడించారు. 2019-24 మధ్య కొనసాగిన అరాచకపాలన అందరూ చూశారని,ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని లోకేష్ ఆరోపించారు. అక్రమాలను నిలదీస్తే తమ పార్టీ కార్యాలయంపై దాడి చేశారన్నారు. ఈ కేసులోనే ఇప్పుడు వంశీ అరెస్టు అయ్యారన్నారు. మరోవైపు గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో తన తల్లి భువనేశ్వరిని దూషించిన వ్యవహారంలో వంశీపై చర్యలు తప్పవంటూ లోకేష్ పలుమార్లు హెచ్చరికలు జారీ చేశారు. అన్నట్లుగా కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే వంశీని అరెస్టు చేయించారు. దీంతో ఇప్పుడు వంశీ వ్యవహారంలో ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి చర్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అటు వంశీ సతీమణి పంకజశ్రీ కూడా ఇవాళ జైల్లో ఆయన్ను ములాఖత్ లో కలిసి వచ్చి ప్రాణహాని ఉందని చెప్పడం సంచలనం రేపుతోంది.

# వంశీ ఫోన్ కోసం గాలింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వినియోగించిన ఫోన్ కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. హైద్రాబాద్‌లో ఆయన్ను అరెస్ట్ చేసే సమయంలో పోలీసులకు ఫోన్ దొరకలేదు. వంశీ వ్యక్తిగత సహాయకుడి ఫోన్‌మాత్రమే స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. వంశీ ఫోన్ దొరికితే కేసుకు సంబంధించిన కీలకమైన ఆధారాలు లభించినట్లేనని పోలీసులు భావిస్తున్నారు. వంశీ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకునేందుకు కోర్టు అనుమతి కోరుతూ పోలీసులు విజయవాడలోని ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానం అనుమతి రాగానే విజయవాడలోని వంశీ ఇళ్లల్లో సోదాలు నిర్వహించే అవకాశం ఉంది. ఇది ఇలా ఉంటే . మరోవైపు ఈ కేసులో ఏపీ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. హైదరాబాద్ మై హోం భుజాలోని వంశీ నివాసంలో పోలీసులు సోదాలు చేస్తున్నారు. దీని కోసం విజయవాడ నుంచి రెండు పోలీసు బృందాలు హైదరాబాద్ కు వెళ్లాయి. శనివారం హైదరాబాద్‌కు చేరుకున్న విజయవాడ పటమట పోలీసులు రాయదుర్గం పోలీసుల సహకారంతో వంశీ ఫోన్ కోసం వెతికారు. దాదావు 40 నిమిషాలు జల్లెడ పట్టారు. ఫోన్ లోకేషన్ తెలిసినా అది కనిపించ లేదు. ఇక పోలీసుల దృష్టి మరల్చేందుకు వంశీ రెగ్యులర్ కాల్స్ కాకుండా వాట్సాప్ కాల్స్‌లోనే మాట్లాడుతుంటారని సమాచారం. ఈ నేపథ్యంలో ఫోన్‌లోని ఇంటర్ నెట్ ప్రొటోకాల్ డిటైల్ రికార్డు వివరాలు రాబడుతున్నారు. ఇప్పటికే వంశీ ఇంటి దగ్గర వారం రోజులుగా సీసీ పుటేజీని పోలీసులు సేకరించారు. ఇక కిడ్నాప్ ఉదంతంపై సత్యవర్ధన్ నుంచి 164 నమోదు కోసం కోర్టు అనుమతిని కోరారు. ఇక జైలులో వంశీ పరిస్థితిపై అధికారులు గట్టి నిఘా పెట్టారు. జైలు చుట్టూ 60 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే, జైలులో తన భర్తకు ప్రాణహాని ఉందని వంశీ సతీమణి పంకజశ్రీ ఆందోళన వ్యక్తం చేశారు.

**పోలీసు కస్టడీపై సోమవారం నిర్ణయం**

వైఎస్సార్సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని 10 రోజుల కస్టడీ కోరుతూ పటమట పోలీసులు విజయవాడ 4వ ఏసీఎంఎం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వంశీ ఫోన్ సీజ్ చేసేందుకు అనుమతినివ్వాలని పోలీసులు పిటిషన్‌లో కోరారు. పిటిషన్‌పై సోమవారం విచారణ జరగనుంది. గన్నవరం టీడీపీ కార్యాలయంలో డీటీపీ ఆపరేటర్‌గా పనిచేసిన సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసిన కేసులో వంశీ ఏ1 నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసులో అరెస్టై ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

# వంశీని పోలీసులు టార్చర్ పెడుతున్నారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఫిర్యాదు దారుని కిడ్నాప్ చేసి బెదిరించారనే ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టు అయిన వల్లభనేని వంశీని ఆయన భార్య పంకజశ్రీ ఇవాళ జైల్లో కలుసుకున్నారు. విజయవాడ సబ్ జైలుకు వెళ్లిన ఆమె.. ములాఖత్ లో భర్త వంశీని కలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన విషయాలు బయటపెట్టారు. వంశీకి జైల్లో పరిస్దితులపై ఆమె వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. విజయవాడ సబ్ జైలులో వంశీతో ములాఖత్ అయిన భార్య పంకజశ్రీ.. ఆయనకు ప్రాణహాని ఉందని ఆరోపించారు. వంశీని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. వెన్నునొప్పితో వంశీ బాధపడుతున్నారని, తన భర్తను మానసికంగా కుంగదీస్తున్నారన్నారు. వంశీ ఉన్న బారక్ లో 60 సీసీ కెమెరాలు పెట్టారని పంకజ ఆరోపించారు. తన భర్త హెల్త్ బాగుందంటూ వైద్యులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మరో ఆరోపణ కూడా చేశారు. ఈ వ్యవహారంపై కోర్టుకు వెళ్తామన్నారు.కేవలం రూ.20,000కోసం తప్పుడు కేసులు పెట్టి వల్లభనేని వంశీని టార్చర్ పెడుతున్నారన్నారని భార్య పంకజశ్రీ ఆరోపించారు. జగన్ ఫోన్ చేసి పరామర్శించారని, ధైర్యంగా ఉండాలని చెప్పారన్నారు. వచ్చే వారం కలుస్తానని జగన్ చెప్పారన్నారు. మరోవైపు వంశీని అరెస్టు చేసి సబ్ జైల్లో ఉంచాక ఆయన లాయర్లు బెయిల్ కోసం ప్రయత్నిస్తారని భావించినా అలా చేయలేదు. మరోవైపు వంశీని పోలీసు కస్టడీకి తీసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఆయన హైదరాబాద్ నివాసానికి వెళ్లిన పోలీసులు సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.



# త్వరలో సూర్యాపేట, గద్వాల్‌లో భారీ బహిరంగ సభలు

● రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్‌రెడ్డి ● కేబినెట్ విస్తరణపై చర్చ ● ఖాళీకానున్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై కూడా చర్చ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. కేబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి రాహుల్ గాంధీతో చర్చిస్తున్నారు. మరోవైపు.. నిన్న తెలంగాణ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీని ఏఐసీసీ మార్చింది. కొత్త ఇంఛార్జ్ నియామకం నేపథ్యంలో రాహుల్తో సీఎం రేవంత్ రెడ్డి భేటీకి ప్రాధాన్యత నెలకొంది. అంతేకాకుండా.. ఖాళీ కానున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కోటా అభ్యర్థుల ఎంపికపై కూడా రాహుల్ తో సీఎం చర్చిస్తున్నారు. ఇదిలా ఉంటే.. త్వరలో సూర్యాపేట, ఏప్రిల్లో గద్వాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో కులగణన పూర్తి అయిన సందర్భంగా సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేట సభకు రావాలని రాహుల్ గాంధీని స్వయంగా ఆహ్వానించనున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాహుల్ గాంధీ వెసులుబాటును బట్టి సభను నిర్వహించే తేదీ పై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మరోవైపు.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో కూడా సీఎం రేవంత్ రెడ్డి అయ్యే అవకాశం ఉంది. ఎస్సీ వర్గీకరణ అమలుపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఏప్రిల్లో గద్వాల్ లేదా మెదక్లో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం నిర్వహించే సభకు రావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను ఆహ్వానించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. త్వరలో స్థానిక సంస్థలకు నిర్వహించనున్న ఎన్నికల నేపథ్యంలో.. రెండు భారీ బహిరంగ సభల ద్వారా తెలంగాణ తీసుకున్న రెండు కీలక నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా, విస్తృతంగా తీసుకెళ్ళాలనే ఆలోచనలో సీఎం రేవంత్ ఉన్నారు.

# ప్రధానిని కించపర్చలేదు

● కులగణనలో తప్పుల్లేవు ● ఒక్క తప్పు ఉన్నా చూపించాలని రేవంత్ రెడ్డి సవాల్



న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: కులగణనలో ఒక్క తప్పు ఉన్నా చూపించాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. జనం స్వయంగా చెప్పిన వివరాలే రికార్డుల్లో నమోదయ్యాయని స్పష్టం చేశారు. కులగణనలో ఒక్క తప్పు ఉన్నా చూపించాలన్నారు. ఒక్కొక్క ఎన్యుమరేటర్ కి 150 ఇళ్ళు కేటాయించామని తప్పులు లేకుండా సర్వే జరిగిందన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేలో నాలుగు కేటగిరీలే

కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలు మాత్రమే చూపారని.. గుర్తు చేశారు. అందులో 'బీసీ'లు 51% శాతం, 'ఎస్సీ'లు 18%, 'ఎస్టీ'లు 10% శాతం, మిగతావాళ్ళు 'ఓసీ'లుగా చూపారున్నారు. మా సర్వేలో మొత్తం 5 కేటగిరీలుగా విభజించి, ముస్లింలలో ఉన్న బీసీలను కూడా కలిపి చెప్పామమన్నకాయ ఆ ప్రకారం హిందూ, ముస్లిం బీసీలంతా కలిసి 56% అయ్యారని ఇంకెక్కడ లెక్క తప్పిందని ప్రశ్నించారు. 42% బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం తీసుకొచ్చి, పార్లమెంట్ ఆమోదానికి పంపిస్తామన్నారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా కమిషన్ ద్వారానే ప్రాసెస్ చేస్తున్నామని రేవంత్ స్పష్టం చేశారు.

ఎస్సీల్లో ఉన్నవి 59 కులాలు!

కేసీఆర్ సర్వేలో ఎస్సీలు 82 కులాలుగా చూపారు. కానీ ఉన్నవి 59 కులాలేనని రేవంత్ గుర్తు చేశారు. స్పెల్లింగ్ తప్పుగా ఎంట్రీ అయినా దాన్ని మరో కులంగా చూపారని.. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసిన నేను పట్టించుకోనని రేవంత్ స్పష్టం చేశారు. కొంత మంది తనపై విమర్శలు చేసి మానసిక తృప్తి పొందుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ చెప్పిన మేరకే కులగణన సహా అన్నీ చేస్తున్నానని..ఎంత రిస్క్ అయినా పని చేస్తామని తెలిపారు. పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నారని.. అందులో నిజం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణ పై చట్టం చేసిన తర్వాత సభను ఏర్పాటు చేసి.. రాహుల్ గాంధీని పిలుస్తామన్నారు.

మోదీని కించపర్చలేదు!

మోడీ విషయంలో తాను ఎటువంటి తప్పుడు కామెంట్ చేయలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన హోదాను తగ్గించి లేదా అగౌరవపరిచి మాట్లాడలేదన్నారు. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బిసి అన్నాను. కిషన్ రెడ్డి కూడా అదే మాట చెప్పారు. కాకపోతే ఎప్పుడు బీసీ గా మారారు అన్న తేదీ సమయం విషయంలోనే తేడా ఉండొచ్చున్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పిన తేదీనే నేను అంగీకరిస్తున్నానని వ్యాఖ్యానించారు.

మోదీ కులంపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ విషయంలో ఆయనపై బీజేపీ నేతలు మండి పడుతున్నారు. రాహుల్ కులమేంటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. మోదీ కులం.. బీసీల్లో చేర్చిన సమయంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని కిషన్ రెడ్డి చెప్పిన మాటలతో తాను ఏకీభవిస్తున్నాని చెప్పుకొచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ నెరవేర్చడం లేదు

రేవంత్ సర్కార్‌పై రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ నెరవేర్చడం లేదని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిష్రనెడ్డి ధ్వజమెత్తారు. నల్గొండ జిల్లాలో కిష్రనెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తోందని తెలిపారు. అన్ని జేఏసీ సంఘాలు బీజేపీకి మద్దతు ఇస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్కు జాబ్ క్యాలెండర్ అమలు చేసే చిత్తశుద్ధి లేదు.. శక్తి లేదని ఆరోపించారు. పీఆర్సీ ఎందుకు ప్రకటించడం లేదు.. 6 డీఏలు ఎందుకు ఇవ్వట్లేదని నిలదీశారు. ఫీజు రీయింబర్స్మెంట్స్ రూ.8000 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఇక గురుకుల విద్యాలయాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు.. ఫుడ్ పాయిజన్ జరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థినులకు స్కూటీల సంగతి ఏమైంది? అని నిలదీశారు. అలాగే మహిళలకు ఇస్తామన్నా రూ.2,500 ఎక్కడా? అని ప్రశ్నించారు. రైతు భరోసా అరకొర చేశారు.. రైతు కూలీలకు 12 వేలు ఏమైంది..?, జీవో 317 మీద 50 వేల మంది భవిష్యత్ గందరగోళంగా మారింది. టీచర్స్ ఎన్నికల్లో ఉపాధ్యాయ, అధ్యాపకులు కాంగ్రెస్కు వ్యతిరేకంగా ఉన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి. దశాబ్దాలుగా ఉపాధ్యాయులతో సన్నిహిత సంబంధాలున్న సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి. మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీనే. అని కిష్రనెడ్డి అన్నారు. ఆర్ఆర్ఆర్కి రూ.26 వేల కోట్లు.. జహీరాబాద్లో ఇండస్ట్రియల్ కారిడార్.. మెగా టెక్స్ టైల్ పార్క్.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రామగుండంలో యూరియా ఉత్పత్తి కోసం రూ.7 వేల కోట్లు, జాతీయ రహదారులను 32 జిల్లాలతో కేంద్రం అనుసంధానం చేసింది. కాంగ్రెస్ ప్రజలకి ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చలేదు. కేంద్రం ఇచ్చిన పథకాలను రాష్ట్ర పథకాలుగా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్ దివాలాకోరుతనానికి నిదర్శనం. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ.10 లక్షల కోట్లు అప్పు చేశారు. కేంద్ర సంస్థల నుంచే వేల కోట్లు రుణాలు ఇచ్చాం. వాటి ద్వారానే ప్రభుత్వాలు నడుస్తున్నాయి. అని కిష్రనెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో బిల్డర్స్‌కు సంపూర్ణ సహకారం

● బిల్డర్స్‌కు స్వర్గధామం హైదరాబాద్ ● హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకున్నాం ● ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం ● ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ ● మూసి పునర్జీవనానికి ముందుకు పోతాం ● ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపిస్తాం ● హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్లు ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిల్డర్స్, డెవలపర్స్ ను రాష్ట్ర ప్రభుత్వం గౌరవప్రదమైన పౌరులుగా చూస్తుంది, వారు సంపద సృష్టికర్తలు, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు వారికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం నోవాటేల్లో జరిగిన తెలంగాణ బిల్డర్స్ గ్రీన్ సమ్మిట్ లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిల్డర్స్ కు ఎలాంటి ఇబ్బందులు లేని కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది, ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేసి బిల్డర్స్, డెవలపర్సను ఇబ్బంది పెట్టే పని చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే వ్యక్తులుగా బిల్డర్ కు సంపూర్ణ సహకారం అందిస్తాం, బిల్డర్స్కు హైదరాబాద్ స్వర్గధామం లాంటిదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఒక యువ రాష్ట్రం, ప్రపంచ పటంలో రైజింగ్ గా కనిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోతుందని తెలిపారు. నెట్ జీరో సిటీ ఒప్పందం చేసుకొని హైదరాబాద్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుంది అన్నారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలిపారు. హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఢిల్లీ ప్రజలు స్థానికంగా ఉండేందుకు ఇబ్బందులు పడుతున్నారు ఒక సీజన్లో అక్కడి నుంచి పౌరులు వలస వెళ్లి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.. ఆ దుస్థితి హైదరాబాద్ కు రాకుండా ఉండేందుకు పలు చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని డీజిల్ వాహనాలను దశలవారీ ఎలక్ట్రికల్ వాహనాలుగా మారుస్తున్నట్టు తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయాన్ని కోల్పోయి రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించేందుకు కూడా వెనుకాడ లేదని తెలిపారు. కాలుష్య రహిత నగరంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆదాయం కంటే హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్యమే మాకు ప్రధానం అన్నారు.

ఫోర్త్ సిటీ హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ. ప్రపంచ కేంద్రంగా ఫోర్త్ సిటీని తీర్చి దిద్దుతాం అన్నారు. నెట్ జీరో సిటీ నిర్మాణంలో భాగంగా ఈ ప్రాంతంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయాలు తీసుకుందని వివరించారు. మూసి పునర్జీవనం రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయి, దశాబ్ద కాలంగా కాలుష్య కాసారంతో ప్రజలు జీవించడానికి ఇబ్బంది పడుతున్నారు.. ఈ నదిలో పరిశుభ్రమైన నీరు పారించి.. మూసి హైదరాబాద్కు ఒక వరంలా మారుస్తాము, హైదరాబాదును అద్భుత నగరంగా తీర్చిదిద్దుదాం అన్నారు. ఈ క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎంత ఖర్చు అయినా ముందుకు వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.

హైదరాబాద్ చుట్టుపక్కల పెట్టుబడులకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు దావోస్లో పర్యటించి 1.80 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారని వివరించారు. 2029-30 కి 20,000 మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా కొత్త విద్యుత్ పాలసీలో స్పష్టం చేశామని, 35 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు పోతున్నట్టు తెలిపారు. ఆధునిక దేశాల బాటలో తెలంగాణను నడిపించేందుకు కేవలం అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాదు నగరానికి ఒక ఏడాదిలో పదివేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం హైదరాబాదును ఉన్నత స్థానానికి తీసుకువెళ్లిందని తెలిపారు.


## నీటిపారుదల రంగం
# పారదర్శకంగా ఉండాలి

● ప్రాజెక్ట్‌ల పురోగతి పై పర్యవేక్షణ పెంచాలి ● ప్రాజెక్ట్‌ల పూడిక తీత పై ఇతర రాష్ట్రలకు దిశా-నిర్దేశం ● ఎస్.ఎల్.బి.సి,డిండి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌ల పురోగతిపై సమీక్ష ● పనుల ఆలస్యం చేస్తే సహించేది లేదు ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ నీటిపారుదల శాఖా పారదర్శకంగా పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రాజెక్ట్ ల పురోగతి పై పర్యవేక్షణ పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన నీటిపారుదల శాఖాధికారులకు సూచించారు. నిర్దేశించిన పనులలో ఆలసత్వం చూపిస్తే సహించేది లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను సున్నితంగా విమర్శించారు. ఈ నెల 18,19 తేదీలలో రాజస్థాన్ లో జరగనున్న అఖిల భారత నీటిపారుదల మంత్రుల సదస్సుతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎస్.ఎల్.బి.సి,డిండి లతో పాటు వివిధ ఎత్తిపోతల పథకాల పురోగతి తో పాటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పై శనివారం రోజున జలసౌధ లో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

# సేవాలాల్ సేవలు భావితరాలకు అందించాలి

● ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు ● ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి ● మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్‌లు హాజరు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బంజారా సంత్ సేవాలాల్ జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలు హైదరాబాద్ లోని బంజారాహిల్స్ లో ఉన్న సేవాలాల్ బంజారా భవన్ లో ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన భోగ్ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని భోగ కుండ్ లో నెయ్యి, పవిత్ర ద్రవ్యాలు సమర్పించి, సేవాలాల్ విగ్రహానికి పూల మాలలు వేసి ఉత్సవాలకు విచ్చేసిన వేలాది మంది లంబాడీ గిరిజన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాలకు అతిథులుగా విచ్చేసిన మంత్రివర్యులు భట్టి విక్రమార్క, డా. ధనసరి అనసూయ సీతక్క, ఎంపీలు బలరాం నాయక్, అనిల్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బాలు నాయక్, విప్ రాంచందర్, ప్రజా ప్రతినిధులు రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, కార్పొరేటర్ విజయారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తదితరులను గిరిజన సంక్షేమ శాఖ సెక్రటరీ డా. ఎ. శరత్ ఆధ్వర్యంలో అధికారులు, లంబాడీ కళాకారుల బృందాలు కళా ప్రదర్శనలతో ఆహ్వానించారు. అందరూ సేవాలాల్ విగ్రహం ముందు నంగారాలను మోగించి, భోగ్ సమర్పించి పూలు అర్పించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయితీరాజ్ శాఖామాత్యులు డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ సేవాలాల్ చరిత్రను భావితరాలకు అందించడమే ఆ మహానుభావునికి మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. గిరిజన సాంస్కృతిక మూలాలను కనీసం సందర్భోచితంగానైనా ప్రదర్శించి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గిరిజనులు తమ ఇళ్ళల్లోనైనా తమ తమ మాతృ భాషలను మాట్లాడుతూ తమ తమ అస్తిత్వాలను కాపాడుకోవాలన్నారు. గిరిజన సమాజ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో వక్తలు ప్రస్తావించినట్లుగా వచ్చే సంవత్సరం ఎల్బీ స్టేడియం వంటి విశాలమైన స్థలంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించే అంశం, భారత రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూల్లో బంజారా భాషను చేర్చే అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి సానుకూల నిర్ణయాలు తీసుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా బంజారా గురువులు, బంజారా గాయని రోహిణి, క్రికెటర్ కావ్యశ్రీ, పర్వతారోహకులు మోతె రాందాస్, భూక్యా యశ్వంత్, ఎంబ్రాయిడరీ కళాకారుడు బని నవీన్ లను సన్మానించారు. కార్యక్రమానికి గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డా.ఎ.శరత్ అధ్యక్షత వహించారు. గిరిజన తెగల జాతీయ సంఘం సభ్యులు హుస్సేన్ నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపీ వి. హన్మంతరావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బంజారా కళాకారులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు, బంజారా సంఘాల సభ్యులు, వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, గిరిజన సంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీ వి. సర్వేశ్వర్ రెడ్డి, టిసిఆర్, టీఐ సంచాలకులు డా.వి. సముజ్వల, చీఫ్ ఇంజనీర్ శంకర్, జీసీసీ జీఎం వి. సీతారామ్, ట్రైకార్ జీఎం శంకర్ రావు, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





## వేలం ప్రకటన

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **24.02.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **24.02.2025**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 13635388 | మంగినిపల్లి వినయ్ | A.S.RAO NAGAR, HYDERABAD | 39.70 | 38.50 |
| 13635265 | ప్రతప నాగమణి | A.S.RAO NAGAR, HYDERABAD | 38.20 | 37.90 |
| 13632455 | వనపర్తి రమేష్ | A.S.RAO NAGAR, HYDERABAD | 223.70 | 208.50 |
| 97133506 | లింగల సబిత | NEW GADDIANNARAM, HYDERABAD | 450.10 | 365.00 |
| 67735388 | అల్వాల్ పార్థసారధి | SECUNDERABAD | 153.00 | 133.50 |
| 67735371 | అల్వాల్ పార్థసారధి | SECUNDERABAD | 159.80 | 155.00 |
| 67735708 | అల్వాల్ పార్థసారధి | SECUNDERABAD | 106.00 | 94.10 |
| 13938327 | పండు ముదావత్ | ALWAL SECUNDERABAD | 45.90 | 40.30 |
| 29937115 | చిత్రసేన ప్రమోద్ కుమార్ | HABSIGUDA, HYDERABAD | 240.20 | 225.70 |
| 46633759 | సూరపనేని పద్మజ | MADHAPUR, HYDERABAD | 285.30 | 263.00 |
| 46633858 | సూరపనేని పద్మజ | MADHAPUR, HYDERABAD | 66.10 | 64.10 |
| 46633780 | సూరపనేని విజయ్ కుమార్ | MADHAPUR, HYDERABAD | 380.60 | 308.00 |
| 61230679 | కందూర్ జయమ్మ | RAMACHANDRA PURAM, HYDERABAD | 20.10 | 20.10 |
| 61230776 | మంగలి సుధాకర్ | RAMACHANDRA PURAM, HYDERABAD | 35.90 | 35.90 |
| 61231605 | సాయిగిరి శ్రీనివాస్ | RAMACHANDRA PURAM, HYDERABAD | 259.00 | 225.00 |
| 56330025 | లెంకట తిరుపతి | PONNAL | 47.90 | 47.00 |
| 56330034 | రాంకోటేశ్వర్ మడంశెట్టి | PONNAL | 51.00 | 48.70 |
| 96431635 | బొమ్మర బోయిన మహేందర్ | MALIPURAM | 34.70 | 31.23 |
| 68030520 | మొండికత్తి సుధా | SURYAPET | 12.30 | 11.00 |
| 68030414 | శివరాత్రి రాము | SURYAPET | 20.10 | 14.50 |
| 68030478 | శ్రీనివాసు పలవరపు | SURYAPET | 322.60 | 278.00 |
| 49831119 | బకరం నరసింహా రెడ్డి | NAVANDGI | 20.00 | 20.00 |
| 49831669 | దేవి బాయి | NAVANDGI | 21.90 | 19.90 |
| 49831377 | మల్లా మహమ్మద్ మొయినుద్దీన్ | NAVANDGI | 20.60 | 20.60 |
| 49831137 | పులిగారి రామయ్య | NAVANDGI | 20.24 | 20.14 |
| 49836384 | రాథోడ్ బాష్య | NAVANDGI | 33.59 | 31.59 |
| 49831225 | తలారి చెన్నయ్య | NAVANDGI | 15.50 | 15.20 |

తేది : 13.02.2025
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ


# బీసీలు అంటే ప్రేమ ఎవరికీ?

● అన్ని పార్టీలు బీసీ జపం చేస్తున్నా చిత్తశుద్ధి మాత్రం కరువు ● కాంగ్రెస్ బీసీలను ఉద్ధరిస్తుందా? ● ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటే జిల్లాకో అధునాతన రెసిడెన్షియల్ స్కూల్ ఎందుకు ఏర్పాటు చేయరు? ● కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తే తప్పేమిటి? ● విద్యతోనే రాజకీయాలకు వస్తే సామాజిక న్యాయం సాధ్యం ● మంత్రి పదవుల్లో మాత్రం ప్రాధాన్యత అంతంతే! ● కాంగ్రెస్ పార్టీ పదవులైనా ఇస్తుందా? ● బిఆర్ఎస్ బీసీలకు చేసిందేమిటి? ● గత ప్రభుత్వం బీసీలను అసలు గుర్తించిందా? ● బీసీ వాదం తెరపైకి తెచ్చిన బిజెపి ● ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించింది ● అధ్యక్ష పదవి బీసీ నేతకు ఇస్తుందా? ● బీసీలపై రాజకీయ పక్షాల ప్రేమపై సూర్య ప్రత్యేక కథనం





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమ ప్రస్థానం ప్రారంభమైంది. అధికార ప్రతిపక్ష పార్టీలు బీసీల అభివృద్ధికి కృషి చేస్తామని చెబుతూనే ఆచరణలో మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీ జన గణన జరిపి ఏం చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాటకు కట్టుబడి జన గణనలో భాగంగా బీసీ గణన చేపట్టి అసెంబ్లీలో తీర్మానం చేశారు. అయితే ప్రధాన ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో బీసీలకు న్యాయం జరగలేదని వాదించాయి. దీనిపై బిఆర్ఎస్, బిజెపితో పాటు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, బీసీ కుల సంఘాలు ప్రభుత్వ తీరును తప్పుపట్టాయి. బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేసి తీరుతామని ప్రకటించి కుల గణనలో పాల్గొనని వారికి మరోసారి కల్పించింది. బీసీ మేధావులు బీసీ కుల సంఘాలతో రాష్ట్ర మంత్రి పొన్న ప్రభాకర్ సమావేశం నిర్వహించి ప్రభుత్వ విధానాన్ని వివరించారు. ఇదిలా ఉండగా ప్రభుత్వానికి అసలు చిత్తశుద్ధి ఉంటే బీసీలకు సామాజిక న్యాయం చేయదలుచుకుంటే ప్రతి జిల్లాకు 200 ఎకరాలలో అధునాతన బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఎందుకు ఏర్పాటు చేయరని ప్రజల నుండి ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యం కాని పరిస్థితుల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నాణ్యమైన విద్యనందిస్తే ప్రపంచంతో పోటీ పడడంతో పాటు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేందుకు దోహదపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా నాణ్యమైన విద్యలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వృత్తి విద్య కోర్సులు, పోటీ పరీక్షలు తట్టుకునే విధంగా విద్యార్థులకు అధునాతన సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణతో సామాజిక స్పృహ పెంపొందించే విధంగా విద్యార్థులకు క్రీడలు, ఎన్సిసి లాంటి ప్రత్యేక శిక్షణ ఇస్తే వారు పోటీ పరీక్షల్లో రాణిస్తూ వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు దోహమవుతుంది. అదేవిధంగా భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా ఉండే రాజకీయ నేతలను సైతం తయారు చేయడానికి ఈ రెసిడెన్షియల్ పాఠశాలలు దిక్సూచిలా ఉండే అవకాశం ఉంది. అంతేకాక బీసీ ఎస్సీ ఎస్టీ ల సామాజిక న్యాయ రాజకీయానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ మేధావులు, సంఘాల నుండి విజ్ఞప్తులు వస్తున్నాయి. ఇటీవల రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీల జపమే చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ బిసి కుల గణన చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ప్రకటిస్తోంది. బీసీ నేతను పీసీసీ అధ్యక్షునిగా నియమించిన నేపథ్యం తమదేనని అంటుంది. ఇక భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి బీసీకి ఇస్తుందా అన్న ఉత్కంఠతతో ఆ పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. ఇక ప్రతిపక్ష బిఆర్ఎస్ మాత్రం బీసీలకు కుల గణన ప్రకారం న్యాయం జరగాలని దానికోసం పోరాటం చేస్తామని ప్రకటిస్తుంది. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పార్టీల వ్యవహారం పరిగణలోకి తీసుకుంటే తెలంగాణలోని ప్రధాన పార్టీల రాజకీయాలన్నీ బీసీల చుట్టూ తిరుగుతున్నాయి. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ సర్కార్ ముందుగా కులగణన సర్వే చేపట్టింది. ఆ సర్వే నివేదికను అసెంబ్లీ ముందు ఉంచి బీసీలకు సామాజిక న్యాయం చేసేందుకు అడుగులు వేస్తున్నామని ప్రకటించింది. ఈ క్రమంలో స్వతంత్రం తరువాత దేశంలో కులగణన చేపట్టి బీసీల జనాభా లెక్కలను తేల్చింది తామే అంటోంది కాంగ్రెస్. ఇది తమ చిత్తశుద్ధికి నిదర్శనమని.. ఈ విషయాన్ని బీసీలు గుర్తించాలని కోరుతోంది. కులగణన సర్వే అంశాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని పార్టీ నేతలకు సూచించింది. బీసీల కోసం రాజకీయ పోరాటానికి సిద్ధమవుతోంది బీఆర్ఎస్. ఈ విషయంలో కాంగ్రెస్కు కౌంటర్ ఇచ్చేందుకు పక్కా వ్యూహంతో ముందుకెళ్లాలని నిర్ణయించింది. ఇందుకోసం కామారెడ్డిని వేదికగా చేసుకోవాలని డిసైడయ్యింది. మరోవైపు పార్టీలోని బీసీ నేతలతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కులగణన సర్వేలోని తప్పిదాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ముందుకు సాగాలని నేతలు, శ్రేణులకు సూచించారు. అయితే కాంగ్రెస్ బీసీ రాజకీయాలకు కౌంటర్ సిద్ధం చేస్తోంది బీఆర్ఎస్. పార్టీలోని బీసీ నేతలతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కులగణన సర్వేలోని తప్పిదాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా ముందుకు సాగాలని నేతలు, శ్రేణులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీలకు అనేక హామీలు ఇచ్చింది కాంగ్రెస్. ఇందులో ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇదే విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు కామారెడ్డిలోనే సభను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోంది. పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో ఈ అంశం కూడా చర్చకు వచ్చింది. కాంగ్రెస్కు ఈ అంశంలో గట్టి కౌంటర్ ఇవ్వాలంటే కామారెడ్డిలో అప్పుడు ఆ పార్టీ పెట్టిన స్థలంలోనే తాము కూడా ఓ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ సభ ద్వారా బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఏ విధంగా విస్మరించిందనే అంశాలను ప్రజలకు వివరించడంతో పాటు తాము బీసీలకు ఇప్పటివరకు ఏం చేశాం మళ్లీ అధికారంలోకి వస్తే బీసీల కోసం ఏం చేస్తామనే అంశాలను బీఆర్ఎస్ వివరించే అవకాశం ఉందని తెలుస్తోంది.



కులగణన సర్వేను తీవ్రంగా బీజేపీ తప్పు పడుతుంది. ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారంటూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబడుతోంది. దీనిపై బీజేపీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ నేతలు ప్రకటించారు. కులగణన సర్వేను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ ప్లాన్ చేస్తుండటంతో ఈ అంశంపై తాము కూడా సీరియస్గానే పోరాటం చేయాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేసిందే బీసీల జనాభా తేల్చడం కోసం. అంతేకాకుండా, ఆయా కులాల సామాజిక, ఆర్థిక స్థితి అంచనా వేయడం కోసం. 96 శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయని ప్రభుత్వం స్వయంగా చెప్పిన తరువాత కూడా ఈ స్థాయిలో జనాభా తేడా రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. దీనిపై బీసీ సంఘాలు, బీఆర్ఎస్ నేతలు ఘాటుగా స్పందించారు. ప్రభుత్వం మళ్లీ సర్వే చేయాలి. ఇది సరిగా జరగలేదు. ఎన్నికల సంఘం ప్రకారం ఓటర్ల సంఖ్య, రాష్ట్రంలో ఇంటర్ లోపు చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య కలిపినా ఈ లెక్క తేడా అని తెలుస్తోంది.







## డిజిటల్ యుగంలోనూ మానవ అక్రమ రవాణా !

ఒక నిస్సహాయ దుర్భర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తి శ్రమను ఉచితంగా లేదా అత్యల్ప వేతనమిచ్చి దోచుకోవడం, వెట్టిచాకిరి, బంధించి లేదా భయపెట్టి గృహ పనులను చేయించుకోవడం, బలవంతంగా పడుపు వృత్తిలోకి దించి వ్యాపారం చేయడం, మోసం చేస్తూ బలహీనులను వాడుకోవడం, మానవ హక్కుల హననాలు లాంటి చర్యలను "మానవ అక్రమ రవాణా"గా పేర్కొంటాం. నేటి అత్యాధునిక సమాజంలో కూడా ఇలాంటి భయంకర, అభ్యంతరకర దురాచారాలు కొనసాగడం అత్యంత ఆక్షేపణీయం. ఈ దురాచారాలు నేడు విశ్వవ్యాప్తంగా కొనసాగడం, మిలియన్ల అభాగ్యుల జీవితాలు చీకట్లోనే కలిసి పోవడం జరుగుతున్న సమయంలో ఇలాంటి మానవ అక్రమ రవాణా, అపరిమిత శ్రమ దోపిడీలను సామాన్య ప్రజానీకానికి అవగాహన పరచడానికి నిరంతర ప్రయత్నాలు కొనసాగాలి.

బలవంతంగా అతి కష్టమైన పనులను అక్రమార్కులు తమ స్వార్థం కోసం చేస్తుండడం, ఎదిరించిన కుటుంబాలను సహితం బెదిరించడం లేదా హింసించడం, మహిళల్ని బలవంతంగా పడుపు వృత్తిలోకి దించి వ్యాపారాలు చేయడం, శ్రమకు తగిన వేతనాలు చెల్లించకపోవడం, కనీస ఆహారాన్ని అందించకపోవడం, నిద్రకు కూడా తగు సమయం ఇవ్వకపోవడం, బయటి ప్రపంచానికి దూరంగా చీకటి గదుల్లో బంధించడం, వారి గుర్తింపును దాచడం, పాస్పోర్ట్/వీసా లాంటివి లాక్కోవడం లాంటి మానవ అక్రమ రవాణా దురాగతాలు జరుగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద అధికంగా ఉన్నప్పటికీ సాధారణ పౌర సమాజ చొరవ కూడా అవసరం అవుతుందని గమనించాలి. జాతీయ స్థాయిలో అక్రమ రవాణా లోపాలను సవరిస్తూ బలమైన సమాజ నిర్మాణం కోసం పథక రచనలు, అమలు ప్రయత్నాలు జరగాలి. మానవ అక్రమ రవాణా, శ్రమ దోపిడీలను తగ్గించడానికి లేదా నివారించడానికి స్థానిక సమాజ చొరవ, కార్యకర్తలను శిక్షణలు, సమాచార వ్యాప్తి, బాధితులను ఆదుకోవడం, దోపిడీ ముంగిట్లో నిలబడిన అభాగ్యుల రక్షణ, అవసర నైపుణ్యాలు, గుర్తించే నెట్వర్క్ వ్యవస్థల స్థాపన, ప్రభుత్వంతో పౌర సమాజం కలిసి పని చేయడం, మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడుతున్న సంస్థల చొరవ, పాలసీలను రూపొందించి అమలు పరచడం, విద్యావంతుల విస్తృత ప్రచారం, అక్రమార్కులకు కఠిన శిక్షలు అమలు పరచడం లాంటి పలు చర్యలు దోహదపడతాయి.

మానవ అక్రమ రవాణా, శ్రమ దోపిడీల పట్ల అవగాహన కలిగి ఉం డడం మనందరి కనీస పాత్ర. మానవ హక్కులకు పట్టం కట్టడం, అక్రమార్జనపరుల భరతం పట్టడం, అన్యాయానికి గురవుతున్న అభాగ్యులకు మన సంఘీభావాలను వ్యక్తం చేయడం మరిచి పోరాదు. శ్రమ దోపిడీ కనిపించని ప్రపంచ నిర్మాణంలో మనం కూడా భాగం అవుదాం, చీకటి గుహల్లో మగ్గుతున్న అస్థిపంజరాల జీవితాల్లో వెలుగులు నింపుదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# తెలంగాణలో కుల రాజకీయాల రొచ్చు

■ ప్రధాని మోడీ కులంపై రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు ■ స్రీఎం అయినంత వరకు మోడీది ఓసి కులమని ఆరోపణ ■ గ్రుజరాత్ సిఎం అవ్వగానే లీగల్లీ కన్వర్టెడ్ బిసి గా మార్చారని విమర్శ లు ■ గ్రతంలో న్యాయయాత్రలోనూ నరేంద్ర మోది కుల ప్రస్తావన చేసిన రాహుల్ గాంధీ ■ అ్రయినా చట్టపరంగా చూస్తే ఎవరైనా సరే నరేంద్ర మోడీ బిసి నే



(తేజస్వి - హైదరాబాద్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోది కులం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశం అంతటా చర్చకు దారి తీసాయి. బిసి కుల గణన విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని అటూ బిఆర్ ఎస్ ప్రభుత్వం, ఇటు బిజెపి ప్రభుత్వాలు కూడా గట్టిగానే దుయ్యబట్టాయి. ఈ సందర్భంలో వారికి సమాధానం ఇస్తూ రేవంత్ రెడ్డి బిఆర్ ఎస్ ప్రభుత్వానికి కాకి లెక్కలని తేల్చేసారు. అలాగే బిజెపి కి సమాధానం ఇచ్చే సమయంలో ఆయన నరేంద్ర మోది గురించి కీలక వ్యాఖ్యలు చేసారు.

"మోదిగారు నేను బిసి అంటున్నారు. కాని వాస్తవానికి ఆయన బిసి కాదు. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బిసి . నేను చాలా జాగ్రత్తగా ఈ పదం వాడుతున్నాను. 2001 వరకు ఆయన ముఖ్యమంత్రి కానంతవరకు ఆయన గుజరాత్ లోని ఉన్నత వర్గాల జాబితాలోనే ఉన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక చట్ట పరంగా తన కులాన్ని బిసిలలో కలుపుకున్నారు. ఆయన సర్టిఫికెట్స్ లో బిసి ఉండొచ్చు. కానీ ఆయన మనస్తత్వం మాత్రం బిసి వ్యతిరేకం. నన్ను ఇంత విమర్శిస్తున్న మీరు ప్రభుత్వంలో ఉన్నారు కనుక ఈ సారి దేశంలో జన గణనతో పాటు కుల గణన కూడా చేయండి."

ఇవి రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలు. నిజానికి దేశ ప్రధాని నరేంద్ర మోది కులం చర్చ ఈనాటిది కాదు. పోయిన సంవత్సరం ఫిబ్రవరిలో న్యాయ్ యాత్ర సమయంలో రాయ్ పూర్ లో జరిగిన ఓ సభలో రాహుల్ గాంధీ నరేంద్ర మోది కుల ప్రస్తావన తీసుకువస్తూ "నరేంద్ర మోది వెనుక బడిన వర్గంలో జన్మించలేదు. ఆయన పుట్టిన కులానికి 2000 సంవత్సరంలో ఓబిసి హోదా దక్కింది.ఆయన జనరల్ కులానికి చెందినవారు"అన్నారు. ఈ సందర్భంగా అనేక వాదనలు వినిపిస్తూ ఉన్నాయి. దీన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకించింది. తెలంగాణ బిజెపి నేత కిషన్ రెడ్డి నరేంద్ర మోది కులం మీద బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు.అలాగే బిజెపి ఎంపి డికె అరుణ కూడా దీనికి బలంగానే సమాధానమిచ్చారు. 'ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ ప్రధాని మోది కులం గురించి మాట్లాడటానికి సిగ్గు లేదా?'అని ప్రశ్నించారు.

చట్టపరంగా చూస్తే ఎవరైనా సరే నరేంద్ర మోదిని బిసి అని ఒప్పుకోవాల్సిందే. ఆయన పుట్టినప్పుడు ఆయన కులమైన మోద్ ఘాంచి ఉన్నత వర్గాల జాబితాలోనే ఉంది. మండల్ 91 (ఏ)లో ఈ కులం ఉంది. 1994 జూలై 25 న ఓబిసి కులాల జాబితాలో చేరుస్తూ గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారి చేసింది. ఈ కులాన్ని రాష్ట్ర ఓబిసి జాబితాలో చేర్చినప్పుడు అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అప్పుడు చబిల్ దాస్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. తర్వాత గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు మేరకు ఈ కులాన్ని సెంట్రల్ ఓబిసి జాబితాలో చేర్చాలని 1997 నవంబర్ 15 న జాతీయ బిసి కులాల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించింది. తర్వాత ఈ కులాన్ని ఓబిసి జాబితాలో అక్టోబర్ 27,1999 లో చేర్చినట్లు జాతీయ వెనుకబడిన కులాల కమిషన్ వెబ్ సైట్ స్పష్టం చేసింది.

ఈ సమయంలో మోది ఎటువంటి రాజకీయ పదవికి పోటి చేయలేదని,ఆయన రాజకీయ నేతగా లేరని బిజెపి కూడా స్పష్టం చేసింది. ఈ క్రమంలో మళ్ళి రేవంత్ రెడ్డి నరేంద్ర మోది కులం మీద వ్యాఖ్యలు చేయడం ఈ అంశాన్ని మరలా తెర మీదకు తీసుకువచ్చింది. బిసి కుల గణన విషయంలో తీవ్ర విమర్శలు ఎదుర్కున్న నేపథ్యంలో దాని నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసారని ధర్మపురి ఎం పి అర్వింద్ అన్నారు. దీని వల్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైపు బిసిలు ఏమైనా మగ్గు చూపిస్తారా? లేక బిజెపికి ఇది అనుకూలమైన అంశం అవుతుందా అనేది భవిష్యత్తులోనే తేలుతుంది.

కాకపోతే ఇక్కడ వినిపిస్తున్న ఇంకో వాదన ఏమిటంటే వెనుకబడిన కులానికి చెందకుండా ,ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉన్న మోది బిసి కులం పేరుతో అధిక జనాభా ఉన్న బిసి ఓటర్లను ఆకట్టుకోవడం ఎంతవరకు సమంజసం అని. ఒకవైపు బిసినని చెప్పుకుంటూనే ఇంకో వైపు అగ్రవర్ణాలకు కూడా మిత్రుడుగానే ఉంటున్నాడని కొందరి వాదన. ఇక్కడ మోది కులం గురించి కన్నా కూడా దాన్ని ప్రధానమంత్రిగా లౌక్యంగా బిజెపి ఎదుగుదలకు వాడుతున్న తీరు మీదే. బిజెపి అధికారంలోకి రావడానికి 2014 లో బిసి వోటు బ్యాంకు ఏర్పడటానికి ఇది ఒక కారణమైందని కొందరు రాజకీయ విశ్లేషకుల వాదన.

తెలంగాణలో ప్రాంతీయ పార్టీ అయిన బిఆర్ ఎస్ మౌనంగా ఉండటంతో, అటూ కాంగ్రెస్ ఇటు బిజెపి రెండు జాతీయ పార్టీలు తెలంగాణాలో బలంగా తమ ఉనికిని నిలుపుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఈ వ్యాఖ్యలు ఏ పార్టీకి ప్రయోజనంగా మారతాయో ఇప్పుడు రాబోయే ఎమ్మెల్సి ఎన్నికలు,స్థానిక ఎన్నికలు పూర్తిగా కాకపోయినా పాక్షికంగా అయినా స్పష్టం చేస్తాయి. నిజానికి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలను రాజకీయ ప్రయోజనాల రీత్యానే చేశారన్నది స్పష్టం కూడా.

కుల రహిత సమాజాన్ని కోరుకునే దిశలో అడుగులు పడాల్సిన వేళ రాజకీయ నాయకులే బహిరంగంగా కుల ఉనికి వ్యాఖ్యలు చేస్తూ, కులాన్ని పరోక్ష రాజకీయ పావుగా వాడే దిశ నుండి ప్రత్యక్షంగా ఒక రాజకీయ వ్యూహంగా ఎన్నుకోవడం ఎంతవరకు నైతికంగా సమంజసం? దేశ పౌరులపై ఇది ఏ విధమైన ప్రభావాన్ని చూపుతుంది? మాములుగానే ఎవరు ఏ రంగంలో ఏది సాధించినా వారి కులం ఏంటి అని వెంటనే గూగుల్ చేసే సగటు మనస్తత్వం ఇంకా ఉన్న సమాజంలో ఉన్న మనకు నాయకులే ఈ దిశలో పని చేస్తూ ఉంటె ఇక కుల రాజకీయాలు పరోక్ష పాత్ర నుండి కళ్ళ ముందే ప్రత్యక్షమై,దాని గురించి మాట్లాడటానికి అందరూ ఉత్సుకత చూపించేలా వాతావరణం ఏర్పడితే అంతకన్నా తిరోగతి ఏముంటుంది? ఇలాంటి విషయాలలో విద్యావేత్తలు, ఉద్యమకర్తలు గట్టిగా ప్రశ్నించాలి.ఇలాంటి ఆలోచనా విధానాన్ని ఇలాంటి రాజకీయ వ్యూహాలను ప్రోత్సహించని పౌర సమాజం కూడా బలంగా నిర్మించబడినప్పుడే మన అడుగులు ప్రగతి విషయంలో వెనక్కి కాకుండా ముందుకు పడతాయి.

# బి.సి.కుల గణన మరోసారి అవకాశం

■ బి.సి.కుల గణన లో ఒకే కులం పేరుతో నమోదు కావాలి ■ రీ షెడ్యూల్ లో ఆరె కటికలు ఒకే పేరు చెప్పాలి ■ నామినేటెడ్ పదవులలో అవకాశం, కార్పొరేషన్,ఫేడరేషన్ల ఏర్పాటు కావాలి ■ రాజకీయంగా ఎదిగినప్పుడే సమస్యలకు అన్నింటికీ పరిష్కారం ■ చట్టసభల్లో ఆరె కటికలకు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది




డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
9290826988.

తెలంగాణ రాష్ట్రం లోని ఆరె కటికలు కటిక,ఆరె కటిక,ఆరె సూర్య వంశీ,సూర్యవంశీ,సారోళ్ళు,కలాల్, మరాఠీ,ఆరె మరాఠీ అంటూ వివిధ పేర్లతో చెలామణి అవుతున్నారు.బి.సి.కుల గణనలో ఆరె కటికలు వివిధ పేర్లతో నమోదు కావడం వల్ల ఆరె కటికల జనాభా లెక్కలు తెలియడం లేదు.ఈ నెల 16 నుంచి 26 వరకు బి.సి.కుల గణనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకే పేరుతో " ఆరె కటిక " పేరుతో నమోదు కావాలి.తెలంగాణ రాష్ట్రం లోని 33 జిల్లాలలో ప్రతి గ్రామంలో ఆరె కటికలు ఉన్నారు.ఆరె కటిక బస్తీలు ఉన్నాయి.కసాబ్ గల్లీ,కటిక వాడ,చాక్నావాడి,కటిక పల్లి,కటిక బస్తీలు ఈ విధంగా ఎన్నో ఉన్నాయి. జంటనగరాలలో గౌలిపురా, జియా గూడ, కాచిగూడ, బోయి గూడ లలో నాలుగు ప్రాంతాల్లో మేకల మండీ లు ఉన్నాయి.చుట్టు పక్కల ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఆరె కటికలు పెద్ద ఎత్తున నివసిస్తున్నారు. బి.సి.కుల గణనలో ఆరె కటికల జనాభా లక్ష జనాభా వరకే చూపడం ఆందోళన కరమైన విషయం.

**ఆరె కటికల జనాభా లెక్కలకు బి.సి.కుల గణన తోడ్పడుతుంది :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనలో ఆరె కటికల జనాభా తక్కువగా నమోదు కావడానికి వివిధ పేర్లతో నమోదు కావడమే. చాలామంది ఎన్యూమరేట్ లు ఆరె కటికల ఇండ్లకు రాలేదని ఆరె కటికల జనాభా ఎంత ఉందో ఎట్లా తెలుస్తుందని ఆరె కటికలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వానికి ఆరె కటికల జనాభా వివరాలు తెలియక చట్టసభలలో అవకాశం గాని, నామినేటెడ్ పదవులు గాని, కార్పొరేషన్, ఫెడరేషన్ ఏర్పాటు గాని చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యంగా రేవంత్ సర్కార్ బి.సి.కుల గణన చేసినప్పుడు ఆరె కటికలు ఎంతో సంతోషంగా ఉన్నప్పటికీ జనాభా లెక్కల విషయంలో మాత్రం న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరె కటికలకు నామినేటెడ్ పదవులలో అవకాశం, కార్పొరేషన్,ఫేడరేషన రేవంత్ సర్కార్ ఏర్పాటు చేస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలు రాజకీయంగా ఎదిగినప్పుడే అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు అన్నింటికీ పరిష్కారం లభిస్తుంది.ప్రత్యక్ష ఎన్నికలైన శాసన సభ, శాసన మండలి, పార్లమెంటు ఎన్నికల్లో కాకున్నా నామినేటెడ్ పదవులను తీసుకొని ఆరె కటికలు రాజకీయంగా అవకాశాల కోసం ప్రయత్నించాలి.అనేకమంది కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో ఉన్నప్పటికీ చట్టసభలలో ఇప్పటికీ అవకాశం రాకపోవడం, అవకాశాల కోసం ప్రయత్నించకపోవడంతో ఆరె కటికల సమస్యలు" ఎక్కడ వేసిన గొంగళి అక్కడే " అన్న చందంగా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలు వెనుక బడిన కులాల ( బి.సి) జాబితాలో " డి " (గ్రూప్ సీరియల్ నెంబర్ 2 లో ఉన్నారు.ఆరె కటికల ప్రధానమైన వృత్తులు " మాంసం ను విక్రయించడం " , " సారాయి " లను అమ్మడం.తెలంగాణ రాష్ట్రంలో ఆరె కటికలు దాదాపు 15 నుండి 20 లక్షల మంది వరకు ఉన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, సామాజికంగా చాలా వెనకబడి ఉన్నారు.

మన దేశానికి రాజ్యాంగము అమలు చేసి 75 సంవత్సరాలు గడిచి 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.రాజ్యాంగ ఫలాలు ఆరె కటికలకు దక్కలేవు.మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని 77 స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాము. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు చట్టసభల్లో ఆరె కటికలకు అవకాశం లభించలేదు. శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులలో తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించే అవకాశం ఆరె కటికలకు ఏ ఒక్కరికి దక్కలేదు.

ఉత్తరాది రాష్ట్రాల్లో ఆరె కటికలు ఖటిక్ అని పిలువబడుతూ 18 రాష్ట్రాలలో ఎస్.సి. జాబితాలో ఉన్నారు.

ఒకే దేశం, ఒకే రాజ్యాంగం,ఒకే చట్టం, ఒకే రిజర్వేషన్ అంటూ చెబుతున్నా నాయకులకు ఆరె కటికలు పడుతున్న ఇబ్బందులను, ఎదుర్కొంటున్న వివక్ష కన్పించక పోవడం ఆందోళన కరమైన విషయం. ఇటీవల జరిగిన లిక్కర్ టెండర్లలో ఆరె కటికలకు మద్యం దుకాణాలలో అవకాశం రాలేదు.ఒక్కొక్క టెండర్ కు రెండు లక్షల రూపాయలను నిర్ణయించారు.లాటరీలో రాకుంటే రెండు లక్షల రూపాయలు తిరిగి రావనే నిబంధనలు ఉండడం వల్ల ఆరె కటికలు ఆ టెండర్ లలో అధిక మొత్తాల్లో చెల్లించి పాల్గొనలేక పోయారు. ప్రతి కుల వృత్తి ఆ కులం వారే నిర్వహిస్తారు.ఆ వృత్తుల వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుంది.ఆరె కటికల వృత్తైన మద్యం విక్రయించడం బడాబాబులు, ధనికుల చేతుల్లోకి వెళ్ళిపోయింది.ఆరె కటికల ప్రధానమైన వృత్తి మాంసం విక్రయించడం.మాంసంను అమ్మేటప్పుడు ప్రత్యేకమైన భాషను వాడుతారు.ఆరె కటికల ఉదారస్వభావం వలన మాంసం అమ్మే వృత్తి లోకి ముస్లీం లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అందరూ రావడం జరిగింది.ఆరె కటికల రెండు వృత్తులు కోల్పోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో ఆరె కటికలు ఎస్సీ జాబితాలో ఉండడం వల్ల అనేక రాజకీయ అవకాశాలు వచ్చాయి.అనేకమంది ఆరె కటికలు శాసనసభ సభ్యులుగా, శాసనమండలి సభ్యులుగా, మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రులుగా తమ ప్రతిభను చాటుకుంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు చట్టసభల్లో అవకాశం రాలేదు.ఉన్నత ఉద్యోగాలైన ఐ.ఎ.ఎస్.,ఐ.పి.ఎస్ ఇంకా ఇతర ఉన్నతాధికారులు గా ఏ ఒక్కరికి అవకాశం రావడం లేదు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మాంసం దుకాణాలను మూసి వేసి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలలో, పోరాటాల లో చురుకుగా పాల్గొని లాఠీ దెబ్బలు తిని,జైళ్ళకు వెళ్ళారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం ( పది సంవత్సరాలు ) గడిచినా ఇప్పటికీ కనీసం నామినేటెడ్ పదవులలో ఏ ఒక్కరికి అవకాశం రాలేదు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నిజామాబాద్ జిల్లా లోని బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల సభలో తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలకు ఎస్సీ జాబితాలో చేర్చడానికి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపుతామని హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి హామీ చట్ట రూపం దాల్చలేకపోయింది.ఆరె కటికలకు అన్ క్లీన్ ప్రొఫెషన్ కింద ప్రత్యేక మైన హాస్టల్ సదుపాయాలు ఉండేవి.తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని జియగూడ, రాంనగర్ ఇంకా అనేక ప్రాంతాల్లో ఆరె కటికలకు ప్రత్యేక మైన హాస్టల్ లు ఉండేవి.అందులో చదివిన వారు చాలా మంది ఉపాధ్యాయులుగా, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.ఇప్పుడు ఆరె కటికల హాస్టల్ లను మూసి వేశారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ గురుకులాలను ప్రారంభించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది.ఎస్సీ, ఎస్టీ,బి.సి.మైనారిటీస్ లకు ప్రత్యేకమైన హాస్టల్ లను ఏర్పాటు చేసి తెలంగాణా రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఎన్నికల హామీ కె.జి.నుండి పి.జి.ఉచిత విద్యా కోసం ప్రత్యేకంగా నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రయివేటు బిల్డింగులలో గురుకులాలు ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో వచ్చే విద్యా సంవత్సరం 2025-26 నుంచి ఇంటిగ్రేటెడ్ రేసిడెన్షయల్ పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుంది.దానిలో భాగంగా ఆరె కటిక విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ రేసిడెన్షయల్ పాఠశాలలను ప్రారంభించాలని కోరుదాం!

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు కులాలకు కార్పొరేషన్ లను, ఫెడరేషన్ లను ఏర్పాటు చేసి కోట్ల రూపాయలను కేటాయించి వారికి తక్కువ శాతం వడ్డీతో లోన్లు ఇచ్చి ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అవకాశం కల్పిస్తున్నారు. ఆరె కటికలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి కనీసం 50 కోట్లు మంజూరు చేయాలని ఎప్పటి నుంచో కోరుతున్నా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప కార్పొరేషన్ గాని ఫెడరేషన్ గాని ఏర్పాటు చేయడం లేదు.

బి.సి ఆత్మగౌరవ భవనాలకు శాసన సభ, శాసన మండలి, పార్లమెంటు సభ్యులు ఉన్న కులాలకు ఎక్కువ నిధులు మంజూరు చేసి ఆత్మ గౌరవ భవనాలు పూర్తి చేశారు.ఆరె కటికలకు కేటాయించిన ఆత్మగౌరవ భవనాన్ని ఆరె కటిక ట్రస్ట్ కు కేటాయించిన నిధులు మంజూరు లో జాప్యం జరుగడం వలన మూడు అడుగుల ముందుకు ఆరు అడుగుల వెనుకకు పోతుంది.తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో గౌలిపుర, జియా గూడ, కాచిగూడ, బోయి గూడ లలో ఉన్న కమేళాలను ఆధునికరించాలని ఎన్నిసార్లు ప్రాతినిధ్యం వహించిన జి.హెచ్.ఎం.సి.అధికారులు, సంబంధిత అధికారులు నిర్లక్ష్య నిర్లిప్తత ధోరణి అవలంబించి స్తున్నారు.తెలంగాణ మిగతా ప్రాంతాలలో ఆరె కటికలకు విక్రయించే మాంసం దుకాణాలకు, మాంసం షాపులకు మున్సిపల్ అధికారులు డబ్బులను వసూలు చేస్తూ మిగతా కులాల వారు అమ్మే మాంసం షాపులకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఆధునిక కమేళాలు ఏర్పాటు చేసి ఆరె కటికలకు జీవనోపాధి కల్పించి శుభ్రమైన, పుష్టికరమైన ఆహారం అందించడానికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కటికలు రాజకీయం గా ఏ పార్టీ లో ఉన్నప్పటికీ అధికార, ప్రతిపక్ష పార్టీలు ప్రాంతీయ, జాతీయ పార్టీలు ఏ పార్టీ కుల బంధువులకు ఎక్కడ సీటు ఇచ్చిన మన జెండాలు పక్కన బెట్టి ఆరె కటికలకు అసెంబ్లీ, పార్లమెంటు కు ఎన్నికయేటట్లు చూడాల్సిన బాధ్యత అవసరం ఆవశ్యకత ఆరె కటికలకు ఎంతైనా ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 నుంచి చేపట్టనున్న బి.సి.కుల గణనకు మరోసారి అవకాశం ఇచ్చినందుకు ఆరె కటికలు అందరూ ఒకే పేరుతో నమోదు చేసుకొని ఆరె కటికల జనాభా వివరాలు తెలంగాణ వ్యాప్తంగా తెలియజేసే రాజకీయ ప్రయోజనాలను పొందాలి.నామినేటెడ్ పదవులు,ఆరె కటికలకు కార్పొరేషన్, ఫెడరేషన్ ఏర్పాటు చేసేటట్లు చూడాల్సిన బాధ్యత ఆరె కటిక నాయకులపై ఎంతైనా ఉంది.

# ధ్యానం మనోశాంతికి దివ్య ఔషధం

మానవులు ఆధునిక హైటెక్ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో చిక్కుకొని ఆందోళనకు ఒత్తిడికి గురవుతున్నారు. ఇలాంటి స్థితిలో మనిషికి ప్రశాంతతను చేకూర్చే ఆయుధం ధ్యానం. ధ్యానం మనసును శాంత పరిచి మనలో దాగివున్న అనంతమైన శక్తిని యుక్తిని గుర్తించడంలో సహాయపడే నైపుణ్యం. ధ్యానం చేయడం వల్ల మనసు ఆరోగ్యంగా ఉంటుంది. చిన్న పిల్లలకు ఇష్టం లేకపోయినా తల్లి వారికి పళ్లు తోముకోవడం నేర్పుతుంది. అలాగే ధ్యానం చేయడం మొదట్లోకష్ట మని పించిన తర్వాత ధ్యాన సాధన సులభమవుతుంది.ధ్యానం చేయడం వల్ల గతాన్ని మరిచిపోయి వర్ధమానంలో జీవించడానికి జీవితంలో ముందుకు సాగడానికి కావలిసిన సామర్థ్యాన్ని చేకూరుస్తుంది."నాకు ధ్యానం చేయడానికి సమయం లేదు. చేయాలని వుంది వీలుకావడం లేదు. ధ్యానం నేను చేయలేను " అని సాకులు చెబుతారు. ఇక్కడ "చెల్లని రూపాయికి గీత లెక్కువ .చాతగానోనికి మాటలెక్కువ" .అనే సామెత గుర్తుకొస్తుంది. నాకు శ్వాస తీసుకోవడానికి సమయం లేదని ఎవరు చెప్పరు.సంపూర్ణ ఆరోగ్యానికి యోగ' ధ్యానం 'ప్రాణాయామం ముఖ్యమైనవి. ఈ మూడు మానవున్ని అన్ని రకాల ఒత్తిడిల నుండి దూరంగాఉంచుతాయి. ధ్యానం ప్రపంచ దేశాల మధ్య సామరస్యం పెంచి యుద్ధాలు ప్రకృతి సంక్షోభాలనివారణలో బహుముఖ పాత్ర పోషిస్తుంది.ధ్యానం 'శాంతి 'కరుణ 'ఐక్యత 'పరోపకారం ' సహారం 'సహనం పెంచి పోషించడంలో శక్తివంత మైన సాధనం. పతి మతంలో ధ్యానానికి మూలాలు ఉన్నాయి.ప్రతి మతం ప్రేమ 'కరుణ శాంతి' సేవలను అందిస్తాయి. కాని కాలక్రమేణా వాటిని మరిచిపోయి మత సంఘర్షణలకు' హింసకు పాల్పడడం శోచనీయం. జీవితాన్ని నిలబెట్టేవి నిజమైన ఆధ్యాత్మిక విలువలే ధ్యానం వల్ల ఆధ్యాత్మిక ధార్మిక మానవీయ విలు వలు ఇనుమడిస్తాయి. ధ్యానం వల్ల వ్యక్తిలో సమాజంలో ఉత్సాహం ఉల్లాసం కలుగుతుంది.

సమాజంలో సామరస్యం' సంఘీభావం 'ఐక్యత 'సమతా మమత 'మానవ చైతన్యం కలిగించి స్థిరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి ధ్యానం గొప్పఆయుధం.ధ్యానం మనిషి శారీరక మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుంది.ధ్యానం వల్ల సమయ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచి అలసిన మనసుకు తక్షణమే శక్తిని అందిస్తుంది. ధ్యానం మానవులను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగనిరోధక శక్తిని రెట్టింపు చేస్తుంది.

ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే సామర్థ్యం ధ్యానానికి ఉందని గుర్తించింది. మానవ జీవితంలో సమాజంలో పెరుగుతున్న ఒత్తిడి 'హింస ఆందోళన 'క్షీణిస్తున్న సంబంధాలు 'విశ్వాసం నమ్మకం సమాజంలో పెంచుతుంది.ధ్యానం శాంతి' సామరస్యం ఆత్మను పరిపోషిస్తుంది . మనసుకు ప్రశాంతతను చేకూరుస్తుంది.ఆధునిక ప్రపంచ సవాళ్లకు పరిష్కారం చూపిస్తుంది.

ధ్యానం మానసిక ఒత్తిడి హింసను తగ్గిస్తుంది. సంఘర్షణలకు పరిష్కారం చూపిస్తుంది. సమాజంలో క్షీణిస్తున్న మానవీయ విలువలు విశ్వాసం 'పరస్పర సంబంధాలను మెరుగు పరుస్తుంది.ఆధునిక సాంకేతిక 'సామాజిక సమస్యలకు పరిష్కారం చూపుతుంది. ధ్యానం మనసుకు స్పష్టతను కలిగిస్తుంది. భావావేశాల నియంత్రణ జరిగి ధ్యానంతో ఆటుపోట్లను తట్టుకునేశక్తి పెరుగుతుంది . సామాజిక సామరస్యం పెంచి ఆత్రుత ఆందోళనను అదుపులో ఉంచేందుకు ధ్యానం దివ్య ఔషధం. ధ్యానంతో మెరుగైన మానసిక ఆరోగ్య జీవనశైలి ఏర్పడుతుంది.ధ్యానం సానుకూల మానసిక స్థితి ఆరోగ్యకరమైన నిద్ర శక్తిని పెంచుతుంది. చిత్తవైకల్యం తగ్గిస్తుంది. ధ్యానం ఆధునిక ప్రపంచ సవాళ్ళను పరిష్కరించే ఆయుధం.కఠిన పరిస్థితుల్లో మనిషిలో కరుణను సంఘీభావాన్ని పెంచి పరస్పరం ఇచ్చి పుచ్చుకునే మానసిక స్థితి ధ్యానం వల్ల మెరుగు పడుతుంది.



ధ్యానం బిమానవీయ విలువలు ధ్యానం మనిషి మనసుల్లో పేరుకుపోయిన బేధ భావాలను అధిగమించిమమత' మానవత్వం' శాంతి సహనం 'పరిమళించే విధంగా ధ్యానం ఉపయోగపడుతుంది.దేశాల మధ్య భౌగోళిక ప్రాంతీయ సమస్యల పరిష్కారానికి జాతుల మధ్యవున్న సంఘర్షణలు వివాదాలు రాజకీయ విబేధాలు అధిగమించి జాతుల మధ్య సంస్కృతి విశ్వాసాల పట్ల అవగాహన గౌరవం ఏర్పడడానికి కావలిసిన సమగ్రమైన పరిష్కారాన్ని ధ్యానం చూపిస్తుంది.కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలల్లో కళాశాలల్లో ధ్యానం యోగా ప్రాణాయామం పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థుల్లో చదువుల వల్ల కలిగే ఒత్తిడిని తగ్గించే తక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టాలి. యువతలో మనో నిబ్బరం ఆత్మస్థైర్యాన్ని పెంచి పోషించే అధ్యయనం అభ్యసనం ప్రక్రియను ప్రవేశ పెట్టాలి.యువతలోఆత్మస్థైర్యం పెంచి ఆత్మహత్యలను అరికట్టాలి.సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ ప్రణాళికలు అమలు చెయ్యాలి.ధ్యానంతో హింసా రహిత సమాజ నిర్మాణంలో పౌర సమాజం భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. సమాజం'.వ్యాపార 'వర్తక సంస్థలు 'కార్పొరేట్ కంపెనీలు సంస్థలు ' కంపెనీలలో పనిచేసే ఉద్యోగులకు యోగ' ధ్యానం' ప్రాణాయామం ప్రాక్టీస్ చేయడానికి ధ్యాన కేంద్రాలను 'కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి రోజు ఒక గంట ధ్యానం చేసే విధంగా పని గంటలు నిర్ణయించే విధి విధానాలు అమలు చేయాలి. ధ్యానం వల్ల ఉద్యో గుల్లో ఉత్పాదక సామర్థ్యం 'శ్రామిక సామర్థ్యం పెరిగి ఉత్పత్తి 'ఉత్పాదకత పెరుగుతుంది.సమాజంలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణ కొరకు ఊతంగా నిలిచే ధ్యానాన్ని ఐ'రా'స నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు ఉపకరించేట్లు దీర్ఘకాలిక వ్యూహాన్ని అమలు చెయ్యాలి. ధార్మిక సంస్థలు' స్వచ్ఛంధ సంస్థలు 'సామాజిక సేవా సంస్థలు ' మహిళా సంఘాలు ' యువత మీడియా ధ్యానం ప్రాధాన్యతను ఒక సామాజిక ఉద్యమంగా కొనసా గించడంలో క్రియా శీలక పాత్ర పోషించాలి. యోగకు అంతర్జాతీయ గుర్తింపులో ముందున్న భారత్ ధ్యానాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి మార్గదర్శిగా నిలిచి విశ్వ స్థాయి-లో మనోశాంతి వికాసంలో భారత్ విశ్వ గురువుగా ఎదుగాలని ఆశిద్దాం .

నేదునూరి కనకయ్య
9440245771

# బిజినెస్

## ఫిజిక్స్ వాలాలో చేరిన ఆనంద రామన్

హైదరాబాద్ – హైదరాబాద్లోని ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్లో తన విద్యా వనరులను బలోపేతం చేసుకునే లక్ష్యంతో విద్యా వేదిక ఫిజిక్స్వాలా ఆనంద రామన్ తో పాటు 25 మంది సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులను నియమించుకుంది. ఆనంద రామన్ విద్యార్థులకు రసాయన శాస్త్రాన్ని బోధించడంలో 20 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్నారు. హైదరాబాదులో జరిగిన ఒక వేడుక కార్యక్రమంలో ప్రకటించబడిన ఈ విస్తరణ, ఫిజిక్స్ వాలా ఎదుగుదల మరియు విద్యావిషయక వ్యూహానికి అనువుగా ఉంటుంది. ప్రస్తుతం, ఇప్పటికే నగరంలో మాదాపూర్, హబ్సిగూడ మరియు కూకట్పల్లిలో ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్ కేంద్రాలు నెలకొల్పబడి ఉన్నాయి. ఈ కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకుని, ఫిజిక్స్ వాలా చే ఒక ఫ్యాకల్టీ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది, ఇది ఫ్యాకల్టీ సభ్యులను సంఘటితం చేసి తీసుకు వచ్చి వారి విద్యావిషయక వ్యూహాలను సమన్వయం చేసు కొని అనువుగా చేయడానికి ఒక చోటకు చేర్చింది. హైదరాబాద్లోని వివిధ ఫిజిక్స్ వాలా విద్యా పీఠ్ కేం ద్రాలలో నమో దు కాబడిన విద్యార్థులకు విద్యను అంది చడంలో ఫిజిక్స్ వాలా యొక్క ధ్యేయాన్ని ఈ కార్యక్రమం ఎత్తి చూపింది.




## సిద్ధివినాయక బజాజ్లో చేతక్ 3501 & 3502 విడుదల




హైదరాబాద్ : ఆటోమోటివ్ పరిశ్రమలో సుప్రసిద్ధ సంస్థ, సిద్ధి వినాయక బజాజ్, ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చేతక్ 3501 & 3502 ను రసూల్పురా మెట్రో స్టేషన్ సమీపంలోని బేగంపేట చేతక్ సిఈసి షోరూమ్ లో ఆవిష్కరించింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి రీజినల్ మేనేజర్, కె.మంజునాథ్ గారు, చేతక్ డివిజన్ నుండి ఏరియా సేల్స్ మేనేజర్, ప్రవీణ్ పరదేశి మరియు మేనేజింగ్ డైరెక్టర్, కె.వి.బాబుల్ రెడ్డి సహా ప్రముఖులు హాజరయ్యారు. "మా వివేకవంతమైన కస్టమర్లకు చేతక్ 3501 & 3502 లను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము" అని మేనేజింగ్ డైరెక్టర్ కె వి బాబుల్ రెడ్డి అన్నారు. ఈ ఆవిష్కరణ ఎలక్ట్రిక్ స్కూటర్లలో అత్యుత్తమ నాణ్యత మరియు ఆవిష్కరణలను అందించడం, పట్టణ రవాణాలో స్థిరత్వాన్ని పెంపొందించడం అనే మా నిబద్ధతను నొక్కి చెబుతుంది" అని చెప్పారు.

## వోల్టాస్ బెకో మిక్సర్ గ్రైండర్ మరియు డ్రై ఐరన్




గృహోపకరణాల విభాగంలో ప్రముఖ పేరున్న వోల్టాస్ బెకో, స్మాల్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ విభాగంలో తన రెండు తాజా ఆవిష్కరణలైన మిక్సర్ గ్రైండర్ మరియు డ్రై ఐరన్ను ఇప్పుడు ఫ్లిప్కార్ట్లో ప్రత్యేకంగా ప్రారంభించినట్లు ప్రకటించడానికి ఉత్సాహంగా ఉంది. అత్యాధునిక సాంకేతికత మరియు కస్టమర్ సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన ఈ కొత్త ఉత్పత్తులు ఆధునిక వినియోగదారులకు ఇంటి అనుభవాన్ని మెరుగుపరుస్తాయని హామీ ఇస్తున్నాయి.వోల్టాస్ బెకో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జయంత్ బాలన్, ఫ్లిప్ కార్ట్లో వోల్టాస్ బెకో శక్తివంతమైన మిక్సర్ గ్రైండర్ మరియు డ్రై ఐరన్ను ప్రారంభించినట్లు ప్రకటించారు. "ఈ ఉత్పత్తులు నేటి వేగవంతమైన, ఆధునిక జీవనశైలి డిమాండ్లను తీర్చడానికి రూపొందించబడ్డాయి" . "అధిక పనితీరు, మన్నిక మరియు సౌలభ్యాన్ని నిర్ధారించడానికి మేము అత్యాధునిక లక్షణాలను చేర్చాము. అని ఆయన పేర్కొన్నారు".

## విశాల్ పర్సనల్ కేర్ కొనుగోలు చేసిన బజాజ్




భారతదేశంలోని వినియోగదారుల సంరక్షణ రంగంలో అగ్రగామిగా ఉన్న బజాజ్ కన్స్యూమర్ కేర్ లిమిటెడ్, బాగా స్థిరపడిన మరియు విశ్వసనీయమైన హెయిర్ అండ్ స్కిన్ కేర్ బ్రాండ్ అయిన బంజారాస్ యాజమాన్యంలోని సంస్థ విశాల్ పర్సనల్ కేర్ను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఫ్లాగ్షిప్ బజాజ్ ఆల్మండ్ డ్రాప్స్ బ్రాండ్ను కలిగి ఉన్న బజాజ్ కన్స్యూమర్ కేర్ బోర్డు సమావేశం తర్వాత ఈ ప్రకటన ఫిబ్రవరి 14, 2025న వచ్చింది. సహజ మరియు ఆయుర్వేద వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను పెంచుతూ, భారతీయ మార్కెట్ లలో తన పాదముద్రను విస్తరించేందుకు బజాజ్ కన్స్యూమర్ కేర్ దృష్టితో ఈ వ్యూహాత్మక చర్య సరిపోయింది. ఒప్పందం యొక్క నిబంధనల ప్రకారం, బజాజ్ కన్స్యూమర్ కేర్ రెండు దశల లావాదేవీలో కంపెనీలో 100% వాటాను కొనుగోలు చేస్తుంది, ఇది ప్రారంభ 49% వాటాతో ప్రారంభమవుతుంది, తర్వాత రెండవ విడతలో మిగిలిన 51%. అంచనా లావాదేవీ విలువ INR 120 కోట్లు, ఎంటర్ప్రైజ్ విలువ సుమారు రూ 108.3 కోట్లు. కొనుగోలుపై బజాజ్ కన్స్యూమర్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జైదీప్ నంది మాట్లాడుతూ, "విశాల్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ని కొనుగోలు చేయడం ఐదు దక్షిణాది మార్కెట్లలో బజాజ్ కన్స్యూమర్ కేర్ పాదముద్రను బలోపేతం చేయడంలో ఒక వ్యూహాత్మక అడుగు. మా పోర్ట్ ఫోలియోకు బంజారాలను జోడించడం వల్ల భారతదేశం అంతటా అభివృద్ధి చెందుతున్న వినియోగదారులకు సేవలందించే మా సామర్థ్యాన్ని పెంచుతుంది, అదే సమయంలో మరింత విస్తరణ కోసం మా ఉత్పత్తి శ్రేణిని కూడా పూర్తి చేస్తుంది." అని అన్నారు.

## వినోదం, స్పోర్ట్స్ స్ట్రీమింగ్ అనుభూతిని ఇచ్చే జియో హాట్స్టార్




వియాకాం, స్టార్ ఇండియా విలీనంతో ఇటీవల ఏర్పడిన జియో స్టార్ ప్రీమియం క్రీడలు, వినోదం, మరెన్నింటిలోనూ అగ్రగామిగా ఉన్న రెండు వేదికలు- జియో సినిమా, డిస్నీ- హాట్స్టార్ ను ఒక్కటి చేస్తూ ఇప్పుడు జియో హాట్ స్టార్ను ఆవిష్కరించింది. ఈ బ్రాండ్స్ ఒక్కటవడం ద్వారా విస్తృతమైన కంటెంట్, అత్యాధునిక ఫీచర్లు, భారీస్థాయిలో ప్రేక్షకులు, సబ్స్క్రైబర్లతో ప్రపంచవ్యాప్తంగా స్ట్రీమింగ్ పరిశ్రమలో ఒక అపూర్వమైన మైలురాయిగా నిలిచిపోనుంది. సుమారు 3 లక్షల గంటల వినోదం, క్రీడల అసమానమైన లైవ్ కవరేజ్, 50 కోట్లకు పైగా యూజర్లతో వినోదాన్ని పునర్నిర్వచిస్తూ ప్రేక్షకులకు Infinite Possibilities అందించేందుకు జియో హాట్ స్టార్సిద్ధంగా ఉంది. జియో హాట్ స్టార్ ఆవిష్కరణ సందర్భంగా జియోస్టార్ సిఈఓ కిరణ్ మణి మాట్లాడుతూ, "ప్రీమియం వినోదం భారతీయులందరికీ అందుబాటులో ఉండాలన్నది జియో హాట్ స్టార్ ప్రధాన లక్ష్యం. మా హామీతో ఇక వినోదమనేది ఒక ప్రత్యేక హక్కుగా కాకుండా అందరికీ అందుబాటులో ఉంటుంది. AI ఆధారిత సిఫార్సులను ఏకీకృతం చేస్తూ 19 కంటే ఎక్కువ భాషల్లో స్ట్రీమింగ్ అందిస్తూ కంటెంట్ను గతంలో ఎన్నడూ లేని రీతిలో మేము వ్యక్తిగతీకరిస్తున్నాము" అన్నారు.

## యానిమల్ ఛారిటీ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఇండియా మిషన్
# "జంతువుల కోసం మానవ ప్రపంచం"

యానిమల్ ఛారిటీ హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ ఇండియా ఈరోజు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగా జంతువుల కోసం శాశ్వతమైన మార్పును సృష్టించే లక్ష్యంలో స్పష్టతని నెలకొల్పడానికి హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్గా దాని పునఃప్రారంభం కోసం గ్లోబల్ ఇంటిగ్రేటెడ్ ప్రచారాన్ని ప్రకటించింది. అన్ని జంతువుల పట్ల దాని నిబద్ధతను హైలైట్ చేస్తూ ప్రపంచవ్యాప్తంగా 30 సంవత్సరాలకు పైగా మరియు భారతదేశంలో ఒక దశాబ్దానికి పైగా, హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ – గతంలో హ్యూమన్ సొసైటీ ఇంటర్నేషనల్ అని పిలువబడేది – జంతు హింస మరియు బాధలకు మూల కారణాలను పరిష్కరించడానికి పని చేసింది. దాని అంతర్జా తీయ సంస్థలను ఒక కొత్త పేరు మరియు లోగోతో ఏకం చేస్తోంది, ఇది దాని ప్రపంచ, అన్ని జంతువుల దృష్టిని తెలియజేస్తుంది. మా స్థాపించినప్పటి నుండి, మేము ప్రపంచ వ్యాప్తంగా ఉన్న జంతువులపై మా ప్రభావాన్ని పెంచడం కొనసాగించాము," అని హ్యూమన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ప్రెసిడెంట్ మరియు సి ఇ ఓ కిట్టి బ్లాక్ చెప్పారు.

"మా చారిత్రక ప్రయాణంలో ఈ ముఖ్యమైన తదుపరి దశ మా ప్రపంచ లక్ష్యం మరియు సాహసోపేతమైన పనిని స్పష్టంగా అర్థం చేసుకుంటుంది.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మా బృందాలు మరింత సన్నిహి తంగా కలిసి పని చేస్తున్నందున, ఇప్పుడు మన భాగస్వామ్య దృష్టిని ప్రతిబింబిస్తుంది."అని అన్నారు.

## డాక్టర్ ప్రసన్న మండవకు
## సిఐటిడి గ్లోబల్ ఎడ్యుకేషనల్ అండ్ ట్రేడ్ ప్రమోషన్ అవార్డు



హైదరాబాద్: హైదరాబాద్ సోమాజిగూడ లోని కత్రియా హోటల్ లో జరిగిన సిఐటిడి గ్లోబల్ ఎడ్యుకేషనల్ అండ్ ట్రేడ్ ప్రమోషన్ అవార్డ్స్ 2025లో సాంకేతికత ద్వారా విద్యపై ప్రభావం చూపడంలో మార్గదర్శకులుగా నిలిచిన ఆర్టస్ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న మండవకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డు లభించింది. "గౌరవ నీయులైన తెలంగాణ గవర్నర్ నుండి ఈ గుర్తింపు పొందడం నాకు చాలా గర్వంగా ఉంది. నాణ్యమైన విద్యను అందించడానికి మరియు అభ్యాసంలో ఆవిష్కరణలను పెంపొందించడానికి కట్టుబడి ఉన్న ఓర్టస్ ఇంటర్నేషనల్ స్కూల్లోని మా బృందం యొక్క అవిశ్రాంత ప్రయత్నాలకు ఈ అవార్డు నిదర్శనం, "అని అవార్డు అందుకున్న తర్వాత డాక్టర్ మండవ అన్నారు.

## కెఎల్ హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్లో ఫిన్ టెక్ వర్క్షాప్



హైదరాబాద్, 5 : ఇమార్టికస్ లెర్నింగ్ మరియు పిడబ్ల్యూసి సహకారంతో కెఎల్ హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్, "ఫిన్టెక్ ఆవిష్కరించబడింది: ధోరణులు, ఆవిష్కరణ & ప్రత్యక్ష పరిష్కారాలు" ("ఫిన్ టెక్ అన్వీల్డ్ : ట్రెండ్స్, ఇన్నోవేషన్ & లైవ్ సొల్యూషన్స్) అనే వర్క్షాప్ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో PwC నుండి విశిష్ట వక్తలు పాల్గొన్నారు, వీరిలో అసోసియేట్ డైరెక్టర్ శ్రీ రాఘవ్ అగర్వాల్, సీనియర్ కన్సల్టెంట్ శ్రీ విఘ్నేష్ వెంకటరామన్ మరియు అసోసియేట్ శ్రీ అర్థం కుమార్ జైన్ తో పాటుగా ఇమార్టికస్ లెర్నింగ్ డిగ్రీ ప్రోగ్రామ్ లెర్నింగ్ హెడ్ డాక్టర్ క్షమా శర్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ బిజినెస్ స్కూల్ , డైరెక్టర్ అకడమిక్స్ – డాక్టర్ గాజులపల్లి రాధాకృష్ణ, విద్యా అభ్యాసం మరియు పరిశ్రమ డిమాండ్ల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ఇటువంటి వర్క్ షాప్ ల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆయన మాట్లాడుతూ " ప్రపంచ ఆర్థిక పర్యావరణ వ్యవస్థను వేగంగా ఫిన్ టెక్ మారుస్తోంది మరియు ఇలాంటి వర్క్షాప్లు ఈ అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యాన్ని అన్వేషించటానికి అవసరమైన నైపుణ్యాలు మరియు పరిజ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేస్తాయి. పరిశ్రమ నిపుణులను కలువడం ద్వారా, తమను భవిష్యత్తు కోసం సిద్ధం చేసే పోటీతత్వాన్ని విద్యార్థులు పొందుతారు" అని అన్నారు.

## సువెన్ ఫార్మాస్యూటికల్స్ తృతీయ త్రైమాసికం ఫలితాలు

హైదరాబాద్ సువెన్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ , టెక్నాలజీ నేతృత్వంలోని గ్లోబల్ కాంట్రాక్ట్ డెవలప్మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ డిసెంబర్ 31, 2024తో ముగిసిన మూడవ త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఈరోజు తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రోఫార్మా విలీన ప్రాతిపదికన, కోహాన్స్తో పాటు, సువెన్ లో గతంలో తెలియజేసిన వృద్ధి అంచనాలకు అనుగుణంగా 40% వార్షిక ఆదాయ వృద్ధిని నివేదించింది. త్రైమాసికంలో స్థూల మార్జిన్లు 71.5% వద్ద ఉన్నాయి మరియు సర్దుబాటు చేయబడిన మార్జిన్లు 38.7% వద్ద ఉన్నాయి. ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వివేక్ శర్మ మాట్లాడుతూ "మేము ఊహించిన విధంగానే సువెన్ ఫార్మా 2025 తృతీయ త్రైమాసికంలో దాని వృద్ధి పథాన్ని పునరుద్ఘాటించిరు సముచిత సాంకేతిక ప్లాట్ఫారమ్లలో విస్తరణపై దృష్టి సారించాము. వేగవంతమైన అంతర్లీన మార్కెట్ వృద్ధితో ఏడిసిలు మరియు ఒలిగోన్యూక్లియోటైడ్లలో మా పెట్టుబడులు స్థిరమైన మధ్య మరియు దీర్ఘకాలిక వృద్ధికి మమ్మల్ని బాగా ఉంచుతాయి. "అధిక సిడిఎంఒ మరియు ప్రత్యేక సాంకేతిక వాటాతో మా $1 బిలియన్ ఆదాయ మార్గదర్శకత్వాన్ని అందించడానికి మేము సన్నద్ధమవుతున్నామని అన్నారు"

## భారత్ టెక్స్ 2025లో ట్రైడెంట్ ప్రతిష్టాత్మక ప్రణాళిక



ఫిబ్రవరి 15, 2025 – ప్రపంచ సమ్మేళనం మరియు గృహ వస్త్ర పరిశ్రమలో ప్రముఖ పేరున్న ట్రైడెంట్ గ్రూప్, 2027 నాటికి తన భారతదేశ వ్యాపారంలో మూడు రెట్లు వృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఈరోజు భారత్ టెక్స్ 2025లో ప్రతిష్టాత్మక ప్రణాళికలను ప్రకటించింది. ఈ దూకుడు వృద్ధికి 2025-26 లో 1000 కోట్ల మూలధన వ్యయ ప్రణాళిక ఆజ్యం పోసింది, దాని గృహ వస్త్రాలు, నూలు మరియు ఇంధన వ్యాపారాలలో స్థిరత్వం, ఆధునీకరణ మరియు ఆస్తి పెంపుపై దృష్టి సారించింది ట్రైడెంట్ గ్రూప్ ఛైర్మన్ పద్మశ్రీ డాక్టర్ రాజిందర్ గుప్తా తన దార్శనికతను పంచుకుంటూ, 'ట్రైడెంట్లో, ఆవిష్కరణ మరియు స్థిరత్వాన్ని ఏకీకృతం చేయడం ద్వారా వస్త్ర పరిశ్రమ యొక్క భవిష్యత్తును రూపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఆధునికీకరణ, విలువ సృష్టి మరియు ప్రపంచ విస్తరణపై మా అచంచల దృష్టి ద్వారా మా వృద్ధి నడుస్తుంది. భారత్ టెక్స్ 2025 అనేది వస్త్ర శక్తి కేంద్రంగా భారతదేశం యొక్క అపారమైన సామర్థ్యాన్ని హైలైట్ చేసే ఒక మైలురాయి కార్యక్రమం మరియు ఈ ప్రయాణానికి దోహదపడటం ట్రైడెంట్ గర్వంగా ఉంది. అధునాతన సాంకేతికత, స్థిరమైన పద్ధతులు మరియు మార్కెట్ ఆధారిత పరిష్కారాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా, మేము మా నాయకత్వ స్థానాన్ని బలోపేతం చేయడమే కాకుండా గృహ వస్త్ర పరిశ్రమలో శ్రేష్ఠత ప్రమాణాలను కూడా పునర్నిర్వచించుకుంటున్నామన్నారు.

## నాఫా ఇన్నోవేషన్స్ ప్రై.లి 78 మిలియన్ల డాలర్ల సమీకరణ




హైదరాబాద్, 14 ఫిబ్రవరి 2025: నాఫా ఇన్నోవేషన్స్ ప్రై.లి. భారతదేశపు ప్రముఖ వాయిస్ ఆధారిత చెల్లింపు మరియు వాణిజ్య పరిష్కారాల ప్రొవైడర్, దాని సిరీస్ B2 ఫండింగ్ రౌండ్లో రూ 674 కోట్ల పెట్టుబడిని ఆకర్షించింది. నిధులు ప్రాథమిక మరియు ద్వితీయ మూలధనం కలయిక మరియు వాల్యూ క్వెస్ట్ స్కేల్ ద్వారా నాయకత్వం వహిస్తుంది. రౌండ్ లో 50% పైగా కట్టుబడి ఉన్న ఫండ్ మరియు దాని సహ–పెట్టుబడిదారులు, ఐరన్ పిల్లర్, ఎలివేట్ ఇన్ ఫ్లెక్షన్ క్యాపిటల్ ఎల్ ఎల్ సి. ఇప్పటికే ఉన్న ఇన్వెస్టర్ ఎలివేట్ ఇన్నోవేషన్ పార్ట్నర్స్ ఎల్ఎల్సి కూడా ఈ రౌండ్ లో పాల్గొంటోంది. ఈ పెట్టుబడి వినియోగదారుల చెల్లింపు అనుభవాలను పునరుద్ధరించడానికి మరియు దాని ప్రపంచ విస్తరణను వేగవంతం చేయడానికి Tటోన్ట్యాగ్ని అనుమతిస్తుంది. వాల్యూక్వెస్ట్లో ప్రైవేట్ ఈక్విటీ ఎండి & హెడ్ పుష్కర్ జౌహరి ఇలా వ్యాఖ్యానించారు, "భారతదేశం యొక్క డిజిటల్ చెల్లింపు ల్యాండ్ స్కేప్ వేగంగా అభివృద్ధి చెందుతోంది మరియు టోన్ ట్యాగ్ తో భాగస్వామ్యం చేయడానికి మేము సంతోషిస్తున్నాము. టోన్ట్యాగ్ యొక్క వినూత్న వాయిస్–ఆధారిత సాంకేతికతతో పాటు రెగ్యులేటరీ మరియు కస్టమర్ ధ్రువీకరణ స్థానాలు మార్కెట్ అవకాశాన్ని సంగ్రహించడానికి బాగా ఉపయోగపడతాయి. వాల్యూక్వెస్ట్లో, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించుకునే మరియు ఆఫర్లను వాణిజ్యీకరించే బ్యాకింగ్ కంపెనీలను మేము ఇష్టపడతామన్నారు.

## 17 నుంచి అంతర్జాతీయ టెంపుల్స్ కన్వెన్షన్ & ఎక్స్ పో 2025

ఆలయ పరిపాలన మరియు నిర్వహణలకు అంకితమైన ప్రపంచంలో అతి పెద్ద సదస్సుగా పేరు పొందిన అంతర్జాతీయ టెంపుల్స్ కన్వెన్షన్ & ఎక్స్ పో 2025 కోసం ఒక గొప్ప సహకారంలో భాగంగా, శ్రీ మందిర్, భారతదేశపు ప్రముఖ భక్తి సాంకేతిక ప్లాట్ ఫాం అధికారిక టెంపుల్ టెక్నాలజీ భాగస్వామిగా పేర్కొనబడింది. అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో టెంపుల్ కనక్ట్ ద్వారా నిర్వహించబడే అంతర్జాతీయ టెంపుల్స్ కన్వెన్షన్ & ఎక్స్ పో , ఫిబ్రవరి 17 నుండి 19 వరకు తిరుపతిలో ఆషా కన్వెన్షన్స్ లో 58 దేశాల నుండి 1581కి పైగా భక్తి సంస్థల నుండి వచ్చే మిశ్రమ లేదా హైబ్రిడ్ భాగస్వామ్యాన్ని వీక్షించనుంది. 'దేవాలయాల మహా కుంభ్'గా వర్ణించబడిన ఈ కార్యక్రమం 111+ వక్తలు, 15+ వర్క్ షాప్స్ మరియు విజ్ఞాన సమావేశాలు మరియు 60+ స్టాల్స్ ను చూపిస్తుంది, డిజిటల్ పరివర్తన, సుస్థిరత మరియు పురోగమ ఆలయ నిర్వహణ పై ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరిస్తుంది. రూ. 6 లక్షల కోట్లకి పైగా ఆలయ ఆర్థిక వ్యవస్థ భారతదేశంలో ఆధ్యాత్మిక పర్యాటకం మరియు ధార్మిక ప్రయమోగానికి గణనీయంగా ప్రోత్సహిస్తోంది. ITCX 2025 ఈ వ్యవస్థ కోసం ఒక ప్రేరణగా పని చేస్తుంది, ఆలయ నాయకులు, విధాన నిర్ణయదారులు మరియు పరిశ్రమ నిపుణుల మధ్య అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సదస్సు పెరుగుతున్న డిమాండ్ ను నెరవేర్చడానికి ఆలయ కార్యక్రమాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకు రావడానికి మరియు ఆధునికీకరణ చేసే లక్ష్యాన్ని కలిగి ఉంది. భక్తి అనుభవాలను మెరుగుపరచడానికి ఆలయ నిధులు, సుస్థిరమైన శక్తి పద్ధతులు, ప్రజా నియంత్రణ ఆవిష్కరణలు, మరియు డిజిటల్ సాధనాలు కోసం కీలకమైన చర్చలు AI–నిర్వహించే ఆలయ నిర్వహణ, ఫిన్ టెక్ సొల్యూషన్స్ కేంద్రీయంగా ఉంటాయి. ఈ కార్యక్రమం సుమారు రూ. 20,000 కోట్ల విలువ గల మతపరమైన ప్రయాణ మార్కెట్ ను శక్తివంతం చేయడంలో గణనీయమైన మైలురాయిగా ఉంటుంది. ఈ ఏడాది సదస్సులో భారతదేశంలో అత్యంత గౌరవప్రదమైన ఆలయాలైన తిరుమల వెంకటేశ్వర టెంపుల్, కాశీ విశ్వనాథ్, షిరిడి సాయిబాబా ఆలయం, సిద్ధి వినాయక ఆలయం, మహాకాళేశ్వర్ జ్యోతిర్లింగ మరియు పద్మనాభస్వామి ఆలయం సహా పాల్గొంటాయి.




## విశాల్ పర్సనల్ కేర్ కొనుగోలు చేసిన బజాస్

భారతదేశంలోని వినియోగదారుల సంరక్షణ రంగంలో అగ్రగామిగా ఉన్న బజాజ్ కన్స్యూమర్ కేర్ లిమిటెడ్, బాగా స్థిరపడిన మరియు విశ్వసనీయమైన హెయిర్ అండ్ స్కిన్ కేర్ బ్రాండ్ అయిన బంజారాస్ యాజమాన్యంలోని సంస్థ విశాల్ పర్సనల్ కేర్ను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఫ్లాగ్షిప్ బజాజ్ ఆల్మండ్ డ్రాప్స్ బ్రాండ్ను కలిగి ఉన్న బజాజ్ కన్స్యూమర్ కేర్ బోర్డు సమావేశం తర్వాత ఈ ప్రకటన ఫిబ్రవరి 14, 2025న వచ్చింది. సహజ మరియు ఆయుర్వేద వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్ను పెంచుతూ, భారతీయ మార్కెట్ లలో తన పాదముద్రను విస్తరించేందుకు బజాజ్ కన్స్యూమర్ కేర్ దృష్టితో ఈ వ్యూహాత్మక చర్య సరిపోయింది. ఒప్పందం యొక్క నిబంధనల ప్రకారం, బజాజ్ కన్స్యూమర్ కేర్ రెండు దశల లావాదేవీలో కంపెనీలో 100% వాటాను కొనుగోలు చేస్తుంది, ఇది ప్రారంభ 49% వాటాతో ప్రారంభమవుతుంది, తర్వాత రెండవ విడతలో మిగిలిన 51%. అంచనా లావాదేవీ విలువ INR 120 కోట్లు, ఎంటర్ప్రైజ్ విలువ సుమారు రూ 108.3 కోట్లు. కొనుగోలుపై బజాజ్ కన్స్యూమర్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జైదీప్ నంది మాట్లాడుతూ, "విశాల్ పర్సనల్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ని కొనుగోలు చేయడం ఐదు దక్షిణాది మార్కెట్లలో బజాజ్ కన్స్యూమర్ కేర్ పాదముద్రను బలోపేతం చేయడంలో ఒక వ్యూహాత్మక అడుగు. మా పోర్ట్ ఫోలియోకు బంజారాలను జోడించడం వల్ల భారతదేశం అంతటా అభివృద్ధి చెందుతున్న వినియోగదారులకు సేవలందించే మా సామర్థ్యాన్ని పెంచుతుంది, అదే సమయంలో మరింత విస్తరణ కోసం మా ఉత్పత్తి శ్రేణిని కూడా పూర్తి చేస్తుంది." అని అన్నారు.




## ఆసియా పసిఫిక్లో మారియట్ ఇంటర్నేషనల్ విస్తరణ

మారియట్ ఇంటర్నేషనల్, ఇంక్. (ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా మినహా బలమైన వృద్ధిని మరో సంవత్సరం ప్రకటించింది, 11 మార్కెట్లలో రికార్డు స్థాయిలో 109 ఒప్పందాలపై సంతకం చేసింది, ఈ ప్రాంతం యొక్క అభివృద్ధి పైప్ లైన్ కు 21,439 గదులను అందించింది. కంపెనీ తన పోర్ట్ ఫోలియోను మార్కెట్ విభాగాల్లో విస్తరించడం కొనసాగిస్తోంది, మిడ్స్కేల్ సెగ్మెంట్లో తన అరంగేట్రం మరియు దాని లగ్జరీ పోర్ట్ఫోలియో విస్తరణతో సహా, ఈ ప్రాంతం యొక్క అభివృద్ధి చెందుతున్న హాస్పిటాలిటీ ల్యాండ్స్కేప్లో మారియట్ ఆధిక్యాన్ని బలోపేతం చేస్తుంది. 2024లో, షెరటాన్ ఒసాకా ఉమెడా ద్వారా ఫోర్ పాయింట్స్ ఫ్లెక్స్ను ప్రారంభించడంతో బ్రాండ్ తన అధికారిక అరంగేట్రం మరియు జపాన్ లో కంపెనీ 100వ ఆస్తిని జరుపుకుంది. "మారియట్ తన ఉనికిని విస్తరింపజేయడం కొనసాగిస్తున్నందున, ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్ ను తీర్చడానికి మా బెస్ట్-ఇన్-క్లాస్ బ్రాండ్ లు మరియు మరపురాని అనుభవాల పోర్ట్ఫోలియోను విస్తృతం చేయడం కొనసాగించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని చైనా, మారియట్ ఇంటర్నేషనల్ మినహా ఆసియా పసిఫిక్ చీఫ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ షాన్ హిల్ అన్నారు. "మా ఆఫర్ లను మెరుగుపరచడం మరియు కొత్త మార్కెట్లలోకి ప్రవేశించడం ద్వారా, మేము యజమానులు, ఫ్రాంఛైజీలు మరియు డెవలపర్లకు ఎక్కువ విలువను అందించడమే కాకుండా, నేటి ప్రయాణీకుల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా – అన్ని బస ప్రయోజనాలు మరియు అనుభవాలకు అనుగుణంగా మారడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.



## 'మేరీ పాలసీ మేరే హాథ్' క్యాంపెయిన్కి ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ మద్దతు

ముంబై: సాధారణ బీమా కంపెనీ దిగ్గజాల్లో ఒకటైన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్ బీవై) కింద ఇంటి వద్దకే పాలసీల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 'మేరీ పాలసీ మేరే హాథ్' ప్రచార కార్యక్రమానికి సంబంధించి కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖతో చేతులు కలిపింది. 2025 ఫిబ్రవరి 1 నుంచి మార్చి 15 వరకు నిర్వహించబడే ఈ ప్రచార కార్యక్రమమనేది రైతులకు వారి ఇంటి ముంగిట్లోనే భౌతికంగా పాలసీ పత్రాలను అందజేసేందుకు, అలాగే వారిలో పంట బీమా ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు మరియు నిరాటంకమైన పంట బీమా అనుభూతిని అందించేందుకు ఉద్దేశించబడినది. "మేరీ పాలసీ మేరే హాథ్" క్యాంపెయిన్ అనేది పారదర్శకతను పెంపొందించేందుకు ఉద్దేశించబడినది "పీఎంఎఫ్బీవై కింద పంట బీమా ప్రయోజనాలు సులభతరంగా అందేలా దేశ రైతాంగానికి సాధికారత కల్పించేందుకు ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కట్టుబడి ఉంది. భద్రతా కవచాన్ని ఏర్పాటు చేసి, ఆర్థిక భద్రత మరియు నిశ్చింతను అందించడం ద్వారా రైతులకు ఎదురయ్యే రిస్కులను అధిగమించడంలో వారికి తోడ్పాటు అందించే విధంగా పీఎంఎఫ్బీవై ఉంటోంది. 'మేరీ పాలసీ మేరే హాథ్' క్యాంపెయిన్లో భాగంగా స్థానిక అడ్మినిస్ట్రేషన్లు, భాగస్వాములు, రైతాంగంతో కలిసి పని చేయడమనేది పాలసీల పంపిణీ ప్రక్రియను నిరాటంకంగా, సమర్ధవంతంగా, ప్రభావవంతంగా నిర్వహించడంలో మా నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది" అని ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ మరియు సీఈవో Mr. నవీన్ చంద్ర ఝా తెలిపారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
16 ఫిబ్రవరి 2025


## హైడ్రోజన్ బెలూన్ పేలి మంటలు.. నేపాల్ ఉప ప్రధాని పాడెల్ కు గాయాలు



ఢాకా: నేపాల్ ఉప ప్రధాని బిష్ణు పౌడెల్ పోఖరా మెట్రోపాలిటన్ మేయర్ ధనరాజ్ ఆచార్య శనివారం జరిగిన ఒక స్పోర్ట్స్ ఈవెంట్లో గాయపడ్డారు. హైడ్రోజన్ బెలూన్ పేలి మంటలు చెలరేగడంతో వారికి కాలిన గాయాలయ్యాయి. దాంతో ఇద్దరినీ హుటాహుటిన హెలికాప్టర్ లో ఖాట్మండుకు తరలించారు. టూరిజం ఇయర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఓ స్పోర్ట్స్ ఈవెంట్లో పాల్గొన్నప్పుడు ఈ ప్రమాదం జరిగింది.స్పోర్ట్స్ ఈవెంట్ జరుగుతుండగా హైడ్రోజన్ తో నింపిన బెలూన్ పేలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని, దాంతో వేదికపై ఉన్న బిష్ణు పౌడెల్, ధన్రాజ్ ఆచార్య గాయపడ్డారని నేపాల్ మీడియా పేర్కొంది. దాంతో చికిత్స కోసం వారిని ఖాట్మండు తరలించినట్టు కాస్కి జిల్లా ఎస్పీ శ్యామ్ నాథ్ ఓలియా తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను పలువురు సోషల్ మీడియాలో షేర్ చేశారు.ఈ ఘటనలో పౌడెల్ చేతులు, ముఖానికి గాయాలైనట్టు ఆయన ప్రెస్ అడ్వయిజర్ భువన్ కేసీ తెలిపారు. ఆచార్యకు సైతం పలు గాయాలైనట్టు చెప్పారు. కాగా పౌడెల్ నేపాల్ ఉప ప్రధానిగా ఉండటంతోపాటు దేశ ఆర్థికమంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు.

## ఎంసీడీ మేయర్ ఎన్నికల వేళ కేజ్రీవాల్‌కు గట్టి దెబ్బ

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల అధికారం కోల్పోయిన అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కి మరో గట్టి దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బీజేపీ లో శనివారంనాడు చేరారు. ఏప్రిల్‌లో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ మేయర్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఈ పరిణామం ఆప్‌కు శరాఘాతమే అవుతుంది. బీజేపీ విజయావకాశాలు మరింత మెరుగపడతాయి.ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్‌దేవ్ సమక్షంలో ఆప్ కౌన్సిలర్లు అనిత బసోయ (ఆండ్రూస్ గంజ్), నిఖిల్ చాప్రాన (హరి నగర్), ధర్మవీర్ (ఆర్కే పురం) ఆ పార్టీలో చేరారు. అనంతరం సచ్‌దేవ మీడియాతో మాట్లాడుతూ, కేంద్రం, అసెంబ్లీ, మున్సిపల్ స్థాయిల్లో ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పడనుందని, మోదీ 'వికసిత్ భారత్' భారత్ లక్ష్యసాధనలో భాగంగా ఢిల్లీ అభివృద్ధికి ఇదే సరైన తరుణమని అన్నారు. ఢిల్లీని క్లీన్ అండ్ బ్యూటిఫుల్ సిటీగా మార్చేందుకు కౌన్సిలర్లు బీజేపీలో చేరారని చెప్పారు.

# ఏఐపై మోదీ చర్యలు మాటలకే పరిమితం

● కొత్త సాంకేతికతను రూపకల్పనలో భారత్‌కు బలమైన పునాది అవసరం ● కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ కృత్రిమమేధ సాంకేతికతను అందిపుచ్చుకోవడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. డ్రోన్ టెక్నాలజీని వివరిస్తూ ఆయన ఎక్స్ వేదికగా ఓ వీడియోను విడుదల చేశారు. ఈసందర్భంగా కొత్త సాంకేతికతను రూపొందించడానికి మనకు బలమైన పునాది కావాలని ఆయన పేర్కొన్నారు.

'డ్రోన్ లు యుద్ధరంగంలో విప్లవాత్మక మార్పులు చేశాయి. బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్ లు జత చేయడంతో యుద్ధభూమిలో కమ్యూనికేట్ అవుతున్నాయి. అయితే, ఇది కేవలం ఒక సాంకేతికత కాదు. బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు. దురదృష్టవశాత్తూ ప్రధాని మోదీ ఈ విషయాన్ని గ్రహించడంలో విఫలమయ్యారు. ఆయన ఏఐపై టెలీప్రాంప్టర్లో ప్రసంగాలు చేసుకుంటూ ఉంటే.. మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికతను సృష్టించి రాటుదేలుతున్నాయి. సాంకేతికతను రూపొందించడానికి మనకు ఒక బలమైన పునాది కావాలి. వట్టి మాటలు కాదు' అని రాహుల్ విమర్శించారు.

ఇక, డ్రోన్ ఉత్పత్తిలో చైనా పురోగతిని ఉదాహరణగా చూపుతూ.. భారత్ కు స్పష్టమైన వ్యూహం అవసరమని రాహుల్ నొక్కి చెప్పారు. మన దేశంలో అపారమైన ప్రతిభ కలిగిన ఇంజినీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో విఫలమవుతున్నామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు దేశాన్ని ముందుకు నడిపేందుకు దృఢమైన పారిశ్రామిక నైపుణ్యం అవసరమన్నారు.

ఇదిలాఉండగా.. ఇటీవల ఫ్రాన్స్ పర్యటనకు వెళ్లిన మోదీ.. ఏఐ యాక్షన్ సమ్మిట్ కు అధ్యక్షుడు మెక్రాన్ తో కలిసి అధ్యక్షత వహించిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏఐ తో ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలను కొట్టిపారేశారు. టెక్నాలజీ వల్ల పని అదృశ్యం కాదని, అది తన రూపాన్ని మార్చుకుంటుందని, కొత్తతరహా ఉద్యోగాలు పుట్టుకొస్తాయని చరిత్ర చెబుతోందన్నారు.

# ఇండియా కూటమి కొనసాగాలి

● రాహుల్ గాంధీయే దానికి లీడర్ కావాలి.. ● సీ-ఓటర్ సర్వేలో వెల్లడి..

న్యూఢిల్లీః ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు ``ఇండియన్ నేషనల్ డెవలప్మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ ``పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు.


దాదాపు 11 ఏళ్లుగా దేశాన్ని అప్రతిహతంగా పరిపాలిస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు ``ఇండియన్ నేషనల్ డెవలప్ మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ `` పేరతో జట్టు కట్టిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీయేకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం సాధ్యం కాలేదు. అయితే చెప్పుకోదగిన స్థాయిలో సీట్లను సాధించగలిగాయి. ఇండియా కూటమిలోని వివిధ పార్టీల మధ్య లుకలుకలు నెలకొన్నా.. ఎన్డీయేను నిలువరించడానికి కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇండియా టుడే - సీ ఓటర్ సంయుక్తంగా ``మూడ్ ఆఫ్ ది నేషన్`` సర్వేను నిర్వహించాయి. ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ మధ్యన 1,25,123 మంది ఓటర్లను ఈ సర్వేలో భాగంగా ప్రశ్నించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26 శాతం మంది ఆ అలయెన్స్ అనవసరం అని భావించారు. ఇక, ఈ ఇండియా కూటమికి రాహుల్ గాంధీ (Rahul Gandhi) నాయకత్వం వహించాలని అత్యధికంగా 24 శాతం మంది కోరుతున్నారు.

ఇండియా కూటమికి నాయకురాలిగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఉండాలని 14 శాతం మంది పేర్కొన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ (9 శాతం), సమాజ్వాదీ పార్ట్ బాస్ అఖిలేష్ యాదవ్ (6 శాతం) ఉన్నారు. అలాగే సర్వే ప్రకారం.. ఇప్పటికిప్పుడు లోక్సభ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 343 సీట్లు (2024 ఎన్నికల్లో 292) వస్తాయని, ఇండియా కూటమికి 188 సీట్లు (2024 ఎన్నికల్లో 232 సీట్లు) వస్తాయని అంచనా వేశారు.

# ఢిల్లీ సిఎం ఎవరు? వీడని సస్పెన్స్

● ముఖ్యమంత్రి నిర్ణయంపై బీజేపీ మల్లగుల్లాలు
● సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని నిలబెట్టుకోవడమే కమలనాథుల లక్ష్యం



న్యూఢిల్లీః దేశ రాజధాని ఢిల్లీలో 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తరువాత భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో కమలం పార్టీ నాయకులు తొందరపాటు పనికి రాదని భావిస్తున్నారు. ఇందుకు గత అనుభవాలతో పాటు ప్రస్తుత సామాజిక పరిస్థితులు కారణాలను వారు పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ కొన్ని సర్ప్రైజ్లను ప్రకటించనున్నట్లు సంకేతాలు వస్తున్నాయి.

ఢిల్లీకి 1991లో పాక్షిక రాష్ట్ర హోదా లభించింది. 1993 సంవత్సరంలో ఢిల్లీలో తొలిసారి పూర్తి స్థాయి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే.. ఆ అయిదేళ్ల కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, పరిస్థితులు, ప్రజల అసంతృప్తి కారణంగా ముగ్గురు ముఖ్యమంత్రులు.. మదన్ లాల్ ఖురానా, షాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ లను మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత బీజేపీ అధికారం కోల్పోయి.. మళ్లీ ఇన్నేళ్లు ఎన్నికల్లో విజయం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. ఇప్పుడు, సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవడమే లక్ష్యంగా బీజేపీ పెట్టుకుంది.

**సిఎం ఎంపిక విషయంలో బిజేపీ అధిష్ఠానం అనూహ్య నిర్ణయాలు**

ఇటీవల గెలిచిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల అంచనాలను కూడా మించిపోయాయి. మధ్యప్రదేశ్కు మోహన్ యాదవ్, రాజస్థాన్ కు భజన్ లాల్ శర్మ, ఛత్తీస్గఢ్కు విష్ణుదేవ్ సాయ్లను ఎంపిక చేయడం ఇందుకు నిదర్శనం. ఇందులో, రాజస్థాన్ విషయంలో తొలిసారిగా ఎమ్మెల్యేగా నెగ్గిన భజన్ లాల్కు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విషయంలో కూడా ఇలాంటి సర్ప్రైజ్ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

**బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సేమ్ ఫార్ములా రిపీట్**

ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ ముఖ్యమంత్రుల ఫార్ములాను బీజేపీ అనుసరిస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్లలో ఇదే పద్ధతిని అవలంభిస్తోంది. అలాగే, ఢిల్లీని బీజేపీ మినీ ఇండియాగా భావిస్తోంది. బీజేపీ విజయంలో సిక్కులు, పూర్వాంచలీ, పంజాబీలు, ఉత్తరాఖండీ, వైశ్యాస్, జాట్ వంటి అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం వహించారని పార్టీ నాయకులు భావిస్తున్నారు. కాబట్టి, డిప్యూటీ ముఖ్యమంత్రుల ఎంపికలో కూడా సామాజిక సమీకరణను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని బీజేపీ భావిస్తోంది.

**సిఎం రేసులో ఉన్నది వీరే..**

ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ఈ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ బీజేపీ మాజీ అధ్యక్షులు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయలతో పాటు సీనియర్ నేతలు పవన్ శర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, అశిష్ సూద్, మహిళా నేతలు శిఖా రాయ్, రేఖా గుప్తా పేర్లు కూడా ప్రస్తావనలో ఉన్నాయి. ఇక, కొత్తగా ఎమ్మెల్యేలుగా నెగ్గిన కర్నైల్ సింగ్, రాజ్ కుమార్ భాటియా పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయని పార్టీ వర్గాలు తెలుపుతున్నాయి. అలాగే.. హ్యాట్రిక్ ఎంపీ మనోజ్ కుమార్ తివారీ (సింగర్), కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా పేర్లను కూడా బీజేపీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో బీజేపీ జాతీయ నాయకత్వం ఇప్పటికే ఢిల్లీ బీజేపీ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. ముఖ్యమంత్రి రేసుతో పాటు కేబినెట్ కోసం పలువురి పేర్లతో కూడిన జాబితాను పరిశీలిస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీది అవినీతి ప్రభుత్వంగా పేర్కొంటూ బీజేపీ ప్రచారం చేస్తూ కేజ్రీవాల్ బృందాన్ని గద్దె దించింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికలో కుల సమీకరణతో పాటు 'క్లీన్ ఇమేజ్'ను కూడా పరిగణనలోకి తీసుకుంటోందని సమాచారం. బీజేపీ అగ్రనేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన నుంచి రాగానే బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ఈ అంశంపై చర్చించనున్నారు. అలాగే సోమవారం లేదా మంగళవారం బీజేపీ సమావేశం జరగనుంది. ఆ సమావేశం తర్వాత ముఖ్యమంత్రి ఎంపికపై స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ నెల 19 లేదా 20వ తేదీన ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు సమాచారం.

## 'శీష్‌మహల్' పై విచారణకు కేంద్రం ఆదేశం



ఢిల్లీ: దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ చేపట్టిన శీష్‌మహల్ (సీఎం అధికారిక నివాసం) పునరుద్ధరణలో భారీ అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణకు కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై కేంద్ర ప్రజాపనుల విభాగం వాస్తవ నివేదికను సమర్పించిన నేపథ్యంలో ఫిబ్రవరి 13న ఈ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ఫ్లాగ్ స్టాఫ్ బంగ్లాను పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం సీపీడబ్ల్యూడీని ఆదేశించింది.

అధికారిక నివాసానికి పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాసవంతమైన శీష్ మహల్ ను విస్తరించారని దిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్దేవా సోమవారం ఆరోపించారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. దేశ రాజధానిలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక నూతన ముఖ్యమంత్రి శీష్ మహల్ లో ఉండబోరని పేర్కొన్నారు.

దిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్‌మహల్ (అద్దాల మేడ)'గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్టా మార్చుకున్నారని విమర్శించింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీశాయి. భాజపాకు విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని భాజపా యోచిస్తున్నట్లు సమాచారం.

## కుంభమేళాను పొడిగించండి..


### యోగి సర్కార్‌ను కోరిన అఖిలేష్



లక్నో: ప్రయాగ్రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాను మరికొద్ది రోజులు పొడిగించాలని సమాజ్ వాదీ పార్టీ (SP) చీఫ్ అఖిలేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని శనివారం కోరారు. లక్షలాది మంది భక్త జనం పోటెత్తుతుండటం, ఎలాగైనా కుంభ్ మేళాలో పాల్గొనాలనే ఆశతో వేలాది మంది రోడ్లపైనే నిరీక్షిస్తుండటంతో అఖిలేష్ ఈ విజ్ఞప్తి చేశారు. గతంలో మహాకుంభ్, కుంభ్ మేళాలు 75 రోజుల పాటు నడిచేవని, ఇప్పుడు కుంభ్మేళాకు నిర్దేశించిన రోజులు తక్కువగా ఉన్నాయని ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి మరో షాక్..

### చత్తీస్‌గడ్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్




రాయ్పూర్ ఛత్తీస్గఢ్‌లో కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్ తగిలింది. రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు కైవసం చేసుకున్న బీజేపీ మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటింది. ఛత్తీస్గఢ్లోని 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 49 మున్సిపల్ కౌన్సిల్లు, 114 నగర పంచాయతీలకు ఇటీవల పోలింగ్ జరగగా శనివారం ఫలితాలు వెలువడ్డాయి. దీనిలో 10 మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకుంది. ఇందులో కాంగ్రెస్ ఒక్క మేయర్ సీటునూ గెలుచుకోలేదు. అలాగే 49 మున్సిపల్ కౌన్సిల్లకుగాను బీజేపీ 35, కాంగ్రెస్ 8 స్థానాలను గెలుచుకుంది. ఒక మున్సిపల్ కౌన్సిల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (Aap) చైర్పర్సన్ పదవిని సొంతం చేసుకుంది. అంతేగాక నగర పంచాయతీల్లోనూ బీజేపీ సత్తా చాటింది. 81 నగర పంచాయతీ సీట్లలో గెలుపొందింది. ఇందులో కాంగ్రెస్ 22 మాత్రమే గెలుచుకుంది.

**చారిత్రాత్మక విజయం: సీఎం విష్ణుదేవ్‌సాయి**

మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంపై సీఎం విష్ణుదేవ్ సాయి (Vishnu Deo Sai) స్పందించారు. దీనిని చారిత్రాత్మక విజయంగా అభివర్ణించారు. ఛత్తీస్గఢ్ రాజకీయ చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు మోడీకి గ్యారంటీ , రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనులపై విశ్వాసం చూపించారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని తెలిపారు. గతంలో మేయర్ పదవికి పరోక్ష ఎన్నికలు నిర్వహించడం ద్వారా కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిందని ఆరోపించారు.

## మహాత్ముడికి అవమానం

బీరు క్యాన్లపై మహాత్ముడి చిత్రం - మండిపడుతున్న నెటిజన్లు




మాస్కో : రష్యాకు చెందిన ఓ బ్రూవరీ సంస్థ బీరు క్యాన్లపై మహాత్మా గాంధీ చిత్రాన్ని ముద్రించడం వివాదాస్పదంగా మారింది. ఈ చిత్రాలు నెట్టింట వైరల్గా మారడంతో నెటిజన్లు భగ్గుమంటున్నారు. రష్యాకు చెందిన రివోర్ట్ సంస్థ మహాత్ముడి చిత్రంతో పాటు, 'మహాత్మ జి' అనే పేరును కూడా ముద్రించి బీర్ క్యాన్లను విక్రయిస్తోంది. తాజాగా ఈ వ్యవహారం ఒడిశా మాజీ సీఎం నందిని సత్పతి మనవడు సుపర్ణో సత్పతి దృష్టికి రావడంతో సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. ఈ విషయంలో ప్రధాని మోదీ వెంటనే జోక్యం చేసుకోవాలని, రష్యా అధ్యక్షుడితో మాట్లాడాలని కోరారు.

ఎక్స్లో ఆయన పోస్ట్ వైరల్ గా మారడంతో నెటిజన్లు సదరు కంపెనీపై మండిపడుతున్నారు. మహాత్ముడికి ఆల్కహాల్తో సంబంధం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వెంటనే ఆ చిత్రాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. కోట్లాది మంది భారతీయుల మనోభావాలను దెబ్బతీయడం ఏమాత్రం తగదని ఓ యూజర్ రాసుకొచ్చారు. 2019లోనూ ఇజ్రాయెల్కు చెందిన ఓ లిక్కర్ కంపెనీ ఇలాగే చేసింది. చీవాట్లు తిన్నాక క్షమాపణలు చెప్పింది.

# అమెరికా వీసా రూల్స్‌లో మార్పులు

## మరింత కఠినతరం చేసిన ట్రంప్ ప్రభుత్వం




వాషింగ్టన్ : అమెరికా వీసా రెనూవల్ చేయాలనుకునే వారికి షాక్! వీసాల పునరుద్ధరణ కోసం తీసుకువచ్చిన 'డ్రాప్బాక్స్' నిబంధనలను అమెరికా కఠినతరం చేసింది. ఇకపై ఈ విధానం కింద గత 12 నెలల్లో గడువు ముగిసిన వీసాలను మాత్రమే ఇంటర్వ్యూ లేకుండా రెనూవల్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇంతకు ముందు 48 నెలల కాలానికి ఈ సదుపాయం అందుబాటులో ఉండేది. తాజా నిబంధనలను తక్షణమే అమలులోకి తెచ్చినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు.

అధికారికంగా ఈ నిబంధనలను ప్రకటించకపోయినా, వాటిని వెంటనే అమలులోకి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. ఈ వీసా రెనూవల్కు సంబంధించిన కొత్త నిబంధనలను ఇప్పటికే వీసా అప్లికేషన్ కేంద్రాల్లో అమలు చేస్తున్నట్లు సమాచారం వస్తోంది. తాజాగా తీసుకువచ్చిన నియమాలతో హెచ్-1బీ వీసాలతోపాటు బీ1, బీ2 వంటి నాన్ఇమిగ్రెంట్ వీసాదారుల అప్లికేషన్లపైనా తీవ్ర ప్రభావం పడనున్నట్లు సంబంధిత వర్గాలు తెలుపుతున్నాయి. ఇలాంటి వీసాదారులు తమ వీసాలను రెనూవల్ చేసుకోవడానికి ఇప్పుడు సుదీర్ఘకాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ఇప్పటివరకు అమలులో ఉన్న నిబంధనలు** ఇప్పటివరకు ఉన్న నిబంధన ప్రకారం, గత 48 నెలల్లో వీసా గడువు ముగిసినవారు రెనూవల్ కోసం డ్రాప్బాక్స్ విధానంలో దరఖాస్తు చేసుకునేవారు. అలాంటివారికి ఎలాంటి ఇంటర్వ్యూ ఉండేది కాదు. ఇప్పుడు ఈ నిబంధనను మార్చి, గత 12 నెలల్లో వీసా గడువు ముగిసినవారికి మాత్రమే డ్రాప్బాక్స్లో రెనూవల్ చేసేందుకు అనుమతి ఇస్తున్నారు. అంటే ప్రస్తుతం వీసా గడువు తీరి సంవత్సరం దాటినవారు రెనూవల్ కోసం మళ్లీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సిందే!

**కొవిడ్‌ ముందు పాత నియమాలు**కరోనా ముందు వరకు ఇంటర్వ్యూ లేకుండా వీసా పునరుద్ధరణ కోసం ఈ 12 నెలల నిబంధనే అమలులో ఉండేది. ఆ తర్వాత వీసా మంజూరు, రెనూవల్కు పడుతున్న సమయాన్ని దృష్టిలో పెట్టుకొని 2022లో ఈ 'డ్రాప్ బాక్స్' విధానాన్ని తీసుకువచ్చారు. అప్పటినుంచి గత 48 నెలల్లో గడువు పూర్తయిన వారు కూడా ఇంటర్వ్యూ లేకుండా రెనూవల్కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం దీన్ని మళ్లీ పాత పద్ధతిని తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

**భారతీయులపైనే ఎక్కువ ప్రభావం** వీసాల పునరుద్ధరణ కోసం తీసుకువచ్చిన 'డ్రాప్బాక్స్' నిబంధనల మార్పులతో భారతీయ దరఖాస్తుదారులకు వీసా రెనూవల్ మరింత ఆలస్యం కానుంది. ఇప్పటికే దిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల్లో బీ1/బీ2 వంటి వీసా దరఖాస్తుదారులు ఇంటర్వ్యూ అపాయింట్మెంట్ల కోసం 440 రోజులకు పైగా వేచి ఉంటున్నారు. ఇప్పుడు మరింత ఎక్కువమంది ఇంటర్వ్యూలకు వస్తే ఈ వీసాల జారీ ఇంకా ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. డ్రాప్బాక్స్పై ఆధారపడుతున్న బిజినెస్ ట్రావెలర్స్, వృత్తినిపుణులు వీసాల (హెచ్-1బీ) పునరుద్ధరణకు ఇంటర్వ్యూ స్లాట్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**ముఖ్య అంశాలు**

కొత్త నిబంధన: గత 12 నెలల్లో వీసా గడువు ముగిసినవారికి మాత్రమే డ్రాప్బాక్స్లో రెనూవల్ చేసే అవకాశం. పాత నియమాలు: కొవిడ్ ముందు ఈ 12 నెలల నిబంధనే అమలులో ఉండేది. 2022లో 48 నెలలకు విస్తరించారు. భారతీయులపై ప్రభావం: ఇప్పటికే ఇంటర్వ్యూ స్లాట్ల కోసం 440 రోజులు వేచి ఉండేవారు. ఇప్పుడు ఇంకా ఆలస్యం అవుతుంది. బిజినెస్ ట్రావెలర్స్ మరియు వృత్తినిపుణులు: ఇంటర్వ్యూ స్లాట్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ మార్పుల వల్ల అమెరికా వీసా రెనూవల్ ప్రక్రియ మరింత కష్టతరమైంది. ఇది ప్రత్యేకించి భారతీయులకు ఎక్కువ సమస్యలను సృష్టిస్తుంది.

## 'డిసీజ్ డిటెక్టివ్స్'పై ట్రంప్ వేటు!

● బర్డ్ ఫ్లూ కేసులు పెరుగుతుండటమే కారణం
● ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు
● అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు



వాషింగ్టన్ : ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులు, ప్రభుత్వశాఖల్లో వృథా ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తోన్న డొనాల్డ్ ట్రంప్యం త్రాంగం ఉద్యోగాల్లో భారీగా కోతలు పెడుతోంది. తాజాగా డిసీజ్ డిటెక్టివ్స్ పై వేటు వేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అంటువ్యాధుల (మహమ్మారి) నియంత్రణ, నిర్మూలన కార్యక్రమాల కోసం పనిచేసే వారినే 'డిసీజ్ డిటెక్టివ్స్'గా పిలుస్తారు. బర్డ్ ఫ్లూ కేసులు పెరుగుతోన్న తరుణంలో వారిని తొలగించడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రొబేషన్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరినీ సాగనంపాలని డొనాల్డ్ ట్రంప్ (Donald Trump) సర్కారు గురువారం ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో ఏడాది కాలంగా ప్రొబేషన్ లో ఉండి ఇంకా పర్మనెంటు కాని లక్షల మంది ఉద్యోగులపై వేటు పడనుంది. నిరుడు మార్చి నాటికి ఏడాదికన్నా తక్కువ కాలం ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న ప్రొబేషనరీ ఉద్యోగుల సంఖ్య 2,20,000. విద్యా శాఖలో, వినియోగదారుల ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ సంస్థలో ప్రొబేషనరీ ఉద్యోగులకు ఉద్వాసన ఈ వారమే మొదలైంది. వృద్ధులకు క్యాన్సర్ చికిత్స, మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని మామూలు పరిస్థితికి తీసుకురావడం వంటి కార్యక్రమాలలో నిమగ్నమైన పరిశోధక సిబ్బందినీ తీసేస్తున్నారు. ట్రంప్ రెండో దఫా పాలనలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ట్రంప్ మరిన్ని అధికారాలు కట్టబెట్టారు. ఆయన నిర్వహిస్తోన్న డోజ్ (DOGE) విభాగానికి ప్రత్యేక అధికారాలిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై అధ్యక్షుడు తాజాగా సంతకం చేశారు. ఇకపై ఫెడరల్ ఏజెన్సీలు డోజ్ సహకారం, సంప్రదింపుల తర్వాతే ఉద్యోగుల ఉద్వాసన, నియామకాలపై నిర్ణయం తీసుకోవాలని తాజా ఉత్తర్వుల్లో ట్రంప్ ఆదేశించారు. ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు చేపట్టాలని, అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు చేపట్టాలని అందులో పేర్కొన్నారు.

# ముగింపు దశకు కుంభమేళా

● ఏమాత్రం తగ్గని భక్తులు తాకిడి ● కిక్కిరిసిపోతున్న రోడ్లు, కిటకిటలాడుతున్న రైళ్లు ● ఇప్పటికే ప్రయాగ్ రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేత ● ఇప్పటివరకు కుంభమేళాకు.. 50 కోట్ల మంది భక్తులు వచ్చినట్టు అంచనా



ప్రయాగ్ రాజ్ః ప్రయాగ్రాజ్లో జరుగుతోన్న మహా కుంభమేళా కు భక్తులు పోటెత్తుతున్నారు. ఇప్పటికే 50 కోట్లమందికి పైగా గంగానదిలో పుణ్యస్నానమాచరించినట్లు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. ఇంకో పదకొండు రోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడిలో మాత్రం ఏ మార్పు లేదు. ఇందులో పాల్గొనేందుకు వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసిపోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు.

"గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలి" అని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్రాజ్కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్రాజ్కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది.

**జనాభాపరంగా టాప్-10 దేశాల కంటే!**

"జనాభాపరంగా ప్రపంచంలోని టాప్-10 దేశాల్లో భారత్ (141 కోట్లు), చైనా(140 కోట్లు), అమెరికా (34 కోట్లు), ఇండోనేషియా (28 కోట్లు), పాకిస్థాన్ (25 కోట్లు), నైజీరియా (24 కోట్లు), బ్రెజిల్ (22 కోట్లు), బంగ్లాదేశ్ (17 కోట్లు), రష్యా (14 కోట్లు), మెక్సికో (13 కోట్లు) ఉన్నాయి" అని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గుర్తుచేసింది. ఫిబ్రవరి 26 వరకు మహాకుంభ మేళా కొనసాగనుంది. అప్పటివరకు మరిన్ని కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. ఇందుకోసం యూపీ సర్కారు అన్ని రకాల ఏర్పాట్లు చేసింది. జనవరి 29న త్రివేణీ సంగమంలో తొక్కిసలాట ఘటన జరగగా, పలువురు భక్తులు చనిపోయారు. అయినా పుణ్యస్నానాల కోసం తరలివచ్చే భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. సతీసమేతంగా సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ పుణ్యస్నానాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, తన సతీమణి అమృతా ఫడణవీస్, కుమార్తె దివిజలతో కలిసి శుక్రవారం రోజు ప్రయాగ్రాజ్లోని త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. మహాకుంభ మేళాలో భక్తుల కోసం అద్భుతమైన ఏర్పాట్లు చేశారని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. ఇందుకుగానూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్కు ఆయన అభినందనలు తెలిపారు. "మహాకుంభ మేళాకు వస్తున్న ప్రతీ భక్తుడు సంతోషంగా ఉన్నాడు. భారీ సంఖ్యలో భక్తుల రాకతో ఈసారి మేళా సరికొత్త రికార్డును సృష్టించింది" అని దేవేంద్ర ఫడ్నవిస్ చెప్పారు. "మహాకుంభ మేళాలో ఇంత చక్కటి ఏర్పాట్లు చేసినందుకు మేం సీఎం యోగికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. తదుపరి కుంభమేళా మహారాష్ట్రలోని నాసిక్లో జరుగుతుంది. దాన్ని కూడా ఇదేవిధంగా విజయవంతం చేయడంపై మేం ఫోకస్ పెడతాం" అని దేవేంద్ర ఫడ్నవిస్ సతీమణి అమృతా ఫడణవీస్ చెప్పారు.




# ప్రజల నమ్మకాన్ని.. ప్రభుత్వ ప్రతిష్ఠను నిలబెట్టాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉయ్యాలలో ఉన్న పసిపాపలపై అత్యాచారాలు చాలా దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత వెల్లడించారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న తీరు ఆందోళనకరమన్నారు. విజయవాడలోని జీఆర్టీ హోటల్ వేదికగా జరిగిన డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో హోంమంత్రి అనిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల నమ్మకాన్ని..ప్రభుత్వ ప్రతిష్ఠను నిలబెట్టేలా పని చేయాలని హోంమంత్రి స్పష్టం చేశారు.న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. పోలీస్,న్యాయవ్యవస్థల్లో మహిళా సాధికారత పెరుగుతుండడం శుభపరిణామమన్నారు. పోలీస్, ప్రాసిక్యూటర్ల సమన్వయంతోనే సత్వర న్యాయం సాధ్యమవుతుందన్నారు. సర్వం కోల్పోయి వచ్చిన వారికి అండగా నిలబడాలని హోంమంత్రి పిలుపునిచ్చారు.

ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి సమాజంలో ఏర్పడిందని హోంమంత్రి పేర్కొన్నారు. దొంగలు చాలా తెలివి మీరిపోయారన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలన్నారు. ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించొచ్చన్నారు. ఛార్జ్ షీట్, ఎఫ్ఐఆర్ నమోదైన నాటి నుంచి నిందితులకు శిక్షపడే వరకూ ప్రాసిక్యూషన్ పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. విజయనగరం జిల్లాలో రెండు కేసుల్లో నిందితులకు 6నెలలోపే శిక్ష వేయించగలిగామన్నారు. పోలీస్, న్యాయవ్యవస్థకు అవసరమైన వనరులు, వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. వాస్తవ పరిస్థితి తెలుసుకోవడం కోసం ప్రోటోకాల్ లేకుండా ట్రాఫిక్ లో ప్రయాణించి ప్రజల కష్టాలను తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు హోంమంత్రి తెలిపారు. అనంతపురంలో ప్రియుడు తన నంబర్ ని బ్లాక్ చేశాడని ఎస్పీకి ఫిర్యాదు చేసిన సంఘటనను ఆమె ప్రస్తావించారు. ఏ కష్టం కలిగినా కాపాడేది పోలీసులే అన్న ప్రజల అభిప్రాయాలను అర్థం చేసుకుని ముందుకెళ్లాలన్నారు. ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులు, పోక్సో కోర్టులు ఎన్నో ఉన్నాయి. తొందరగా న్యాయం చేయడమే అసలైన న్యాయమన్నారు.

# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం

## గిరిజన చట్టాలను కాపాడతాం



● రాజకీయ అవకాశాలు కల్పించి ఆర్థికంగా పైకి తెచ్చింది టీడీపీనే ● సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం ● సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం
● ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి
● సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సీఎం చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.


**సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాం**

నేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు. పేదలకు సేవ చేయడం, సామాన్యుడిగా జీవించడం నేర్పించారు.

**గిరిజన చట్టాలను కాపాడతాం**

సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతో పాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో ప్రావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం. పేదలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తాము. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలనకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. ప్రజలే మనకు ఆస్తి. దృఢ సంకల్పం, దూరదృష్టితో పనిచేసిన దైవ సమానుడైన సేవాలాల్ ఆశయాలను నెరవేర్చుతాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ మా నినాదం. ఈ మూడు సిద్ధాంతాల ఆధారంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపొందించాము. దాని కోసం 24 గంటలూ పనిచేస్తాం. సమాజంలో ప్రతి పేదవారికి అండగా పనిచేస్తాం. శ్రీ సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ కు చెందిన చందూలాల్ ను మొదటిసారిగా మంత్రిని చేశాం. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# మంత్రి లోకేష్‌కు పశు వైద్య విద్యార్థుల వినతి



విజయవాడ: ఉపకార వేతనం పెంపును కోరుతూ సమ్మె చేస్తున్న శ్రీవెంకటేశ్వర వెటర్నరీ వర్సిటీ విద్యార్థులు గన్నవరం ఎయిర్ పోర్టు వెలుపల రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను తెలియ జేస్తూ...గత 13 సంవత్సరాలుగా మేము విశ్వవిద్యాలయ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అనేక మార్లు మా సమస్యలపై విన్నవించినా పరిష్కారం కాలేదు. వెటర్నరీ యుజి ఇంటర్న్లు, పిజి స్కాలర్లు, పిహెచ్డి పరిశోధకులకు వైద్య కోర్సులతో సమానంగా స్టైఫండ్‌ను ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రతి సంవత్సరం 15% చొప్పున స్టైఫండ్ను పెంచాలని విజ్ఞప్తి చేశారు. పశు సంవర్ధక మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడి పశువైద్య విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

# తుళ్లూరులో క్యాన్సర్ ఆస్పత్రికి గ్రీన్ సిగ్నల్



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రాజధాని పనుల్ని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న వేళ తన వంతుగా సీఎం చంద్రబాబు కు మాట ఇచ్చేసారు. తెలుగు దేశంనేత బాలకృష్ణ, బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరిం చనున్నామని, ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. శనివారం హైదరాబాద్లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్ను ప్రారంభించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. ఇవాళ పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు. పీడియాట్రిక్ వార్డు, ఐసీ యూను ప్రారంభించడం సంతోషంగా ఉందని బాలకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. క్యాన్సర్తో ఎంతో మంది బాధపడుతున్నారు. ఇప్పటివరకు 200 మంది చిన్నారులకు బోన్ మార్పిడి చేశామని, ఆర్థిక స్తోమత లేని వారికి వైద్యం అందిం చడమే మా బసవతారకం ఆస్పత్రి లక్ష్యమని, బాలకృష్ణ తెలిపారు.

# చెత్త నుండి సంపద తయారు చేద్దాం



**తడి, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియ ఇంటి వద్దే జరగాలి : కె. విజయానంద్, చీఫ్ సెక్రెటరీ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇంటి వద్దనే, వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెరిగేలా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వారికి వివరించారు.. శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో, 63వ డివిజన్ లో ఉన్న రాజీవ్ నగర్ ఆయుర్వేద హాస్పిటల్ లో నిర్వహించిన, స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్‌ను, పక్కా ప్రణాళికతో సిద్ధం చేయాలని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పట్ల తమ బాధ్యతను నిర్వహించాలన్నారు. ఇంటి వద్దనే వ్యర్థాలను వేరు చేసి చెత్త నుండి సంపదను సృష్టించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరు చేసి వాటిని రీసైకిల్ చేసే విధంగా అందరూ సహాయ పడాలని, అందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన వ్యర్థాలకు, మూడు రకాల బుట్టలను విజయవాడ నగరపాలక సంస్థ ప్రజలకు అందించడమే కాకుండా ఇంటి వద్దనే వ్యర్థాలు వేరుచేసి ఇవ్వాలని అవగాహన కల్పించే కార్యక్రమాన్ని విస్తృతంగా చేస్తున్నారని, సేకరించిన వ్యర్థాలను రీసైకిల్ చేసి, సంపదని సృష్టించవచ్చన్నారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ పై విజయవాడ నగర పాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని, 120 మైక్రోన్స్ కంటే తక్కువగా ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తోందని, ప్రజలకు వినియోగదారులకు వాటిపై ప్రస్తుతం అవగాహన కల్పిస్తున్నారని, అతి త్వరలో వాటిపై ఎన్ఫోర్స్మెంట్ కూడా పెట్టబోతున్నారని తెలిపారు.ఇంటి వద్దనే వ్యర్థాలు వేరు చేసే ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ వారు ఏర్పాటు చేసిన స్టాల్ ను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సందర్శించారు. మూడు రంగుల చెత్త బుట్టలను ఏ విధంగా వాడాలి, తడి చెత్త అనగా కూరగాయలు, పండ్ల తొక్కలు, ఎండిపోయిన పళ్ళు, పువ్వులు, వండి మిగిలిపోయిన ఆహార పదార్థములు, తడి పేపర్లు, టిష్యూ పేపర్లు, పచ్చ రంగు చెత్తబుట్టలో వేయాలని, పొడి చెత్త అనగా ప్లాస్టిక్ కవర్లు, డబ్బాలు, వాటర్ బాటిల్స్, పాల కవర్లు, న్యూస్ పేపర్లు, ఇలాంటివి నీలిరంగు చెత్తబుట్టలో వేయాలని, హానికరమైన చెత్త అనగా మాస్కులు, డైపర్లు, సానిటరీ నాప్కిన్స్, రక్తపు బట్టలు, సానిటరీ టిష్యూ పేపర్, సిరంజులు, సూదులు, పగిలిపోయిన గాజు సీసా లాంటివి ఎరుపు రంగు చెత్తబుట్టలో వేయాలని , ఇంటి వద్దనే ఎరువును ఎలా తయారు చేయాలని అవగాహన కల్పించే స్టాల్ ను వీక్షించారు.

ప్రజలు దోమ కాటు వల్ల, అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు ఫాగింగ్ , స్ప్రేయింగ్, డ్రోన్ స్ప్రేయింగ్, యాంటి లార్వా ఆక్టివిటీస్, చేసే స్టాల్ ను కూడా సందర్శించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్ ను కూడా వీక్షించారు. సోర్స్ రిసోర్స్ అనే నేపథ్యంతో ఈ నెల చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వాకథాన్ ర్యాలీను చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని, రాజీవ్ నగర్ లో మొదలుపెట్టి, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో స్వయంగా తానే ప్రజల వద్దకు వెళ్లి మూడు రంగుల చెత్త బుట్టలు, వాటిలో వేయవలసిన వ్యర్థాలు గురించి అవగాహన కల్పించడమే కాకుండా వారు వాడుతున్న చెత్త బుట్టలను స్వయంగా తానే చూశారు. గృహిణులు వారు వాడుతున్న చెత్తబుట్టలను చూపి, వ్యర్థాలను వారు వేరు చేస్తున్న ప్రక్రియని విని చాలా సంతోషించారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి ప్రసాద్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు, జాన్ డైరెక్టర్ డాక్టర్ లతా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, బయాలజిస్ట్ సూర్య నాయక్, శానిటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తశుద్ధితో లేకపోతే

# ఇబ్బందులు తప్పవు

● ఢిల్లీలో ఆప్‌కు, కాంగ్రెస్‌కు అదే ఎదురైంది
● ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై వివరణ ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలి
● స్థానిక సంస్థల ఎన్నికలపై కూనంనేని సాంబశివ రావు కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్థానిక సంస్థల ఎన్నికలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ శిత్తశుద్ధితో లేకపోతే ఇబ్బందులు తప్పవని కాంగ్రెస్కు చురకలు అంటించారు. ఢిల్లీలో ఆప్కు, కాంగ్రెస్కు అదే ఎదురైందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై శ్వేత పత్రం విడుదల చేయాలి.. అనేక హామీలు ఇచ్చారు అవి అలాగే ఉన్నాయని తెలిపారు. దీని మీద వివరణ ఇచ్చిన తరువాతనే ఎన్నికలకు వెళితే బాగుంటుందని కూనంనేని సూచించారు. మరోవైపు ప్రధాని మోడీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. మోడీ ఫ్యూడల్ వ్యవస్థ నుండి బయటకు రావడం లేదు.. అక్షరాస్యత పెరిగేతేనే దేశంలో పురోగతి ఉంటుందని కూనంనేని సాంబశివ రావు తెలిపారు. ఉచితాలు అంటూ ప్రధాని మోడీ అపహస్యం చేస్తున్నారు.. మోడీ వ్యాఖ్యలు దేశ స్థితిగతులకు అనుగుణంగా లేవని ఆరోపించారు. పరోక్ష టాక్స్ ద్వారా రూ.22 లక్షల కోట్లు వస్తే 90 శాతం పేదలు కడుతున్నారని అన్నారు. బడా బాబులు కట్టిన 10 శాతం దేశానికి ఎలాంటి ఉపయోగం లేదని వివరించారు. పేదలు కట్టిన జీఎస్టీనే ప్రభుత్వాలకు ఆదాయం, బడ్జెట్ రూపాయల్లో వెళ్తున్నాయని కూనంనేని సాంబశివ రావు తెలిపారు. పేదలకు ఇస్తే దాన్ని ఉచితాలు అంటారు.. లక్షల కోట్ల రూపాయలను సంపన్న వర్గాలకు చెందిన కార్పొరేటర్లకు కట్టబెడుతున్నారని అన్నారు. ఇండియాలో 1 శాతం మంది చేతుల్లో 45 శాతం సంపద ఉంటే.. మిగతాదంతా పేదల చేతుల్లో ఉందని పేర్కన్నారు. న్యాయమూర్తులు కూడా ఉచితల మీద రాజకీయ నేతల్లాగా మాట్లాడుతున్నారని కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు.

# మోడీని విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరిక




● ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ మాస్ వార్నింగ్ ● రేవంత్ రెడ్డిని చూసి సమాజం తలదించుకుంటోంది

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ బోర్డ్ మెంబర్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్ అన్నారు. సిద్దిపేటలో లక్ష్మణ్ పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మోదీ ఒక వర్గానికి, సమాజానికి చెందిన వారు కాదు.. ప్రజలందరి మనిషి. ప్రపంచ ఖ్యాతి కలిగిన వ్యక్తి అని తెలిపారు. మోదీపై గతంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా ఇలాగే అవాకులు, చెవాకులు పేలారని అన్నారు. రాహుల్కు పట్టిన గతే రేవంత్కు పట్టడం ఖాయమని హెచ్చరించారు. మోదీని విమర్శిస్తే, పేరు వస్తుందని రేవంత్ అనుకుంటున్నారని లక్ష్మణ్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన తప్పుల తడకగా మారిందని లక్ష్మణ్ విమర్శించారు. మైనార్టీ బుజ్జగింపు రాజకీయాలకు నిదర్శనమంటే మైనార్టీలతో కూడిన బీసీ కులజాబితా అని చెప్పారు. ముస్లింలను బీసీలో చేర్చి.. ఓట్ల కోసం రేవంత్ పాకులాడుతున్నారని మండిపడ్డారు. మత ప్రాతపదికన రిజర్వేషన్లను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని చెప్పారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన గ్యారెంటీలకు తూట్లు పొడిచారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజలు నిరాశతో ఉన్నారని చెప్పారు. మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని లక్ష్మణ్ హెచ్చరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్గా భావించి రేవంత్ ప్రభుత్వానికి కళ్లెం వేయాలని అన్నారు. మేధావులు ఆలోచన చేసి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మణ్ కోరారు. రేవంత్ రెడ్డిను చూసి సమాజం తల దించుకుంటుందని విమర్శించారు. టి20 మ్యాచ్ ఆడిన కేసీఆర్కు పట్టిన గతే.. రేవంత్కూ పడుతుందని మండిపడ్డారు. 15 ఏళ్లల్లో ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ డకౌట్ అయ్యారని విమర్శించారు. మోదీ తినే ఆహారాన్ని, వేసుకునే బట్టలను విమర్శిస్తారా అని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ వేల కోట్ల నిధులు ఇస్తున్నా.. ఇన్ని విమర్శలు చేస్తారా అని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు

# పేరుకే ముగ్గురు మంత్రులు

● అభివృద్ధిలో మాత్రం శూన్యం ● ఖమ్మం బీఆర్ఎస్ కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో కవిత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈరోజు ఖమ్మం రావడం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను కలవడం సంతోషకరం అని తెలిపారు. సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుంది అంటే కేసీఆర్ చలువేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే ఎంతో ఇబ్బంది పడేవారు.. కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకం పెట్టి పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్ళు సులభతరం చేశారని పేర్కొన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్దేనని వెల్లడించారు. సబ్బండ వర్ణాల ప్రజలను కలుపుకుని ముందుకు పోయిన వ్యక్తి కేసీఆర్ అని కవిత అన్నారు. ఖమ్మం జిల్లాలో పేరుకే ముగ్గురు మంత్రులు, అభివృద్ధిలో మాత్రం శూన్యమని ఎమ్మెల్సీ కవిత దుయ్యబట్టారు. అభివృద్ధి చేయలేని ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని మండిపడ్డారు. గులాబీ సైనికులు వెంట పడి తరుముతూ సంక్షేమ పథకాలు అమలు చేసేలా చేస్తామని కవిత తెలిపారు. కురచ రాజకీయాల కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. నీటిని ఉపయోగించుకోవడం లేదు.. రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోవడం, గెలువడం జరుగుతాయి.. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని కవిత పేర్కొన్నారు.

రాజకీయంగా టీడీపీ-బీజేపీ పొత్తులో ఉన్నందు వల్ల ఏపీకి అనుమతులు వస్తున్నాయని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. బనకచర్ల పర్మిషన్ ఇస్తే మనకు చాలా నష్టమని అన్నారు. మన కళ్ళ ముందు నీళ్లు వెళుతున్నాయి.. సీఎం స్వంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆరోపించారు. కేంద్రం అనుమతి లేకుండానే ఆంధ్రాలో ప్రాజెక్టులు కడుతున్నారు.. 199 టీఎంసీ ఏపీకి అనుమతి వస్తే మనకు హక్కులు కోల్పోతాయని అన్నారు. తుమ్మల చాలా సీనియర్.. ఆనాడు ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఎంత కష్టపడ్డాడో మనకి తెలుసన్నారు. పోలవరం 7 మండలాల కోసం తాను ఎంతో పోరాటం చేశామని చెప్పారు. సీతారాం ప్రాజెక్టు రెండు ప్రాజెక్టులు పెండింగ్లో ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత తెలిపారు

# ప్రధాని మోడీ ఓ యోగి



● ప్రపంచ దేశాలు మెచ్చిన నేత మన ప్రధాని ● ప్రధాని బీసీ కాదన్న సీఎం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
● రేవంత్ రెడ్డి బీసీలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి ● ఆ వ్యాఖ్యల వల్ల బీసీల ఆత్మగౌరవం దెబ్బతిన్నది
● తెలంగాణలో బీసీల లెక్కలు తీయమంటే..దృష్టి మరల్చే ప్రయత్నం ● స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు పెంచి..అసెంబ్లీలో చట్టం చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రధాని నరేంద్రమోడీ ఒక యోగీ అని, ప్రపంచ దేశాలు మెచ్చిన గొప్ప నేత అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని బీసీ కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కించపరచడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రధానమంత్రి కన్వర్టెడ్ బీసీ అని అనడం అవగాహన రహిత్యం ఇది దేశంలోని 80కోట్ల మంది బి.సి.లను కించపరచడం అన్నారు. ఇది బి.సి సమస్యలపై జరుగుతున్నా ఉద్యమాలను పక్కదారి పట్టించడానికి చేసే ఎత్తుగడా! అని ప్రశ్నించారు. శనివారం బీసీ భవన్లో జరిగిన బీసీ సంఘం సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. బీజెపి పార్టీ ఒక బీసీని ప్రధానమంత్రి చేయడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేనట్టుంది. దేశంలో అత్యున్నతమైన ప్రధానమంత్రి పదవి బీసీలకు ఇస్తుంటే ఓర్వలేకపోతున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గాండ్ల కులమునకు చెందినవారు. దేశంలో అందరికీ తెలుసు గాండ్ల కులం. వృత్తి కులం. గాండ్ల కులం బిసి జాబితాలో అన్ని రాష్ట్రాల్లో ఉంది. ఇది వృత్తి కులం - వృత్తి కులాలు బిసి జాబితాలో ఉన్నవి. ఇవి బీసీ జాబితాకు ప్రధాన భూమిక ఆధారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదవర్గాల పక్షపాతి అంతేకాదు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో అగ్ర దేశంగా దిద్దడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఒక అగ్ర దేశంగా గుర్తింపు తెస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసి వర్గాల అభివృద్ధికి దశలవారీగా చర్యలు తీసుకుంటున్నారు. దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగ పద్ధతి కల్పించారు. విస్తృత అధికారులు ఇచ్చారు. అలాగే అత్యంత వెనుకబడిన కులాలకు న్యాయం కల్పించడానికి జస్టిస్ రోహిణి కమిషన్ ను నియమించి రిజర్వేషన్లను నాలుగు గ్రూపులుగా విభజించడానికి చర్యలు తీసుకున్నారు. అలాగే బీసీలలో కుల వృత్తి కులాలకు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రధానమంత్రి విశ్వ కర్మ యువజన పథకం పెట్టి 15000 కోట్లు బడ్జెట్ కేటాయించారు. ఒక్కొక్కరికి 2 లక్షల నుంచి 10 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటు న్నారు. అలాగే ఐఐటి - ఐఏఎం కోర్సులు చదివే విద్యార్థులకు స్కాలర్షిప్పులు, ఫీజు రీయింబర్స్మెంట్ మంజూరు చేస్తున్నారు. ఇక రాజకీయంగా బీసీలను అభివృద్ధి చేయడానికి దశల వారీగా చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీలకు అవకాశం కల్పించారు. అలాగే నలుగురు గవర్నర్ లను నియమించారు. నామినేట్ పోస్టులలో కూడా ప్రాధాన్యత పెంచారు. బి.సి.ల అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. ఇంకా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, చట్టసభలలో రిజర్వేషన్లు పెట్టడం మొదలగు 14 డిమాండ్లు ప్రధానమంత్రి తీవ్రంగా పరిశీలిస్తున్నారు. ప్రధానమంత్రిని ఎప్పుడు కలిసిన బీసీల గురించి బాగా పోరాడాలని ఆదేశిస్తున్నారు. సామాజిక సామరస్యం దెబ్బతినకుండా సమాజంలో అసమానతలను తొలగించడానికి పలు చర్యలు తీసుకుంటున్నారు. మోడీ ఒక యోగి. ఇల్లు లేదు. ఊరు లేదు. కుటుంబం లేదు. ఆస్తి లేదు. గొప్ప త్యాగపరుషుడు. దేశంలోని ప్రజలందరినీ తన కుటుంబ సభ్యులుగా చూస్తున్నారు. మోడీని దూషిస్తే 80 కోట్ల మంది బీసీల మనోభావాలు దెబ్బతింటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో ఇక్కడ బీసీలు తీవ్ర నిర్లక్ష్యానికి, అన్యాయానికి గురవుతున్నారు. 50% జనాభా గల బీసీలకు ఇద్దరికి మాత్రమే మంత్రి పదవులు ఇచ్చారు. వారికి కూడా ప్రాధన్యత లేని పదవులు ఇచ్చారు. పదవులలో బీసీలకు తీవ్ర అన్యాయం చేశారు. శాసన సభ్యులలో కేవలం బీసీలకు ఇచ్చారు. ఒకే కులానికి చెందిన 43 మంది శాసనసభ్యులు ఉన్నారు. చదువుకునే బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్ప, ఫీజు మంజూరు చేయడం లేదు. గత 14 నెల కాలంలో ఒక బీసీకి కూడా రుణాలు మంజూరు చేయలేదు. బీసీలను అన్ని రంగాలలో అనగా తొక్కుతున్నారు. సమస్యలను పక్కదారి పట్టించడం. మోడీని బీసీ కాదని పక్కదారి పట్టిస్తున్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. ఈ సమవేశంలో బీసీ నేతలు నీలం వెంకటేశ్, సి.రాజేందర్, అనంతయ్య, రామకృష్ణ, రాందేవ్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

# త్వరలో భువికి

# సునీతా విలియమ్స్

## తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు

## డొనాల్డ్ ట్రంప్ సూచనలతో ఎలోన్ మస్క్ 'స్పేస్‌ఎక్స్ సాయం




**తొమ్మిది నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్ మరియు బుచ్ విల్మోర్ మార్చి మధ్యలో భూమికి తిరిగి వచ్చే అవకాశం ఉందని నాసా ఇటీవల ధృవీకరించింది. 250 రోజులకు పైగా ఐఎస్ఎస్ లో అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు బుచ్ విల్మోర్ మరియు సునీతా విలియమ్స్ ఊహించిన దానికంటే త్వరగా భూమికి తిరిగి వచ్చే అవకాశం ఉందని నాసా ప్రకటించింది. నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) స్పేస్ఎక్స్ తన మిషన్ను మార్చి మధ్యకాలం వరకు తిరిగి షెడ్యూల్ చేసే అవకాశం ఉందని వార్తలను ధృవీకరించింది, ఇది గతంలో మార్చి చివరిలో లేదా ఏప్రిల్లో జరగాల్సి ఉంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ముచ్చటగా 3వ సారి అంతరిక్షంలోకి వెళ్లి అక్కడే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి థ గురించి అందరికీ తెలిసిందే. ఆమెతో పాటు బుచ్ విల్మోర్ కూడా 8 నెలలుగా అంతరిక్షంలోనే చిక్కుకుపోగా.. వచ్చే నెలలోనే వీరిద్దరూ భూమ్మీదకు రాబోతున్నారు. ఈక్రమంలనే వీరు షాకింగ్ కామెంట్లు చేశారు. తాము భూమ్మీదకు వచ్చాకా గ్రావిటీ వల్ల చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని.. పెన్సిల్ ఎత్తినా వ్యాయామం చేసినట్లే అవుతుందని వెల్లడించారు. ఆపూర్తి వివరాలు మీకోసం.

గతేడాది జూన్ 6వ తేదీన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లు రోదసిలోకి వెళ్లారు. 8 రోజుల మిషన్లో భాగంగా.. బోయింగ్ స్టాల్ లైనర్ క్యాప్సుల్లో అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. అయితే జూన్ 14నవ తేదీనే వీరు తిరిగి రావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో పలు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో వారు ఇంటికి తిరిగి వచ్చేందుకు కుదరలేదు. వాటిని ఎంతగా బాగు చేయాలని ప్రయత్నించినా అవన్నీ విఫలమయ్యాయి. ఇలా గత 8 నెలలుగా ఈ ఇద్దరు వ్యోమగాములు అంతరిక్షంలోనే ఉంటున్నారు.

అయితే డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వీరిని భూమ్మీదకు తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎక్స్ అధినేత ఎలాన్ మస్కు చెబుతూ.. వారిని త్వరగా ఇంటికి తీసుకు రావాలని చెప్పగా.. ఆయన కూడా స్పేస్‌ఎక్సు చెందిన రాకెట్ ద్వారా వీరిని తీసుకురాబోతున్నట్లు తెలిపింది. ముఖ్యంగా వచ్చే నెల అంటే మార్చి 19వ తేదీనే వీరిద్దరినీ వెనక్కి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్లు సైతం దీన్ని ధ్రువీకరించారు.

ఈక్రమంలోనే రోదసి నుంచే ఓ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్లు చేశారు. ముఖ్యంగా బుచ్ విల్మోర్ మాట్లాడుతూ.. గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుందని చెప్పారు. 8 నెలల పాటు అక్కడే ఉండడం వల్ల గురుత్వాకర్షణ కల్గిన వాతావరణంలోకి రావాలంటే మరిన్ని సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోవడానికి చాలానే సమయం పట్టవచ్చుని అన్నారు. శరీరం అంతా భారమైన భావన కల్గుతుందని.. పెన్సిల్ ఎత్తినా వ్యాయామం చేసినట్లే అవుతుందని వెల్లడించారు.

**స్పేస్లో తేలియాడుతూ ఉండే వ్యోమగాములు..** భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరం అంవుతూ ఉంటారు. వాళ్లు నడవడం, కూర్చోవడం వంటివి చేసేందుకు కూడా సమయం పడుతుంది. ఈ విషయాన్ని కొన్ని రోజుల క్రితమే సునీతా విలియమ్స్ చెప్పారు. తాను కూర్చోవడం, నడవడం మర్చిపోయానని.. గుర్తు తెచ్చుకున్నా అది గుర్తు రావడం లేదని వెల్లడించారు. చూడాలి మరి వీరి భూమ్మీదకు వచ్చాకా ఎలాంటి సమస్యలు ఎదుర్కోబోతున్నారనేది.

**మార్చి 19వ తేదీనే :** తొలుత మార్చి 25వ తేదీన ఈ ప్రయోగాన్ని షెడ్యూల్ చేయగా ఇప్పుడది ముందుకు జరిగింది. మార్చి 12వ తేదీనే ఈ ప్రయోగం నిర్వహించబో తున్నారని నాసా ధృవీకరించింది. ఈ కొత్త టీం అక్కడికి చేరుకోగానే.. -క్రూ-9లో వెళ్లిన సునీతా విలియమ్స్, విల్మోర్లు రిలీవ్ అవుతారు. అలా డ్రాగన్ క్యాప్సూల్ ఎండేవర్ ద్వారా ఇద్దరు భూమ్మీదకు రావడానికి మార్గం సుగమం అవడమే కాకుండా ఐఎస్ఎస్ నిర్వహణ కూడా నిలిచిపోకుండా ఉండగలుగుతుందన్నమాట. అన్ని అనుకున్నట్లు జరిగితే.. మార్చి 19వ తేదీన సునీత, విల్మోర్లు భూమ్మీద అడుగుపెట్టే అవకాశాలున్నాయి . ఇక క్రూ-10లో వెళ్లే నలుగురు వోమగాములు 150 రోజుల తర్వాత అంటే ఈ జులైలో స్పేస్ ఎక్స్కె చెందిన ఎండూరెన్స్ క్యాప్సూల్ ద్వారా భూమ్మీదకు చేరుకుంటారు. కిందటి ఏడాది జూన్లో బోయింగ్ స్టార్లైనర్ ద్వారా క్రూ-9 మిషన్లో భాగంగా సునీత సహా నలుగురు వ్యోమగాములు ఐఎస్ఎస్కు చేరుకున్నారు. అయితే.. స్పేస్క్రాఫ్ట్లో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఇద్దరు వోమగాములు నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్లు మాత్రమే తిరిగి భూమ్మీదకు వచ్చారు. దీంతో అప్పటి నుంచి సునీత, విల్మోర్లు స్పేస్ స్టేషన్లోనే ఉండిపోయారు

**"మేము చిక్కుకుపోలేదు" :** విలియమ్స్ మరియు విల్మోర్ ఆరోగ్యం గురించి వస్తున్న ఊహాగానాల విషయానికొస్తే, వారు సురక్షితంగా ఉన్నారని సునీతా విలియం స్పష్టం చేసింది. "నేను వదిలివేయబడ్డానని నేను అనుకోను. మనం ఇక్కడ ఇరుక్కుపోయామని నేను అనుకోను" అని ఆమె అన్నారు. ఊహించని జాప్యాల గురించి మాట్లాడుతూ, తాను మరియు విల్మోర్ సురక్షితంగా, బాగా సరఫరా చేయబడ్డామని మరియు %ఖూా% లో శాస్త్రీయ పరిశోధనలు కొనసాగిస్తున్నామని ఆమె వివరించింది.

ఇటీవల విలియమ్స్ సన్నగా కనిపించిన ఒక ఫోటో వైరల్ అయింది, దీనితో ఆమె ప్రజలకు భరోసా ఇచ్చింది, ఆమె పూర్తిగా బాగుందని మరియు ఇది మైక్రోగ్రావిటీ యొక్క సాధారణ ప్రభావం వల్ల జరిగిందని, దీనిలో శారీరక ద్రవాలు పైకి కదులుతాయి, ఇది ఆమె ముఖ రూపాన్ని మార్చివేసింది. తన శారీరక బలాన్ని కాపాడుకోవడానికి తాను వ్యాయామం చేస్తున్నానని కూడా ఆమె పేర్కొన్నారు.

## సునీతా రికార్డు



భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ 62 గంటల 6 నిమిషాల అంతరిక్ష నడక ద్వారా ఒక మహిళగా మొత్తం అంతరిక్ష నడక సమయం సాధించిన రికార్డును బద్దలు కొట్టారు.

జూన్ 2024 నుండి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో చిక్కుకుపోయిన విలియమ్స్ మరియు ఆమె సహోద్యోగి బుచ్ విల్మోర్ గురువారం అంతరిక్ష నడక నిర్వహించారు.

క్షీణించిన రేడియో కమ్యూనికేషన్ హార్డ్వేర్ను తొలగించడానికి మరియు కక్ష్యలో ఉన్న ప్రయోగశాల వెలుపల సూక్ష్మజీవులు ఉన్నాయో లేదో చూపించే నమూనాలను సేకరించడానికి ఈ జంట %ఖూా% వెలుపల సాహసయాత్ర చేశారు.

అంతరిక్ష నడక తూర్పు సమయం ఉదయం 7:43 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1:09 గంటలకు ఈటికి ముగిసింది, ఇది 5 గంటల 26 నిమిషాల పాటు కొనసాగింది.

ఇది విలియమ్సుకు తొమ్మిదవ అంతరిక్ష నడక మరియు విల్మోర్కు ఐదవది.

" నాసా వ్యోమగామి సునీ విలియమ్స్ మాజీ వ్యోమగామి పెగ్గీ విట్సన్ మొత్తం అంతరిక్ష నడక సమయం 60 గంటల 21 నిమిషాలను అధిగమించారు" అని నాసా ఎక్స్లో ఒక పోస్ట్లో తెలిపింది.

ఆమె మహిళా వ్యోమగామిగా మొత్తం అంతరిక్ష నడక సమయం కోసం విట్సన్ రికార్డును అధిగమించింది. విలియమ్స్ ఇప్పుడు మొత్తం అంతరిక్ష నడక సమయంలో 62 గంటల 6 నిమిషాలు గడిపారని నాసా తెలిపింది.

2012లో, ఐఎస్ఎస్ పర్యటన సందర్భంగా, విలియమ్స్ అంతరిక్షంలో ట్రయాథ్లాన్ను పూర్తి చేసిన మొదటి వ్యక్తిగా నిలిచింది, ఆ సమయంలో ఆమె వెయిట్-లిఫ్టింగ్ మెషిన్ను ఉపయోగించి ఈత కొట్టడాన్ని అనుకరించింది మరియు ఆమె తేలకుండా ఉండటానికి ఒక జీనుతో ట్రెడ్మిల్పై పరిగెత్తింది.

59 ఏళ్ల విలియమ్స్ మరియు విల్మోర్ జూన్ 2024లో బోయింగ్ స్టార్లైనర్లో ఐఎస్ఎస్ కి ఎనిమిది రోజుల మిషన్గా ఉద్దేశించబడిన దాని కోసం వెళ్లారు.

అయితే, హీలియం లీక్లు మరియు థ్రస్టర్ పనిచేయకపోవడం వంటి సాంకేతిక సమస్యల కారణంగా స్టార్లైనర్ వారి తిరిగి రావడానికి సురక్షితం కాదు.

బోయింగ్ ప్రత్యర్థి సంస్థ అయిన స్పేస్ ఎక్స్ నిర్మించిన అంతరిక్ష నౌకలో మార్చి చివరిలో వారిని తిరిగి భూమికి తీసుకురావాలని నాసా యోచిస్తోంది.

ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ, వ్యోమగాములు %ఖూా%లో తమ పనిని కొనసాగించి ఇంటికి సురక్షితమైన ప్రయాణం కోసం ఎదురు చూస్తున్నారు.

## స్పేస్‌ఎక్స్ సాయం



సునీతా విలియమ్స్ మరియు బుచ్ విల్మోర్ 250 రోజులకు పైగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS)లో చిక్కుకుపోయారు. వాస్తవానికి, వ్యోమగాములు కేవలం ఎనిమిది రోజుల తర్వాత తిరిగి రావాలని అనుకున్నారు, కానీ బోయింగ్ స్టార్లైనర్తో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా, వారు భూమికి తిరిగి రావడం తొమ్మిది నెలలకు పైగా ఆలస్యం అయింది. వారి ఆలస్యం ప్రజల మరియు రాజకీయ దృష్టిని రేకెత్తించింది, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వారిని తిరిగి తీసుకురావడానికి ఎలోన్ మస్క్ యొక్క స్పేస్‌ఎక్స్తో చేతులు కలిపారు. ఈ సంవత్సరం జనవరిలో, డోనాల్డ్ ట్రంప్ బహిరంగంగా ఎలోన్ మస్కును ఈ విషయాన్ని తీవ్రంగా పరిశీలించి సునీతా విలియమ్స్ మరియు బుచ్ విల్మోర్లను త్వరగా భూమికి తిరిగి తీసుకురావాలని కోరారు. ట్రంప్ ప్రకటన త్వరగా వైరల్గా మారి ప్రపంచవ్యాప్తంగా వ్యోమగాముల భద్రతపై ఆందోళనలను రేకెత్తించింది. ట్రంప్ అభ్యర్థనకు స్పందించిన ఎలోన్ మస్క్, వారిని తిరిగి తీసుకురావడానికి స్పేస్‌ఎక్స్ సహాయం చేస్తుందని అన్నారు. అయితే నాసా ఇప్పటికే వారిని తిరిగి తీసుకురావడానికి కృషి చేస్తోంది. అన్నారు.



## ట్రై సిరీస్ న్యూజిలాండ్ కైవసం.. ఫైనల్లో పాక్ చిత్తు

సౌతాఫ్రికా, పాకిస్తాన్లతో జరిగిన వన్డే ట్రై సిరీస్ న్యూజిలాండ్ కైవసమైంది. ఫైనల్లో పాకిస్తాన్ను చిత్తు చేసి విజేతగా నిలిచింది. కరాచీ వేదికగా శుక్రవారం జరిగిన ఫైనల్లో పాక్పై 5 వికెట్ల తేడాతో కివీస్ విజయఢంకా మోగించింది. టాస్ నెగ్గి ముందుగా బ్యాటింగ్ చేసిన పాక్ 49.3 ఓవర్లలో 242 పరుగులు చేసి ఆలౌటైంది. రిజ్వాన్(46), సల్మాన్ అఘా(45), తయ్యబ్ తాహిర్(38) పర్వాలేదనిపించడంతో పోరాడే స్కోరు దక్కింది. కివీస్ ఫాస్ట్ బౌలర్ విలియమ్ ఒరౌర్కె 4 వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. బ్రేస్వెల్, కెప్టెన్ సాంట్నర్ తలో రెండు వికెట్లతో సత్తాచాటారు. ఆ తర్వాత 243 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ 45.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. డారిల్ మిచెల్(57, టామ్ లాథమ్(56) హాఫ్ సెంచరీలతో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. విలువైన 87 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. డెవాన్ కాన్వే(48), కేన్ విలియమ్సన్(34) కూడా మెరిశారు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు ట్రై సిరీస్ను న్యూజిలాండ్ చక్కగా వినియోగించుకుంది. వరుసగా మూడు మ్యాచ్లో విజయాలు సాధించింది. ట్రై సిరీస్ విజయం ఇచ్చిన ఆత్మవిశ్వాసంతో కివీస్ ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగనుంది.



# కొత్త సారథిగా బుమ్రా!

### రోహిత్ ను ఒప్పించిన బీసీసీఐ..?



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత్ సిద్ధమవుతోంది. ఆ తర్వాత ఐపీఎల్ మ్యాచులు ఉంటాయి. జూన్లో ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ నాలుగో సీజన్ ప్రారంభమవుతుంది. రోహిత్ శర్మ టెస్టుల్లో కొనసాగుతాడా? లేదా? అనేది ఇంకా తెలియదు. బీసీసీఐ పెద్దలు మాత్రం రోహిత్ స్థానంలో కొత్త సారథిని నియమించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. బుమ్రాకు బాధ్యతలు అప్పగించేలా రోహిత్ను ఇప్పటికే ఒప్పించినట్లు కథనాలు వస్తున్నాయి.

**అందుకే బరిలోకి దింపలేదా?:** బుమ్రా వెన్ను నొప్పి కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి వైదొలిగాడు. గత ఆస్ట్రేలియా పర్యటనలో వెన్ను నొప్పి తిరగబెట్టడంతో జాతీయ క్రికెట్ అకాడమీ వైద్యబృందం స్కానింగ్లు నిర్వహించింది. అన్నింట్లోనూ బాగానే ఉన్నప్పటికీ.. పూర్తి స్థాయిలో బౌలింగ్ చేసేందుకు బుమ్రా ఇబ్బంది పడ్డాడు. దీంతో వైద్య బృందం బుమ్రాను ఆడించే అంశాన్ని సెలక్టర్లకే వదిలేసింది. కేవలం బౌలర్గానే కాకుండా.. భవిష్యత్తులో టీమ్ఇండియా కెప్టెన్సీని అప్పగించే ఉద్దేశంతో బుమ్రా విషయంలో రిస్క్ తీసుకోలేదని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం టెస్టు ఫార్మాట్లో బుమ్రానే జట్టుకు వైస్ కెప్టెన్గా ఉన్నాడు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా తొలి టెస్టుకు బుమ్రా సారథ్యం వహించాడు. అప్పటికి రోహిత్ ఇంకా ఆస్ట్రేలియాకు చేరుకోలేదు. ఆ మ్యాచ్లో బుమ్రా జట్టును విజయ పథంలో నడిపించాడు. చివరి టెస్టులోనూ కెప్టెన్గా ఉన్నప్పటికీ.. వెన్ను నొప్పితో రెండో ఇన్నింగ్స్లో బౌలింగ్ చేయలేకపోయాడు. ఆ సిరీస్లో బౌలింగ్తోనే కాకుండా తన నాయకత్వ పటిమతో అభిమానులను అబ్బురపరిచాడు. "గత నెలన్నర రోజుల నుంచి బుమ్రా విశ్రాంతి తీసుకుంటున్నాడు. అతడు ఇంకా పూర్తిస్థాయిలో బౌలింగ్ చేయలేదు. ఐపీఎల్ నాటికి అతడు బౌలింగ్ ఫిట్నెస్ సాధిస్తాడని క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. రోహిత్ను టెస్టులకు ఎంపిక చేయకపోతే మాత్రం.. ఇంగ్లండ్తో టెస్టు సిరీస్కు బుమ్రానే సారథి. బీసీసీఐ కూడా ఇదే ఉద్దేశంలో ఉంది" అని పీటీఐ పేర్కొంది.

## ఫ్రీ స్టైల్ చెస్ టోర్నీలో ఓడిన గుకేశ్



హాంబర్గ్: ప్రపంచ చెస్ చాంపియన్ డీ గుకేశ్ జర్మనీలోని జరుగుతున్న ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్ స్లామ్లో ఓటమి చెందాడు. ఇరానియన్-ఫ్రెంచ్ గ్రాండ్మాస్టర్ అలిరేజా ఫిరౌజాతో జరిగిన మ్యాచ్లో పరాజయం పాలైన గుకేశ్ ఆ టోర్నీలో చిట్టచివరి స్థానంలో నిలిచాడు. విసెనౌస్ రిసార్టులో జరుగుతున్న టోర్నీలో అతను ఒక్క గెలుపు కూడా లేకుండా ముగించేశాడు. తొలి రోజు మ్యాచ్ను డ్రాగా ముగించినా.. ఆ తర్వాత అతను కోలుకోలేకపోయాడు. లోకల్ ఫేవరేట్ ప్లేయర్ విన్సెంట్ కీమర్ తొలి ఎడిషన్ ట్రోఫీని గెలుచుకున్నాడు. అయితే ఫిడే మాత్రం ఫ్రీస్టయిల్ చెస్ టోర్నీకి గుర్తింపు ఇవ్వలేదు.

## ఆసిస్ కు షాక్.. శ్రీలంక చేతిలో వైట్ వాష్



చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాకు బిగ్ షాక్. శ్రీలంక చేతిలో వరుసగా రెండో వన్డేలో కూడా ఓడిపోయింది. అద్భుత ప్రదర్శన చేసిన శ్రీలంక వన్డే సిరీస్ను 2-0తో క్లీన్స్వీప్ చేసింది. శుక్రవారం కొలంబో వేదికగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంక 174 పరుగుల తేడాతో ఆసిస్ను మట్టికరించింది. వన్డేల్లో ఆసిస్పై లంక జట్టుకు ఇదే భారీ విజయం. ఆల్రౌండ్ ప్రదర్శనతో శ్రీలంక మ్యాచ్ను ఏకపక్షంగా గెలుచుకుంది. మొదట ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 281 రన్స్ చేసింది. కుసాల్ మెండిస్(101) సెంచరీతో రెచ్చిపోయాడు. అతనికితోడు కెప్టెన్ అసలంక(78) తన ఫామ్ను కొనసాగించగా.. నిశాన్ మదుష్కా(51) కూడా సత్తాచాటాడు. ఆ తర్వాత లంక బౌలర్లు ఆసిస్ భరతం పట్టారు. లంక బౌలర్లు దునిత్ వెల్లలాగే 4 వికెట్లు, అసిత ఫెర్నాండో, హసరంగ మూడేసి వికెట్లతో చెలరేగి ఆసిస్ పతనాన్ని శాసించారు. దీంతో ఆస్ట్రేలియా 24.2 ఓవర్లలో 107 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ స్మిత్(29) టాప్ స్కోరర్ అంటే ఆ జట్టు బ్యాటర్లు లంక బౌలర్ల ముందు ఏ విధంగా తలవంచారో అర్థం చేసుకోవచ్చు. హెడ్(18), జోష్ ఇంగ్లిస్(22), జేక్ ఫ్రేజర్ మెక్గుర్క్(9), మాథ్యూ షార్ట్(2), మ్యాక్స్వెల్(1) విఫలమయ్యారు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు శ్రీలంక పర్యటనను ఆసిస్ సన్నాహకంగా ఉపయోగించుకోవాల నుకుంది. ఇప్పటికే స్టార్ ప్లేయర్లను కోల్పోయిన ఆ జట్టుకు సిరీస్ కోల్పోవడం కూడా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేదే.

# ఉత్తరాఖండ్లో ఘనంగా ముగిసిన 38వ జాతీయ క్రీడలు



ఉత్తరా ఖండ్ వేదిక గా ఆతిథ్యమిచ్చిన ప్రతిష్టాత్మక 38వ జాతీయ క్రీడలు ఘనంగా ముగిశాయి. ఉత్తరాఖండ్ లోని అంతర్జాతీయ క్రీడా సముదాయం హల్ద్వానీలో జరిగిన 38వ జాతీయ క్రీడల ముగింపు కార్యక్రమానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర క్రీడా మంత్రి మన్సుఖ్ మాండవీయ, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి హాజరయ్యారు.

రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి.. ఉత్తరాఖండ్ ను క్రీడా కేంద్రంగా మార్చారని కేంద్ర హోంమంత్రి ప్రశంసించారు. క్రీడలను నిర్వహించడం పట్ల గర్వంగా ఉన్నానని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి పేర్కొన్నారు. ముగింపు వేడుకలో ప్రముఖులను హృదయపూర్వకంగా స్వాగతించారు.

కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ.. జాతీయ క్రీడలు ఈ రోజు ముగుస్తున్నాయి.. కానీ రాబోయే రోజుల్లో భారత్ ను క్రీడల కేంద్రంగా మార్చే ప్రయాణం ఈ రోజు ప్రారంభమైందన్నారు. క్రీడలల్లో మనం గెలుస్తాం లేదంటే నేర్చుకుంటామన్నారు. మనం అర్జునుడి వంటి యోధుల దేశం నుంచి వచ్చామని ప్రపంచానికి సందేశం పంపాలన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతోందని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ పేర్కొన్నారు.

**అగ్రస్థానంలో ఉన్న జట్లు ఇవే..** ఈ జాతీయ క్రీడల్లో సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ అగ్ర స్థానంలో నిలిచింది. 121 పతకాలను ఖాతాలో వేసుకుని తొలి స్థానంలో నిలిచింది. 68 గోల్డ్ మెడల్స్, 26 సిల్వర్ మెడల్స్, 27 బ్రాంజ్ మెడల్స్ ను సొంతం చేసుకుంది. తద్వారా ఈ క్రీడల్లో టాప్ ర్యాంకులో నిలిచింది. మహారాష్ట్ర 198 పతకాలతో తర్వాతి స్థానంలో నిలిచింది కానీ తక్కువ



స్వర్ణాలు సాధించి రెండో స్థానంలో నిలిచింది. హర్యానా 153 పతకాలతో మూడో స్థానంలో నిలిచింది. కర్ణాటక, మధ్యప్రదేశ్ వరుసగా నాలుగు, 5వ స్థానాల్లో నిలిచాయి. ఇదిలా ఉండగా తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. మొత్తంగా ఈ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ 12 పతకాలను సాధించింది. 7 పసిడి పతకాలు, ఒక రజతం, 6 కాంస్యాలను ఖాతాలో వేసుకుని 18వ స్థానంలో నిలిచింది. తెలంగాణ 3 గోల్డ్ మెడల్స్, 3 రజత పతకాలు, 12 కాంస్య పతకాలను సాధించి మొత్తంగా 18 మెడల్స్ అందుకుని 26వ స్థానంతో ముగించింది.

**38 జట్లు :** ఈ జాతీయ క్రీడలలో 38 జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 10,000 మంది అథ్లెట్లు, అధికారులు పాల్గొన్నారు. హరిద్వార్, నైనిటాల్, హల్ద్వానీ, రుద్రపూర్, శివపురి, న్యూ టెహ్రీ అనే ఆరు నగరాల్లో పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్, షూటింగ్, రెజ్లింగ్, స్విమ్మింగ్, హాకీ, బాక్సింగ్, బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్, ఫుట్బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్ వంటి ఒలింపిక్ క్రీడలు ఉన్నాయి. జనవరి 28న ప్రధాని చేతుల మీదుగా.. జనవరి 28న డెహ్రాడూన్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 38వ జాతీయ క్రీడలను ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో భాగంగా ప్రధాన కార్యక్రమాలతో పాటు కలరిప్పయట్టు, యోగాసన, మల్లఖంబ్, రాఫ్టింగ్ వంటి ప్రదర్శన క్రీడలను ఏర్పాటు చేశారు. ఇవి క్రీడా ప్రదర్శనకు సాంస్కృతిక వైవిధ్యాన్ని జోడించాయి.

**పాల్గొన్న ప్రముఖ అథ్లెట్లు :** ఈ జాతీయ క్రీడల కార్యక్రమంలో ఒలింపిక్ పతక విజేతలు లవ్లినా బోర్గోహైన్ (బాక్సింగ్), స్వప్నిల్ కుసాలే (షూటింగ్), సరబ్జోత్ సింగ్ (షూటింగ్), విజయ్ కుమార్ (షూటింగ్) వంటి ప్రముఖ భారతీయ అథ్లెట్లు పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆతిథ్యం జాతీయ క్రీడలలో పాల్గొనే అథ్లెట్ల కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, సురక్షితమైన వాతావరణాన్ని అందించడంలో ఉత్తరాఖండ్ ప్రభుత్వం నిబద్ధత స్పష్టంగా కనిపించింది. భద్రత, ఆరోగ్య సేవలపై ప్రభుత్వం దృష్టి సారించింది. అవసరమైనప్పుడల్లాల సహాయం అందించేందుకు వైద్య బృందాలను ఏర్పాటు చేశారు. ఆ బృందాలు 24 గంటలూ అందుబాటులో ఉన్నాయి. క్రీడలు జరిగే వేదికల నుంచి మంచి రవాణా సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. ఈ-రిక్షాలు, బస్సులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వివిధ ప్రాంతీయ అభిరుచులకు అనుగుణంగా భోజన సదుపాయాలను కూడా అథ్లెట్ల కోసం ఏర్పాటు చేశారు. అథ్లెట్ల విభిన్న అవసరాలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం అంకితభావం కనబరిచింది.

డెహ్రాడూన్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం, ఇతర వేదికలలో అత్యాధునిక సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి నాయకత్వంలో అథ్లెట్లకు సకల సౌకర్యాలు సమకూర్చబడ్డాయి. క్రీడాకారులు విలువైనవారని భావించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసింది. స్థానిక వాలంటీర్లు, క్రీడా సమన్వయకర్తల ప్రమేయం నుంచి వివిధ రాష్ట్రాల సంప్రదాయాలను ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వరకు అన్నింటిని గొప్పగా నిర్వహించడంతో క్రీడాకారులను నుంచి ప్రశంసలు అందుతున్నాయి.

# టీమ్ఇండియా ప్లేయర్లను హగ్ చేసుకోవద్దు

### కోహ్లీ తో కూడా నో ఫ్రెండ్ షిప్- పాకిస్థాన్ కు స్ట్రాంగ్ మెసేజ్

2025 ఛాంపియన్స్ ట్రోఫీ నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్లో పాకిస్థాన్- న్యూజిలాండ్ తలపడనున్నాయి. అయితే ఐసీసీ టోర్నీ ఏదైనా సరే భారత్- పాకిస్థాన్ మ్యాచ్కు ఉండే హైప్ వేరు. ఫిబ్రవరి 23న దుబాయ్లో జరగనున్న ఈ హైవోల్టేజ్ మ్యాచ్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురుచూస్తుంది. ఐసీసీ ఈవెంట్లలో పాక్పై ఆధిపత్యం చెలాయిస్తున్న భారత్ ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అదే రిపీట్ చేయాలని భావిస్తోంది.

మరోవైపు ఈసారి ఎలాగైనా తమ జట్టు భారత్ను ఓడించాలని పాక్ అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు. అలాగే పాకిస్థాన్ గడ్డపై మ్యాచ్ ఆడేందుకు బీసీసీఐ ఒప్పుకోకపోవడం వల్ల ఆ దేశ అభిమానులు నిరాశ చెందారు. దీంతో పాక్ ప్లేయర్లకు అక్కడి ఫ్యాన్స్ బలమైన సందేశం పంపించారు. భారత్తో మ్యాచ్ సందర్భంగా వాళ్లతో ఫ్రెండ్షిప్ పక్కనపెట్టాలని హెచ్చరించారు. అలాగే విరాట్ కోహ్లీ సహా, టీమ్ఇండియా ప్లేయర్లెవరినీ కూడా హగ్ చేసుకోవద్దని చెప్పారు. ఈ మేరకు పాక్ జర్నలిస్ట్ ఒకరు సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్టు చేశారు. ప్రస్తుతం ఇది వైరల్గా మారింది.

**కారణం ఇదే :** ఈ ఎడిషన్కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. దీంతో చాలా ఏళ్ల తర్వాత పాక్ గడ్డపై టీమ్ఇండియా మ్యాచ్ ఆడుతుందని అక్కడి ఫ్యాన్స్ ఆశించారు. కానీ, భద్రతా కారణాల వల్ల భారత్ జట్టును పాకిస్థాన్కు పంపేది లేదని బీసీసీఐ తేల్చి చెప్పింది. దీంతో భారత్ మ్యాచ్లన్నీ దుబాయ్ వేదికగా జరగనున్నాయి. అయితే పాకిస్థాన్ గడ్డపై భారత్తో మ్యాచ్ జరిగితే చూడాలని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నట్లు అక్కడి ఫ్యాన్స్



చెబుతున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లాంటి పెద్ద స్టార్లను చూడవచ్చని ఆశించారట. అయితే భారత్ మ్యాచ్లు దుబాయ్కు షిఫ్ట్ అవ్వడం వల్ల వాళ్లు నిరాశ చెందినట్లు తెలుస్తోంది.

ఒకప్పటి కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "మేం తొలి మ్యాచ్లో భారత్ చేతిలో ఓటమిపాలయ్యాం. తర్వాత టీమ్ మీటింగ్ జరిగింది. మా సీనియర్లు షోయబ్ మాలిక్, హఫీజ్.. మమ్మల్ని ప్రోత్సహించారు. అలాంటి వారు మన చుట్టూ ఉండాలి. అప్పట్నుంచి మా మైండ్సెట్ను మార్చుకున్నాం. జట్టులో కొన్ని మార్పులు చేశాం. మా ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది" అని వ్యాఖ్యానించాడు.




# ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి 8 ఏళ్లు బ్రేక్ ఎందుకొచ్చింది?

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ చివరిసారిగా 2017లో జరిగింది. ఇంగ్లాండ్లో జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో భారత్ను ఓడించి పాకిస్తాన్ తొలిసారి ఛాంపియన్గా నిలిచింది. 1998లో ప్రారంభమైన ఈ టోర్నీని ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాలని ఐసీసీ నిర్ణయించింది. తొలి 5 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్లు ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి జరిగాయి. ఆ తర్వాత రెండు సంవత్సరాలను 3 సంవత్సరాలకు పెంచారు. 2009 తర్వాత ప్రతి 4 సంవత్సరాలకు ఒకసారి టోర్నీ నిర్వహించారు. అయితే, చివరగా 2017 జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత నిలిచిపోయింది.

**ఛాంపియన్స్ ట్రోఫీని ఎందుకు నిలిపివేశారు?**

ఛాంపియన్స్ ట్రోఫీని చివరిసారిగా 2017లో నిర్వహించారు. ఇప్పుడు అంటే 2025 ఫిబ్రవరి 19 నుంచి ఈ ఐసీసీ టోర్నీ జరగనుంది. దీనికి ప్రధాన కారణం ఛాంపియన్స్ ట్రోఫీని నిలిపివేసి, దాని స్థానంలో ఏడాదికి ఒక టీ20 ప్రపంచ కప్ నిర్వహించాలని ఐసీసీ భావించింది. అందుకే 2021లో టోర్నీ జరగలేదు. కానీ ఐసీసీ ఆలోచన వన్డే క్రికెట్కు ప్రమాదకరమని చాలామంది అభిప్రాయపడటంతో 2025 నుంచి టోర్నీని పునఃప్రారంభించనున్నట్లు ఐసీసీ ప్రకటించింది.

**ఇప్పటి నుంచి ఏడాదికి ఒక ఐసీసీ టోర్నమెంట్**

ఛాంపియన్స్ ట్రోఫీని తిరిగి ప్రవేశపెట్టడంతో ఇకపై ఏడాదికి ఒక ఐసీసీ టోర్నీ జరుగుతుంది. 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ, 2026లో టీ20 ప్రపంచ కప్, 2027లో టెస్ట్ ప్రపంచ ఛాంపియన్షిప్ ఫైనల్, 2028లో వన్డే ప్రపంచ కప్ జరుగుతాయి. అంటే ప్రతి ఏడాదికి ఒక ఐసీసీ టోర్నమెంట్ వుండనుంది.

**ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీ నిర్వహణతో పాక్కు కోట్ల ఆదాయం!**

ఏదైనా ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చే దేశానికి డబ్బు వరదలా వస్తుందని చెప్పవచ్చు. స్పాన్సర్షిప్, టికెట్ల అమ్మకాల ద్వారా భారీగా డబ్బు సమకూరుతుంది. వీటన్నింటికంటే ఎక్కువగా ఐసీసీ నుంచి ఆర్థిక సహాయం అందుతుంది. ప్రసార హక్కుల అమ్మకం, స్పాన్సర్షిప్ ద్వారా ఐసీసీ వందల కోట్ల రూపాయలు ఆర్జిస్తుంది. దీంట్లో ఎక్కువ భాగాన్ని టోర్నీకి ఆతిథ్యం ఇచ్చే దేశానికి అందిస్తుంది. ఒక అంచనా ప్రకారం 2025 ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ ద్వారా పీసీబీకి ఐసీసీ నుంచి 100 కోట్ల రూపాయలకు పైగా సహాయం అందుతుంది.

**పోరాడి ఆతిథ్య హక్కును నిలుపుకున్న పాక్!**

టోర్నీ హైబ్రిడ్ మోడల్లో జరిగినా, ఆతిథ్య హక్కు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) వద్దే ఉంది. అంటే, టోర్నీ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పీసీబీ చేస్తుంది. మొత్తం టోర్నీని వేరే దేశానికి మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసింది. దక్షిణాఫ్రికా లేదా ఐసీసీ ప్రధాన కార్యాలయం ఉన్న యూఏఈకి టోర్నీని మార్చవచ్చనే వార్తలు వచ్చాయి. కానీ, చాలా కష్టపడి పీసీబీ ఆతిథ్య హక్కును నిలుపుకుంది.

**1996 తర్వాత పాక్లో ఐసీసీ టోర్నీ!**

పాకిస్తాన్లో చివరిసారిగా ఐసీసీ టోర్నీ జరిగింది 1996లో. భారత్, శ్రీలంకతో కలిసి పాకిస్తాన్ వన్డే ప్రపంచ కప్కు ఆతిథ్యం ఇచ్చింది. ఇప్పుడు, 29 ఏళ్ల తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడానికి పాకిస్తాన్ ఉత్సాహంగా ఉంది.

# సూర్య సినిమా

## 'నేనెక్కడున్నా'... ట్రైలర్ విడుదల

ప్రముఖ బాలీవుడ్ నటుడు, సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సశా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'నేనెక్కడున్నా'. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రజా నాయకుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా 'నేనెక్కడున్నా' ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ విడుదల అనంతరం




ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ... "జర్నలిజం విలువలు, మహిళా సాధికారతపై తీసిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలి. దర్శకుడు మాధవ్ కోదాడ, నిర్మాతలు కె.బి.ఆర్, మారుతి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి నా శుభాకాంక్షలు" అని అన్నారు.'నేనెక్కడున్నా' సినిమాలో ఆనంద్ పాత్రలో మిమో చక్రవర్తి, ఝాన్సీగా సశా చెత్రి నటించారు. వాళ్లిద్దరూ జర్నలిస్ట్ రోల్స్ చేశారు. జీతం కోసం కాకుండా జనాల జీవితాల కోసం పాత్రికేయ రంగాన్ని ఎంచుకున్న ఆనంద్, ఝాన్సీ చేసిన కొన్ని స్టింగ్ ఆపరేషన్స్ వల్ల అవినీతిపరుల భాగోతాలు బయట పడతాయి. ఆ తర్వాత ఏమైంది? ఎన్ని ప్రమాదాలు ఎదుర్కొన్నారు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

## కిరణ్ అబ్బవరం "దిల్ రూబా"



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా" మార్చి 14న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ కు రావాల్సిన "దిల్ రూబా" సినిమా బెటర్ ఔట్ పుట్ కోసం పోస్ట్ పోన్ అయ్యింది. మార్చి 14న ఈ సినిమాను గ్రాండ్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఈ రోజు ప్రకటించారు. ప్రమోషనల్ కంటెంట్ తో "దిల్ రూబా" మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. "క" మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత కిరణ్ అబ్బవరం మంచి ఫామ్ లోకి వచ్చారు. ఈ నేపథ్యంలో "దిల్ రూబా" సినిమాపై అన్ని వర్గాల ప్రేక్షకుల్లో హై ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడుతున్నాయి.

## అనిరుధ్ సంగీతం అందిస్తున్న 'మ్యాజిక్'



ఒక వైపు భారీ సినిమాలను రూపొందిస్తూనే, మరోవైపు యువ ప్రతిభను ప్రోత్సహిస్తూ వైవిధ్య భరిత చిత్రాలను అందిస్తూ ఘన విజయాలను సొంతం చేసుకుంటోంది ప్రముఖ నిర్మాత సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. ప్రస్తుతం 'జెర్సీ' వంటి క్లాసిక్ చిత్రాన్ని అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో 'మ్యాజిక్' అనే సినిమాను సితార సంస్థ రూపొంది స్తోంది. ఈ మ్యూజికల్ డ్రామాలో పలువురు యువ నటీనటులు నటిస్తున్నారు. 'మ్యాజిక్' చిత్రానికి సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ స్వరకర్తగా వ్యవహరి స్తున్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఈ చిత్రం నుంచి 'డోంట్ నో వై' అనే మొదటి గీతాన్ని విడుదల చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా అనిరుధ్ పాట విడుదలై ఆకట్టుకోవడం కొన్ని సంవత్స రాలుగా సాంప్రదాయంగా మారిపోయింది. ఇప్పుడు ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, 'డోంట్ నో వై' పాటతో మరోసారి కట్టిపడేశారు అనిరుధ్. 'మ్యాజిక్' అనే చిత్ర టైటిల్ కి తగ్గట్టుగానే తన మ్యూజిక్ తో మ్యాజిక్ చేశారు అనిరుధ్. ఆ సంగీతానికి తగ్గట్టుగానే, ఆకట్టుకునే విజువల్స్ తో 'డోంట్ నో వై' మ్యూజిక్ వీడియోను ప్రేమ, భావోద్వేగాల మేళవింపుతో అద్భుతంగా మలిచారు.

## 'యుద్ధం రేపటి వెలుగు కోసం.. 'త్రికాల'



రిత్విక్ వేట్సా సమర్పణలో రాధిక, శ్రీనివాస్ నిర్మాతలుగా శ్రీ సాయిదీప్ చాట్లా, వెంకట్ రమేష్ దాడి సహ నిర్మాతలుగా త్రికాల సినిమాను మణి తెల్లగూటి తెరకెక్కిస్తున్నారు. శ్రద్ధా దాస్, మాస్టర్ మహేంద్రన్, అజయ్, సాహితి అవంచ, ఆమని, ప్రభాకర్, అంబటి అర్జున్, రౌడీ రోహిణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.'యుద్ధం రేపటి వెలుగు కోసం.. కానీ ఈ అంధకాసురిడి యుద్ధం వెలుగుని నాశనం చేయడానికి'.. అంటూ తనికెళ్ల భరణి డైలాగ్స్‌తో మొదలైన ట్రైలర్.. యాక్షన్ సీక్వెన్స్, గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్నీ కూడా హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి. 'ఒక సైక్రియార్టిస్ట్‌గా ఛాలెంజింగ్ కేసుని చూస్తున్నా' అంటూ శ్రద్ధా దాస్ పాత్రను ఈ ట్రైలర్‌లో పరిచయం చేశారు. మాస్టర్ మహేంద్రన్ చేసే యాక్షన్ సీక్వెన్స్, ట్రైలర్ చివర్లో అజయ్ విశ్వరూపం, డైలాగ్స్ అదిరిపోయాయి. త్రికాల ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను చిత్రయూనిట్ శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అజయ్ మాట్లాడుతూ.. 'మణి నాకు రెండు, మూడేళ్ల క్రితం త్రికాల కథ చెప్పారు. బడ్జెట్ ఎక్కువ అయ్యేట్టుంది ఎలా చేస్తారో అనుకున్నా. ఇంత వరకు నాకు ఏం చూపించలేదు. నేరుగా ఇక్కడే ట్రైలర్‌ను చూశాను. అద్భుతంగా వచ్చింది. మణి, శ్రీనివాస్ గారు ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తుంటారు. అందరూ ది బెస్ట్ ఇచ్చారు. మహేంద్రన్ అందరి కంటే చాలా సీనియర్. మంచి చిత్రాన్ని తీశాం. క్వాలిటీ అద్భుతంగా ఉంది. ఈ సినిమాను అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు.

## మ్యాసీవ్ సెట్ లో మెగాస్టార్ ఇంట్రో సాంగ్

మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ సోషియో-ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' సినిమా టీజర్ విడుదలైన తర్వాత హ్యూజ్ బజ్ క్రియేట్ చేసి, ఈ సినిమా కోసం రూపొందించిన మెస్మరైజింగ్ వరల్డ్ కోసం ఓ అవగాహన కల్పించింది. ప్రతిష్టాత్మక యువి క్రియేషన్స్ బ్యానర్ పై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ సినిమా గ్రేట్ విజువల్ వండర్‌గా రూపొందుతోంది. సినిమా ప్రొడక్షన్ పూర్తి కావస్తోంది, తాజా షెడ్యూల్ లో చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్ హైదరాబాద్ లోని శంకర్ పల్లిలో ఒక అద్భుతమైన సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్ ఓ మ్యాసీవ్ సెట్ ని రూపొందించారు. ఎంఎం కీరవాణి ఈ పాట కోసం పవర్ ఫుల్ మాస్ అంథమ్ కంపోజ్ చేయగా, రామజోగయ్య శాస్త్రి సాహిత్యం రాశారు. ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ శోభి మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ని పర్యవేక్షిస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి విడుదలైన ఇమేజ్ చిరంజీవిని కూల్ అండ్ స్టైలిష్‌గా, షేడ్స్‌తో కారు దిగి షార్ప్ లుక్స్‌తో ప్రజెంట్ చేస్తోంది. బ్లాక్‌బస్టర్ బింబిసారతో అద్భుతమైన అరంగేట్రం చేసిన దర్శకుడు వశిష్ట 'విశ్వంభర' కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. ఇది తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు.



## 'బ్యూటీ' టీజర్ విడుదల

వానరా సెల్యులాయిడ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఆడియెన్స్‌ను మెప్పించబోతోంది. మైథలాజికల్ థ్రిల్లర్ 'త్రిబాణధారి బార్బారిక్' సినిమాతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. లవ్, యూత్ ఫుల్ ఎంటర్టైన్మెంట్‌ను అందించేందుకు మారుతి టీం ప్రొడక్ట్‌తో కలిసి బ్యూటీ చిత్రాన్ని నిర్మిస్తోంది. జీ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ వర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మించిన ఈ చిత్రంలో అంకిత్ కొయ్య మరియు నీలఖి పాత్ర ప్రధాన పాత్రలు పోషించారు. ఈ



సినిమాకు బి.ఎస్. రావు ఎగ్జిక్యూటివ్ నిర్మాత. రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్ అందరిలోనూ ఈ సినిమా పట్ల ఆసక్తిని పెంచింది. ఇక వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన 'బ్యూటీ' టీజర్ మరింతగా ఆసక్తిని పెంచేసింది. బ్యూటీ టీజర్ ఎంతో బ్యూటీఫుల్‌గా, ఎంతో ప్లెజెంట్‌గా ఉంది. ఓ అందమైన ప్రేమ కథతో పాటు, మిడిల్ క్లాస్ ఎమోషన్స్‌ని కూడా చూపించబోతున్నారనిపిస్తోంది. ఈ టీజర్‌లో అంకిత్ కొయ్య, నీలఖి పాత్రలు.. తండ్రిగా నరేష్, తల్లిగా వాసుకి పాత్రల్ని కూడా చూపించారు.టీజర్ చూస్తుంటే ఓ స్కూటీ చుట్టూనే ఈ కథ తిరిగేలా ఉంది. స్కూటీ వచ్చాకా? ఏం జరుగుతుంది? అసలు హీరోయిన్ స్కూటీని ఎందుకు అడుగుతోంది..? ఆ స్కూటీ వచ్చాక హీరోయిన్‌లో వచ్చే మార్పులు ఏంటి? ఈ ప్రేమ కథలో ఎలాంటి ట్విస్టులు వస్తాయి.. అనే ఆసక్తికరమైన ప్రశ్నలు తలెత్తేలా టీజర్‌ను బ్యూటీఫుల్‌గా కట్ చేశారు. ఇక టీజర్‌లో విజువల్స్, ఆర్ఆర్ ఎంతో ఆహ్లాదకరంగా అనిపిస్తున్నాయి.

## "ఇట్స్ ఓకే గురు" నుంచి 'నిలవదే నిలవదే..' లిరికల్ సాంగ్

చరణ్ సాయి, ఉషశ్రీ హీరో హీరోయిన్స్ గా నటిస్తున్న సినిమా "ఇట్స్ ఓకే గురు". ఈ చిత్రాన్ని వండర్ బిల్ట్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై సురేష్ అనపురపు, బస్వ గోవర్ధన్ గౌడ్ నిర్మిస్తున్నారు. దర్శకుడు మణికంఠ ఎం రూపొందిస్తున్నారు. త్వరలో ఇట్స్ ఓకే గురు సినిమా ప్రేక్షకుల ముందుకు



వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి 'నిలవదే నిలవదే..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'నిలవదే నిలవదే..' పాటను సంగీత దర్శకుడు మోహిత్ రెహ్మానియక్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా..లక్ష్మీ ప్రియాంక ఫీల్ గుడ్ లిరిక్స్ రాశారు. సిద్ధార్థ్ మీనన్ ఆకట్టుకునేలా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే - 'నిలవదే నిలవదే ..ఎదురుగా నా మది..తపన తెరచాటులో..తగని ఆరాటమే, రెండై ఉన్న ప్రాణాలే ఒకటయ్యాయిలా, నీతో ఉన్న కాలాలే మధురమే...' అంటూ మంచి లవ్ ఫీల్ తో సాగుతుందీ పాట.

## "హే చికితా"

### షూటింగ్ ప్రారంభం


అమరావతి మూవీ మేకర్స్, సుందరకాండ మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి బ్యానర్ల పై ఎన్. అశోక ఆర్ ఎన్ యస్ , 'గరుడవేగ' అంజి కలిసి భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న చిత్రం "హే చికితా". యువ దర్శకుడు ధన్‌రాజ్ లెక్కల, కథ, కథనం, దర్శకత్వంతో నూతన దర్శకుడుగా పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రం లో వైఫ్ ఆఫ్ ఫేమ్ అబినవ్ మణికంట, దివిజ ప్రభాకర్, తన్మయి హీరో, హీరోయిన్లగా నటిస్తుండగా, 30 years పృథ్వీ రాజ్, డైరెక్టర్ దేవి ప్రసాద్, ప్రభాకర్, డైరెక్టర్ వీర శంకర్, బలగం



సుజాత, సాయి నాయుడు, అశోక్ వర్ధన్, నేత, సాయి కౌశిక్, క్రాంతి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇతర ముఖ్యమైన పాత్రలో మై విలేజ్ షో అంజి మామ, గంగవ్వ, రాజ శేఖర్ నటిస్తున్నారు. ఈ మూవీ టైటిల్ ని డైరెక్టర్ అజయ్ భూపతి లాంచ్ చేశారు. అనుసూయ భరద్వాజ్, సాయి రాజేష్ ,వశిష్ట ఎన్ సింహ సోషల్ మీడియా వేదికగా రివిల్ చేశారు. అందరికీ వాలెంటైన్స్ డే విషెష్ తెలుపుతూ ఈ చిత్రం షూటింగ్ ఈ రోజు నుంచి ప్రారంభమైయింది. తెలంగాణ, ఆంధ్రాలోని పలు అద్భుతమైన లొకేషన్ లో శర వేగంగా షూటింగ్ జరుపుకోనుంది.

## 'బ్రహ్మ ఆనందం' సక్సెస్ మీట్‌లో బ్రహ్మానందం

మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న వచ్చింది. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ కీలక పాత్రల్లో కనిపించారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో ఈ చిత్రాన్ని రాహుల్ యాదవ్ నక్కా నిర్మించగా.. నూతన దర్శకుడు ఆర్.వి.ఎస్. నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. ఈ




చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో శనివారం నాడు చిత్రయూనిట్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డ్ గ్రహీత డా.బ్రహ్మానందం మాట్లాడుతూ..'బ్రహ్మ ఆనందం సినిమాను చూసిన వారంతా మా అబ్బాయి గురించే మాట్లాడుతున్నారు. మీ కన్నా.. మీ అబ్బాయి బాగా చేశాడని మెచ్చుకుంటూ ఉంటే తండ్రిగా నాకు చాలా సంతోషంగా అనిపించింది. కొత్త పాత్రలను చేయాలనే ఎప్పుడూ కోరుకుంటాను. నన్ను అభిమానించే ఆడియెన్స్‌కు ఏదైనా కొత్తగా అనిపించాలనే ఉద్దేశంలోనే సినిమాను చేస్తుంటాను. చాలా కాలం తరువాత ఓ మంచి సినిమాను, మంచి పాత్రను చేశాననే సంతృప్తి కలిగింది. ఆడియెన్స్‌ని థియేటర్లకు రప్పించే గొప్ప అంశాలేమీ ఇందులో లేవు. నేను, వెన్నెల కిషోర్, స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్, నా కొడుకు రాజా గౌతమ్‌లు మాత్రమే ఉన్నారు. 'మీరు చాలా రోజుల తరువాత కనిపిస్తున్నారు కదా? అందుకే థియేటర్లకు జనాలు వస్తున్నారు' అని చాలా మంది చెబుతుంటే ఆనందంగా ఉంది. ఎప్పుడూ ఒకే రకమైన పాత్రలు కాకుండా రంగమార్తాండ లాంటి కారెక్టర్లు చేయాలని అనుకుంటున్నాను. డైరెక్టర్లే నన్ను కొత్తగా చూపించే ప్రయత్నం చేయాలి. నా మీద ప్రేమతో యంగ్ దర్శకులు వచ్చి.. ఒక్క రోజు పాత్ర ఉంది.. చేయండి సర్ అని అడుగుతుంటారు. అలా చేయడం వల్ల నాకు వచ్చిన నష్టం ఏమీ లేదు కదా?.. నేను ఆ పాత్ర చేస్తే వాళ్లకి ఉపయోగపడుతుంది కదా? అని నేను చిన్న పాత్రల్ని అయినా చేస్తున్నాను. నా కోసం ఇంత మంది థియేటర్‌కు వచ్చి సినిమా చూస్తున్నారు అని తెలిసి ఎంతో ఆనందమేస్తోంది' అని అన్నారు.



## 'జాబిలమ్మ నీకు అంత కోపమా'ని అందరూ సపోర్ట్ చేయండి

పాండి, రాయన్ వంటి బ్లాక్ బస్టర్‌ల తరువాత ధనుష్ 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' అంటూ దర్శకుడిగా మరోసారి అందరినీ మెప్పించేందుకు రెడీ అయ్యారు. ధనుష్ హోమ్ బ్యానర్ అయిన వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న విడుదల చేయనున్నారు. తెలుగులో ఈ మూవీని ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్‌ఎల్‌పి విడుదల చేస్తోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో.. జాన్వీ నారంగ్ మాట్లాడుతూ.. 'మేం ఓ కొత్త లవ్ స్టోరీతో రాబోతోంది. 'జాబిలమ్మ నీకు అంతా కోపమా' ఫిబ్రవరి 21న అందరి ముందుకు రాబోతోంది. ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేసే అవకాశాన్ని ఇచ్చిన ధనుష్ గారికి థాంక్స్. ఈ చిత్రం అందరినీ అలరిస్తుందని నమ్ముతున్నాను' అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.